ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-8-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 182, పేజీలు : 10+4 వెల : 6.50

మళ్లీ కరోనా బారిన పడిన అమెరికా అధ్యక్షుడు బైడెన్ 5లో

3 సహకార బ్యాంకుల్లో విత్‌డ్రాలపై ఆర్‌బిఐ నిషేధం

స్వరాజ్య సంగ్రామంలో..

# రైల్వేలదీ కీలకపాత్ర



## 75 స్టేషన్లకు స్వాతంత్ర్య పోరుతో అనుబంధం

### మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జులై 31:** దేశానికి 75వ స్వాతంత్ర్యదినోత్సవం నిర్వహించుకుంటున్న సందర్భంగా ఆజాదికా అమృత్‌మహోత్సవ్‌ను దేశ ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. దేశభక్తిని ఇనుమడింపచేసేవిధంగా దేశ ప్రజలంతా కుటుంబసమేతంగా ఆజాదీకా అమృత్‌మహోత్సవ్ నిర్వహించాలనిసూచించారు. పూర్తి అంకితభావంతో నిర్వహించినపుడే నాటి సమరయోధుల త్యాగాలు సార్థకం అవుతాయని ఆయన అన్నారు. ప్రతినెలా నిర్వహించే మన్‌కీబాత్ 91వ కార్యక్రమంలో ప్రధానిమోడీ దేశప్రజలనుద్దేశించి ప్రసంగించారు. వచ్చే 25 ఏళ్లు మనకు ముందున్న కర్తవ్యకాలమని ప్రతి పౌరుడి బాధ్యతగా ముందుకువెళ్లాల్సి ఉందని అన్నారు. దేశాన్ని దాస్యశృంఖలాలనుంచి విముక్తిచేసేందుకు మన సాహస యోధులు ఎన్నో త్యాగాలుచేసారని, భవిష్యత్తులో దేశ సార్వభౌమత్వాన్ని మరింత పరిరక్షించడం మనందరి కర్తవ్యమని అన్నారు. ఈ ఏడు స్వాతంత్ర్యదినోత్సవానికి ఎంతోప్రాముఖ్యత ఉందని, ఆజాదిగా అమృత్‌మహోత్సవ్‌ను ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. సమాజంలోని అన్నిరంగాలపౌరులు సమాజంలోని ప్రతి ఒక్క విభాగం కూడా ఈ మహోత్సవలో పాలుపంచుకుంటున్నారన్నారు. ఇలాంటిదే మేఘా లయలో ఈనెలలో ఒక వేడుక జరిగిందని అన్నారు. మేఘాలయ కు చెందిన ఒక సాహస యోధుడిని రాష్ట్రప్రజలు గుర్తుచేసుకున్నారని, తీరత్‌సింగ్‌ను ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగాలను గుర్తుచేసుకున్నారన్నారు. ఖాసి హిల్స్‌లో బ్రిటన్ ముష్కరులను కట్టడిచేసేందుకు సాహసోపేతంగా పోరాడారని అన్నారు. అంతేకాకుండా కేంద్రం ఆజాదిగా రైల్‌గాడి ఔర్ రైల్వేస్టేషన్ కార్యక్రమం కూడా అమలుచేస్తోందని, స్వాతంత్ర్యోద్యమంలో భారతీయ రైల్వేల పాత్రను కూడా స్పష్టంచేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యసంగ్రామ ≫2

# ముగిసిన సిఎం కెసిఆర్ ఢిల్లీ టూర్



## పలువురు విపక్ష నేతలతో కీలక చర్చలు.. అఖిలేశ్‌తో సుదీర్ఘ భేటీ

### ప్రాంతీయ పార్టీల సమైక్యతకు కెసిఆర్ వ్యూహం

### బిజెపిపై పోరుకు కలిసి రావాలని అందరికీ పిలుపు

### స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల కార్యాచరణపై 2న కీలక భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 31:** టిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఢిల్లీ పర్యటన ముగించుకుని ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్నారు. గత నెల 25వ తేదీన రాత్రి ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీ వెళ్లారు. ఐదు రోజుల పాటు జరిగిన పర్యటనలో భాగంగా సిఎం కెసిఆర్ ఢిల్లీలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశమయ్యారు. జాతీయ రాజకీయాలపై పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ పార్టీల నేతలతో చర్చించినట్లుగా తెలుస్తోంది. కేంద్రంలోని మోడీ సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వారితో కెసిఆర్ సుదీర్ఘంగా చర్చించనట్లుగా తెలుస్తోంది. కేంద్రంలోని మోడీ సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వారితో కెసిఆర్ సుదీర్ఘంగా చర్చించినట్లుగా తెలుస్తోంది. ప్రధానంగా పాల ఉత్పత్తులపై జిఎస్‌టీ పెంపు, ద్రవ్యోల్బణం, రుపాయి విలువ పతనం, పెట్రోల్, డీజిల్,వంట గ్యాస్ ధరలు తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారని సమాచారం. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ సమస్యలు,ఆర్థిక అంశాలు,రుణాల కోసం కేంద్రం నుంచి తీసుకోవాల్సిన అనుమతులపై పార్టీ ఎంపీలకు కెసిఆర్ ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు. వీటిపై పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఆందోళనలు, నిరసనలపై తగు సూచనలు, సలహాలు జారీ చేశారు. కెసిఆర్ జారీ చేసిన ఆదేశాలతో టిఆర్‌ఎస్ ఎంపీలు కూడా ఉభయ సభల్లో వివిధ అంశాలపై గట్టిగా చర్చకు పట్టుబట్టారు. కేంద్రంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చారు. కేంద్రంపై తీరును ఎండగట్టడంలో వారు పార్లమెంట్ లోపల, వెలుపుల సఫలీకృతులయ్యారు. అదే సమయంలో బిజెపియేతర ప్రభుత్వాల పట్ల మోడీ అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై చేపట్టాల్సిన ఆందోళన, నిరసన కార్యక్రమాలపై పలువురు నేతలతో కెసిఆర్ చర్చించారని రాజకీయ వర్గాల్లో ప్రధానంగా వినిపిస్తోంది. ఇందులో భాగంగా ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగమేఘాలపై ఢిల్లీకి వచ్చి కెసిఆర్‌తో జాతీయ రాజకీయాలపై సుమారు రెండు గంటల పాటు చర్చించారు. కేంద్ర వ్యతిరేక విధానాలపై చేయాల్సిన పోరాటం వారిద్దరు చర్చించిట్లు తెలుస్తోంది. జాతీయ రాజకీయాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్న బిజెపిపై సమిష్టిగా పోరాడేందుకు కలిసి రావాలని అఖిలేశ్‌ను ఈ సందర్భంగా కోరినట్లు సమాచారం. దేశంలోప్రాంతీయ పార్టీలు, సదరు ప్రభుత్వాల మనుగడనే ప్రశ్నార్థకం చేసే ధోరణితో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని, దీన్ని సమిష్టిగా ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ≫2

# ప్రొఫైల్ పిక్‌గా జాతీయ జెండా



### ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు

**న్యూఢిల్లీ, జులై31:** భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవాల నేపథ్యంలో దేశ ప్రజలంతా తమ సోషల్ మీడియా ఖాతాల్లో జాతీయ జెండాను ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 15న దేశంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రధాని మోడీ కోరారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా చేపట్టే కార్యక్రమాలకు సంబంధించి పలు వివరాలను వెల్లడించారు. భారత జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య జయంతి రోజైన ఆగస్టు 2వ తేదీ నుంచి స్వాతంత్ర్యదినోత్సవమైన ఆగస్టు 15వ తేదీ వరకు ప్రొఫైల్ పిక్‌గా జాతీయ జెండాను పెట్టుకోవాలని ప్రధాని నరేంద్రమోడీ ≫2

# ఆగని 'రియల్' దందా



### ఇన్‌ఫ్రా గోల్‌మాల్

### ఖరీదు రూ.500 కోట్లు

### మొద్దు నిద్రలో రెరా, సర్కారీ విభాగాలు

### రెవెన్యూ, పోలీసు కళ్లెదుటే బడా మోసం

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మాయాజాల మోసాలు ఆగడం లేదు. ఇప్పటి వరకు చిన్నా చితక ప్లాట్లు, ఒకటి రెండెకరాల వరకే జ రిగిన మోసాలు ఇప్పుడు లేని భూమిని వున్నట్లుగా చూపుతూ వందల కోట్ల రూపాయల గోల్‌మాల్‌కు పాల్పడడం కొత్త రకం గోల్‌మాల్ అంకానికి తెర లేపిందని చెప్పాలి. ఈ వ్యవహారం అంతా రియల్టర్ల మోసాలను నివారించేందుకు సర్కారు ఏర్పాటు చేసిన రాష్ట్ర రియల్ ఎస్టేట్ రెగ్యులేటర్ అథారటీ (రెరా) సహా రెవెన్యూ, పోలీసు, రి జిస్ట్రేషన్ శాఖల కళ్లెదుటే జరుగుతుండడం గమనార్హం. గడచిన ఏడాది కాలంలో ఆరుకు పైగా బడా రియల్ ఎస్టేట్ కంపెనీలు అమాయకులను నిండా ముంచగా ఈ జా బితాలో తాజాగా పటాన్‌చెరులోని అమీన్‌పూర్ కేంద్రంగా ఏర్పాటైన సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (సాహితీ ఇన్‌ఫ్రా) చేరింది. ఈ కంపెనీ 1800 మందికి పైగా అమాయకులను 500 కోట్ల రూపాయల వరకు ముంచిందనే ఆరోపణలు వస్తున్నాయి. తక్కువ సమయంలోనే మార్కెట్ ధరకన్నా తక్కువ ధరకే డబుల్ బెడ్ రూం, ట్రిబుల్ బెడ్ రూంల ఫ్లాట్లు నిర్మించి ఇస్తామని, సొమ్మంతా ముందుగానే చెల్లించాలని ఆశావహుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసిన కంపెనీ నిర్వాహకులు మూడేళ్ల గడిచినా అపార్ట్‌మెంట్లు నిర్మించక పోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో పాటు కంపెనీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగడం సంచలనం రేపింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రియల్ ఎస్టేట్ ఆగడాలు తగ్గుతాయని సామాన్య ప్రజలు భావించగా ప్రస్తుతం దానికి భిన్నంగా జరుగుతుండడం సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఉన్నది లేనట్లు చూపుతూ కనికట్టు విద్య మాదిరిగా ఇంద్రజాలం, మహేంద్ర జాలాన్ని ప్రదర్శిస్తూ అమాయకులను నిండా ముంచుతున్న రియల్ ఎస్టేట్ కంపెనీలు అన్ని ప్రాంతాలలో తిష్ట వేసినా వీటి ఆగడాలను నివారించేందుకు వున్న రెరాతో పాటు ఆయా ప్రాంతాలలోని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ విభాగం, పోలీసు విభాగం చోద్యం చూస్తుండడం విమర్శలకు తావిచ్చేదిగా వుంది. గడచిన ఏడాది కాలంలో నగర శివార్లలో ఆరు బడా కంపెనీలు రెండు వేల కోట్ల రూ పాయలకు పైగా ప్రజలను నిండా ముంచగా ఇప్పుడు సాహితీ ఇన్‌ఫ్రా కంపెనీ మరో 500 కోట్ల రూపాయలకు శఠగోపం పెట్టింది. నగర శివార్లలోని పటాన్‌చెరువద్ద గల అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో సర్వేనంబర 343/8, 9, 11, 12లో 23 ఎకరాలలో 32 అంతస్తులతో 10 టవర్లు నిర్మిస్తున్నట్లు సాహితీ ఇన్‌ఫ్రా సంస్థ 2019లో భారీ ఎత్తున మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో పాటు ఆకర్షణీయమైన బ్రౌచర్లు, ఫ్లెక్సీలు విడుదల చేసింది. ఈ కంపెనీ ప్రీ లాంచ్ ఆఫర్‌ను ప్రక టించింది. ఇందులో భాగంగా ఫ్లాట్లు కావాల్సిన వారు వంద శాతం ముందుగా చెల్లిస్తే మార్కెట్ ధరకన్నా తక్కువ ధరకే రిజిస్ట్రేషన్ చేస్తామని ప్రచారం చేసింది. కంపెనీ తరపున వందల సంఖ్యలో ఉద్యోగులు జంట నగరాలు, శివార్లలో భారీగా ప్రచారం చేయడంతో బీద, మధ్య తరగతి ప్రజలు ఫోలోమంటూ క్యూ కట్టి సదరు గోల్ మాల్ కంపెనీలో 1800 మంది వరకు తలా 30 లక్షల రూపాయల ≫2



# భారత అంతరిక్ష ప్రయోగాలలో సరికొత్త రాకెట్

### ఆగస్టు 7న షార్ నుంచి ప్రయోగం


### భూ పరిశీలన ఉపగ్రహంతో పాటు ఆజాది శాట్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), జులై 31 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనలో ఆగస్టు 7న సరికొత్త రాకెట్‌ను రోదశిలోకి ప్రయోగిస్తున్నారు. తక్కువ బరువు కలిగిన ఉపగ్రహాలను తక్కువ అంతరిక్ష కక్ష్యలోకి చేర్చే క్రమంలో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ పేరుతో ఈ సరికొత్త సిరీస్‌ను ప్రారంభిస్తున్నారు. 75సంవత్సరాల స్వాతంత్ర్యదినోత్సవ కానుకలో భాగంగా దేశంలోని 75 పాఠశాలల నుంచి 75పేలోడ్స్‌ను రూపొందించి ఆజాది శాట్‌గా ఈ చిన్న రాకెట్ ద్వారా ప్రయోగిస్తుండటం విశేషం. భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు ఆజాద్‌కీ అమృత్ మహోత్సవం సెలబ్రేషన్స్‌లో భాగంగా పూర్తిగా మహిళల చేతనే ఒక ఉపగ్రహాన్ని తయారు చేసి ప్రయోగిస్తుండటం మరో విశేషం. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. వాతావరణం అనుకూలిస్తే ఆగస్టు 7న ≫2

# 'హవాలా' ఏజెంట్లు హైదరాబాద్‌లోనే ఎక్కువ!

### 'క్యాసినో'తో పెరిగిన ఇడి నజర్

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన చీకోటి ప్రవీణ్, మాధవరెడ్డిల క్యాసినో వ్యవహారంలో నగదు లావాదేవీలను హవాలారాయు ళ్లు నిర్వహించినట్లు తేలడంతో వీరిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) దృష్టి సారించింది. ప్రవీణ్, మాధవరెడ్డిలు గోవాతో పాటు నేపాల్, శ్రీలంక, ఇండోనేషియాలలో నిర్వహించిన క్యాసినోలకు తెలుగు రాష్ట్రాలకు చెందదిన అనేక మంది పాల్గొనడం, ఈ సందర్భంగా వందల కోట్ల రూపాయలు చేతులు మారినట్లు ఈడీ గుర్తించడం తెలి సిందే. ఈ లావాదేవీల నిర్వహణలో హవాలా ఏజెంట్లు కీలక పాత్ర వహించినట్లు తేలడంతో తెలుగు రాష్ట్రాలలో వున్న హవాలారాయుళ్ల వివరాలను ఈడీ సేకరించసాగింది. ఇందులో హైదరాబాద్‌కు చెందిన వారే ≫2



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 58.19 కోట్లు
మరణాలు-64.19 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 19,673
మరణాలు - 45

రాష్ట్రంలో కొత్తగా
**705 కేసులు**
మృతులు జీరో

2లో

# సంక్షేమానికి అనారోగ్యం



### నాసిరకం ఫుడ్‌తో విద్యార్థులకు అస్వస్థత


### 600 మందికి ఉదర సమస్యలు!

### ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరవు

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెలంగాణలోని సంక్షేమ శాఖలకు సంబంధించిన పలు విద్యాలయాల్లో నాణ్య లేని, నాసికరం ఆహారమే దిక్కవుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సన్నబియ్యం, నాణ్యమైన ఆహారం అందించాలని ప్రభుత్వం స్పష్టం చేస్తున్నా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో క్షేత్రస్థాయిలో కొందరు అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు. నాసిరకం ఆహారం పెట్టడంతో పలువురు విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురవుతుండడం రాష్ట్రంలోని పలు ఎస్సీ, బిసి,ఎస్టీ, మైనార్టీ గురుకులాల్లో సర్వసాధారణమైంది. దీంతో రాష్ట వ్యాప్తంగా దాదాపు 600 మంది గురుకుల విద్యార్థులకు ఉదర సంబంధిత సమస్యలు తలెత్తినట్లు విద్యార్థి సంఘాలు అంటున్నాయి. వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కొందరు విద్యార్థులకు వైద్య చికిత్స కూడా చేయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కలుషిత ఆహారం తిని పలు జిల్లాల్లోని వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. గురుకులాల్లో నాసి రకం బియ్యం, తాజా కూరగాయలు వాడకపోవడం వంటి వాటితో ఉమ్మడి నల్లగొండ, కరీంనగర్, వరగంల్, ఖమ్మం, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, తదితరజిల్లాల్లోని పలువురు గురుకుల విద్యార్థులకు సమస్యలు తలెత్తుతున్నాయి. మరికొన్ని గురుకులాల్లో పరిశుభ్రమైన తాగు నీరు సైతం లేకుండా పోయింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడమే విద్యార్థుల పాలిట శాపంగా పరిణమించింది. పలు చోట్ల విద్యార్థులు తాగేందుకు కనీసం మంచినీరు కూడా లభించని పరిస్థితి ఏర్పడింది. టాయిలెట్లు, మరుగుదొడ్లు, మంచినీరు ≫2

## మరో రెండు రోజులు రాష్ట్రంలో

# మళ్లీ భారీ వర్షాలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై31:** రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే కురిసన భారీ వర్షాలకు రాష్ట్రంలోని జలాశయాలు నిండు కుండల్లా మారాయి. రెండు రోజులుగా కాస్త విరామం ఇచ్చిన వరుణుడు మరోసారి ప్రతాపం చూపే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర,దక్షిణ ద్రోణి ఆదివారంనాడు దక్షిణ చత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ,రాయలసీమ, తమిళనాడుల మీదుగా కొమరం ప్రదేశం వరకు సముద్ర మట్టం నుంచి 0.9 కిలోమీటర్ల ఎత్తు వద్ద స్థిరంగా కొనసాగుతున్నది.దీని ప్రభావంతో సోమ,మంగళవారాల్లో(రెండు రోజులు) రాష్ట్రంలో పలు చోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు మెరుపులతో కూడిన భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని, అలాగే ఆగస్టు 3,4 తేదీల్లో కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక దక్షిణ తెలంగాణలో వర్షాల తీవ్రత కాస్త తగ్గింది. పలు ప్రాంతాల్లో పొడివాతావరణం ఏర్పడింది. కొన్ని గ్రామాల్లో వర్షాలు కురియడం లేదు. సూర్యపేట జిల్లా నేరేడుచర్ల,పాలకీడు మండలాల్లో అత్యంత తక్కువ వర్షపాతం నమోదైంది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నది. ఉక్కపోత కూడా తీవ్రంగా ఉంది. ఇదే సమయంలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతంలో భారీ వర్షాలు ≫2



ఆదివారం చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

# సంక్షేమానికి అనారోగ్యం

>> తదితర సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ప్రధానంగా నిఘా లేకపోవడంతో హాస్టళ్లలో నాణ్యమైన భోజనం గాడి తప్పింది. పలు హాస్టళ్లలో సన్న రకం పేరుతో నాసిరకం బియ్యంతో భోజనం పెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం సన్న రకం బియ్యం పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొందరు అధికారులు చేతివాటంతో రైస్ మిల్లుల నుండి తక్కువ నాణ్యత ఉన్న బియ్యాన్ని సేకరించి వాటిని విద్యార్థులకు పెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పలు సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం కరువైంది. వారానికి ఆరు సార్లు విద్యార్థులకు గుడ్లు పెట్టాల్సి ఉండగా, మొక్కుబడిగా మూడు లేక నాలుగు సార్లు మాత్రమే పెడుతున్నట్లు పలువురు విద్యార్థులు చెబుతున్నారు. నెలకు రెండు సార్లు పెట్టాల్సిన మటన్‌కు బదులు నాలుగు సార్లు చికెన్ పెడుతున్నారు. ఇడ్లీ, పూరీ, బొండా వంటి అల్పాహారం పెట్టాల్సి ఉండగా, కిచిడీ, సాంబారుతో విద్యార్థుల నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. నీళ్ల చారు, నాసిరకం కూరలతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలోని పలు హాస్టళ్లకు ప్రభుత్వం సన్న రకం బియ్యం సరఫరా చేస్తోంది. అయితే పర్యవేక్షణ కొరవడడంతో నాణ్యమైన బియ్యానికి బదులు నాసిరకం ఆహారం పెడుతుండడంతో అన్నం తినలేని దుస్థితి ఏర్పడింది. అలాగే పలు హాస్టళ్లలో అన్నం వండిన తర్వాత అది ముద్దలాగ మారిపోతోంది. చల్లారిన తరువాత అన్నం సాగుతోందని అంటున్నారు. అన్నం తిన్న తర్వాత అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని పలు హాస్టళ్లలో తాగు నీటి సౌకర్యం లేకపోగా, హాస్టల్‌లో పెట్టే ఆహారం నాణ్యత లేకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మేడ్చల్, మంచిర్యాల జిల్లాలోని కొన్ని హాస్టళ్లలో భోజనం బాగా ఉండడం లేదని ఇటీవల కాలంలో విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

## మరో రెండు రోజులు రాష్ట్రంలో మళ్లీ భారీ వర్షాలు

>> కురుస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో ప్రతి రోజు వర్షం కురుస్తుంది. ఆదివారంనాడు ఉత్తర తెలంగాణ జిల్లాలైన జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. కుమురంభీం, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జనగాం రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, వికారాబాద్, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిర ప్రాంతాల్లో మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మిగతా జిల్లాలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## హైదరాబాద్‌లోనే ఎక్కువ!

>> ఎక్కువగా వున్నట్లు ఈడీ గుర్తించినట్లు సమాచారం. దేశంలో గుజరాత్ తరువాత హవాలా ఏజెంట్లు హైదరాబాద్‌లోనే ఎ క్కువగా వున్నారని ఈడీ గుర్తించింది. వీరంతా సాధారణ సమయాలకన్నా ఎన్నికల సమయంలోనే బిజీగా వుండడం తెలిసిందే. ఎన్నికల సమయంలో నగదు తరలింపు కష్టంగా మారడంతో రాజకీయ పార్టీలు వీరిని ఆశ్రయించి పనులు పూర్తి చేస్తుండడం విదితమే. ఈ క్రమంలో పోలీసులు తనిఖీలు చేబట్టి కోట్లాది రూపాయలను జప్తు చేస్తుంటారు. మిగతా వేళల్లో హవాలా ఏజెంట్లు తమకు అప్పగించిన పనులను పూర్తి చేస్తూ ఇతర పనులను చూస్తుంటారు. అయితే తొలిసారిగా హవాలా ఏజెంట్లు క్యా సినోలకు వెళ్లే వారికి సహకరించడం ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాఫిక్‌గా మారింది. ఇంతకు ముందు ఎక్కడా హవాలా ఏజెంట్లు క్యాసినోలకు వెళ్లే వారికి నగదును సర్దుబాటు చేసిన ఉదంతాలు వెలుగు చూడలేదు. దేశ వ్యాప్తంగా ఏటా వందల సంఖ్యలో హవాలా ఏజెంట్లు పట్టుబడుతుం డడం, ఈ సందర్భంగా కోట్లాది రూపాయలు జప్తు అవుతున్నా ఎక్కడా క్యాసినోల వ్యవహారం బయట పడలేదు. అయితే చీకోటి ప్రవీణ్, మాధవరెడ్డిల క్యాసినోల వ్యవహారం రట్టయిన తరువాత వీరు నిర్వహించిన క్యాసినోలకు హాజరైన ప్రముఖుల తరపున నగదు తరలింపును హవాలా ఏజెంట్లు చక్కబెట్టారనేది తేలింది. దీంతో హవాలా ఏజెంట్ల భరతం పట్టేందుకు ఈడీ అధికారులు రెడీ అవుతున్నారు. సోమవారం నుంచి ప్రవీణ్, మాధవరెడ్డితో పాటు సంపత్ అనే మరో వ్యాపారిని ఇంకొందరిని ఈడీ విచారించ నుంది. ఈ విచారణ తరువాత హవాలా ఏజెంట్లను విచారించే వీలుంది.

## పోలవరాన్ని సందర్శించిన కేంద్ర బృందం

**పోలవరం, ప్రభాతవార్త:** కేంద్ర సిడబ్ల్యూసీ బృం దం ఆదివారం పోలవరం ప్రాజెక్టుని పరిశీలిం చింది. కేంద్ర సిడబ్ల్యూసీ ఉత్తర దక్షణ, పశ్చిమ స్ట్రక్చర్ డిజైనింగ్, ఎంబాంక్మెంట్ వింగ్ డైరెక్టర్ ఖయ్యూం మహమ్మద్ నేతృత్వంలో ఈ పరిశీలన కార్యక్రమం జరిగింది. అదే శాఖకు చెందిన డైరెక్టర్ దీపక్ చంద్ర బట్ డిప్యూటి డైరెక్టర్ గౌరవ్ తివారిలతో కూడిన ముగ్గురు సభ్యులు బృందం ఉదయం 9.45 నిమిషాలకు పోలవరం ప్రాజెక్టు ఎగువ దిగువ కాపర్ డ్యాం ,గైడ్ బండ్ పనులను గ్యాప్ వన్ 1,2,3 ప్రాంతాలను స్పిల్ వే ను పరిశీలించారు. గ్యాప్ 2 ప్రాంతంలో వివరాలను ఎస్ ఈ నరసింహామూర్తిని అడిగి తెలుసుకు న్నారు. ఈఈ ఆదిరెడ్డి సిబ్బంది ఉన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:31/07/22

DAY - SINGAM SERIES Dr No:145
1st Prize Rs.100000/- 543865
2nd Prize Rs.7000/- 65934
3rd Prize Rs.3500/-
08818 09772 11763 16705 25632
35059 37155 61272 63798 91294
4th Prize Rs.200/-
1071 1402 2681 2826 4016 5334 6669
7059 8227 9692
5th Prize Rs.100/-
1359 3157 3434 3879 5587 5747 6209
8991 9213 9635
6th Prize Rs.50/-
0050 1999 3539 4842 5833 7894 9583
0086 2043 3601 4928 6029 8145 9643
0190 2366 3638 4984 6087 8183 9716
0319 2392 3713 5040 6291 8307 9791
0598 2426 3774 5086 6420 8474 9821
0692 2517 3835 5131 6469 8680 9837
0853 2582 3949 5152 6569 8702 9877
0862 2633 4234 5197 6707 8763 9892
1083 2770 4479 5333 6846 8803 9915
1127 2771 4516 5402 6861 9015 9994
1284 2920 4556 5424 6997 9097
1450 2942 4592 5652 7189 9298
1530 3022 4637 5682 7220 9476
1658 3288 4666 5717 7843 9543
1829 3470 4671 5721 7875 9580

DAY - KUIL SERIES Dr No:145
1st Prize Rs.100000/- 158184
2nd Prize Rs.7000/- 53907
3rd Prize Rs.3500/-
02888 16921 19619 37678 50403
52113 53060 79955 82652 89408
4th Prize Rs.200/-
0225 2607 3488 4082 4404 4447 5136
6476 6684 6996
5th Prize Rs.100/-
0972 2021 3780 3971 5199 5233 5306
5898 8156 9124
6th Prize Rs.50/-
0019 1395 3208 4446 5487 7301 8861
0026 1443 3372 4452 5504 7510 9033
0042 1582 3414 4479 5705 7570 9102
0163 1933 3416 4645 6100 7608 9217
0291 2324 3425 4664 6204 7919 9238
0393 2330 3582 4768 6238 7970 9368
0558 2835 3607 4805 6363 7973 9544
0832 2886 3627 4906 6389 7974 9739
0857 3028 3664 4919 6502 8229 9856
0982 3037 3675 5126 6616 8363 9918
1030 3112 3735 5214 6793 8493
1036 3147 3777 5249 6975 8505
1075 3175 3952 5285 6984 8679
1239 3176 3962 5354 7192 8684
1272 3197 4279 5423 7204 8788

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:31/07/22

DAY - ROSA SERIES Dr No:145
1st Prize Rs.100000/- 394327
2nd Prize Rs.7000/- 33119
3rd Prize Rs.3500/-
13419 41668 43002 50526 65476
74062 84204 86960 92384 97307
4th Prize Rs.200/-
0244 0342 0782 1470 1690 2054 3355
5651 8351 9061
5th Prize Rs.100/-
0474 1070 3225 6098 6466 6712 7948
8675 9481 9730
6th Prize Rs.50/-
0085 1605 2793 4755 6354 7892 8984
0115 1745 2860 4838 6390 7907 8996
0177 1840 2903 4965 6743 7930 9091
0246 2059 2952 5060 6779 7938 9131
0336 2114 3052 5181 6907 8066 9339
0570 2194 3122 5296 7033 8116 9345
0586 2229 3302 5370 7191 8124 9425
0634 2248 3333 5442 7300 8426 9508
0756 2302 3565 5829 7465 8493 9536
0768 2414 3706 5862 7628 8573 9932
0774 2482 3733 5897 7682 8636
0858 2542 3784 6221 7768 8653
1189 2706 3972 6295 7794 8730
1318 2728 3989 6300 7840 8816
1495 2790 4472 6321 7854 8941

DAY - DEER SERIES Dr No:145
1st Prize Rs.100000/- 945463
2nd Prize Rs.7000/- 47055
3rd Prize Rs.3500/-
05398 18317 21426 25323 31169
36317 58583 75955 87610 98757
4th Prize Rs.200/-
0454 1078 3935 4010 4883 4925 5395
6103 6924 7011
5th Prize Rs.100/-
1584 1725 2583 3020 6318 6531 7053
7473 9527 9986
6th Prize Rs.50/-
0110 1277 3060 4331 6323 7845 9266
0154 1513 3083 4461 6387 7944 9284
0186 1578 3116 4484 6390 8131 9295
0243 1777 3211 4708 6530 8256 9478
0251 1823 3365 4768 6556 8302 9479
0290 1905 3442 4815 6747 8330 9591
0410 2064 3578 4957 6776 8338 9685
0594 2177 3614 5128 6891 8347 9710
0612 2247 3707 5263 6905 8616 9738
0639 2268 3854 5304 6937 8699 9839
0687 2567 3911 5321 7242 8923
0853 2715 3978 5347 7392 8941
0872 2798 4038 5422 7490 9100
0936 2973 4068 5553 7588 9195
1207 3003 4132 6022 7620 9222

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:31/07/22

DAY - THANGAM SERIES Dr No:145
1st Prize Rs.100000/- 986139
2nd Prize Rs.7000/- 08713
3rd Prize Rs.3500/-
22367 33052 35804 39027 56642
62645 66049 67524 95494 95698
4th Prize Rs.200/-
0234 1841 4593 4658 5153 5326 7012
7045 8478 8876
5th Prize Rs.100/-
0162 3180 4209 4856 4972 5108 5879
5921 7495 7829
6th Prize Rs.50/-
0122 2284 3571 5130 5882 7486 8927
0465 2327 3652 5183 6095 7542 9075
1017 2396 3825 5214 6105 7570 9165
1116 2430 3916 5215 6252 7582 9273
1197 2561 4090 5246 6329 7688 9518
1225 2727 4178 5311 6354 7869 9599
1317 2737 4326 5374 6417 7945 9636
1501 2774 4483 5376 6551 8113 9668
1569 2780 4573 5498 6765 8153 9774
1691 2799 4623 5541 6862 8229 9986
1921 2803 4758 5567 7287 8514
1998 3065 4790 5679 7416 8560
2010 3120 4878 5721 7460 8753
2121 3268 4909 5795 7473 8761
2262 3428 4952 5826 7476 8788

DAY - VAIRAM SERIES Dr No:4
1st Prize Rs.50000/- 234976
2nd Prize Rs.7000/- 76083
3rd Prize Rs.3500/-
07816 12417 20504 26270 45378
53196 54054 57170 58732 76698
4th Prize Rs.200/-
0466 1011 1683 2357 3772 6073 6109
9277 9450 9768
5th Prize Rs.100/-
0532 0976 1922 2106 3075 4068 4373
5086 5204 7832
6th Prize Rs.50/-
0015 1730 3239 4603 6740 7524 9049
0079 1809 3249 4604 6816 7542 9077
0121 1819 3331 4743 6876 7734 9377
0332 1938 3491 4753 6964 7805 9428
0351 1968 3860 5230 6982 8053 9511
0544 2240 3872 5304 7049 8066 9623
0749 2408 3922 5447 7067 8183 9677
0858 2806 4029 5516 7076 8199 9771
0914 2895 4039 5560 7104 8362 9878
1219 2897 4162 5843 7245 8384 9883
1301 3037 4351 5894 7260 8489
1347 3111 4405 6086 7273 8564
1565 3112 4446 6096 7359 8724
1630 3178 4506 6457 7362 8895
1705 3236 4540 6638 7370 8954

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:31/07/22

DAY - NALLANERAM SERIES Dr No:145
1st Prize Rs.50000/- 741625
2nd Prize Rs.7000/- 26238
3rd Prize Rs.3500/-
03294 03666 06852 11324 14129
20782 30950 33192 36381 93256
4th Prize Rs.200/-
0068 1972 2268 3577 4345 5401 8180
8677 9467 9472
5th Prize Rs.100/-
0152 1586 2494 3163 4495 4824 6412
6527 7556 8658
6th Prize Rs.50/-
0002 1239 2344 4079 6052 7510 9183
0037 1315 2463 4193 6071 7528 9280
0184 1360 2470 4381 6080 7529 9526
0452 1477 2616 4515 6169 7838 9721
0614 1707 2628 4530 6522 8225 9731
0625 1710 2666 4570 6760 8351 9764
0657 1713 2844 4591 6882 8359 9806
0679 1723 2909 4873 6925 8591 9860
0854 1740 3034 4917 6993 8736 9947
0954 1815 3150 5294 7092 8781 9966
0974 1862 3292 5372 7096 8902
1098 2107 3693 5453 7165 8910
1100 2117 3791 5541 7310 8977
1103 2151 3865 5915 7488 8989
1105 2206 4067 6011 7506 9040

DAY - MANI SERIES Dr No:4
1st Prize Rs.50000/- 987988
2nd Prize Rs.7000/- 15356
3rd Prize Rs.3500/-
12689 16300 18404 21545 24637
32090 34403 40290 90777 98911
4th Prize Rs.200/-
0880 2756 3332 4096 4773 4786 9584
9630 9665 9822
5th Prize Rs.100/-
0164 0607 2749 4085 6420 6722 6752
7972 8346 9590
6th Prize Rs.50/-
0057 1681 3290 4826 6113 7637 9275
0151 1711 3594 4853 6162 7931 9339
0216 1802 3607 4955 6176 7964 9382
0223 1854 3612 5235 6193 8101 9533
0397 1995 3641 5358 6223 8121 9541
0404 2269 3649 5388 6341 8448 9546
0411 2402 3671 5423 6447 8550 9608
0519 2414 3733 5541 6575 8612 9839
0693 2421 3936 5624 6614 8640 9906
0910 2448 4097 5689 6658 8653 9922
1042 2549 4167 5701 6858 8722
1055 2559 4283 5723 6911 8770
1088 2872 4295 5791 7286 8873
1101 3159 4640 6049 7582 8920
1238 3221 4748 6080 7610 9042

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:31/07/22

DAY - KUMARAN SERIES Dr No:145
1st Prize Rs.50000/- 529407
2nd Prize Rs.7000/- 22506
3rd Prize Rs.3500/-
07096 17238 33445 38096 45681
58882 60774 63069 75674 85617
4th Prize Rs.200/-
1286 2154 2763 5051 5163 5303 6833
7540 8820 9058
5th Prize Rs.100/-
0033 0823 0956 1748 1979 3612 5126
7235 8127 9591
6th Prize Rs.50/-
0037 1567 2624 4377 5967 7768 8788
0392 1575 2785 4392 6006 7847 8792
0400 1713 2810 4425 6212 7859 8902
0430 1731 2988 4622 6214 7883 8923
0516 1734 2997 4636 6336 8082 8989
0580 1751 3246 5029 6501 8328 9510
0672 1761 3533 5115 6528 8359 9680
0769 1807 3567 5122 6736 8391 9715
0899 2008 3574 5414 6834 8442 9824
0932 2134 3762 5490 6944 8521 9988
1069 2181 3917 5518 7049 8552
1094 2206 4188 5679 7083 8553
1174 2288 4194 5748 7544 8619
1274 2410 4243 5953 7621 8670
1525 2448 4245 5965 7651 8742

DAY - VISHNU SERIES Dr No:145
1st Prize Rs.50000/- 836947
2nd Prize Rs.7000/- 53817
3rd Prize Rs.3500/-
11925 13272 19831 28786 36353
63753 68130 77396 90367 93843
4th Prize Rs.200/-
0525 0581 1444 2565 4355 6045 7605
8878 9176 9552
5th Prize Rs.100/-
2087 2125 4146 4578 4645 5695 6014
7652 7873 8829
6th Prize Rs.50/-
0237 1704 3284 4483 5650 6841 9101
0309 1762 3447 4499 5659 6931 9218
0396 1853 3459 4623 5698 7013 9271
0404 1875 3520 4706 5808 7179 9354
0606 1942 3635 4835 5966 7218 9355
0616 2152 3667 4849 6019 7267 9432
0948 2162 3758 4887 6160 7800 9564
0996 2288 3800 4912 6164 8049 9575
1079 2364 3839 5070 6370 8248 9577
1103 2481 3846 5127 6417 8290 9619
1120 2572 3959 5297 6484 8408
1301 2672 4037 5436 6561 8453
1405 2675 4112 5477 6662 8601
1579 2808 4264 5490 6670 8639
1585 3235 4301 5589 6741 8820

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:31/07/22

SWARNALAXMI SERIES Dr No:145
1st Prize Rs.50000/- 169230
2nd Prize Rs.7000/- 93703
3rd Prize Rs.3500/-
14252 25340 36928 47543 58509
69433 69729 71110 82442 93332
4th Prize Rs.200/-
3189 3768 4021 5034 5629 5955 6684
6970 9124 9561
5th Prize Rs.100/-
1763 2856 3951 4425 5118 5324 6013
6188 9409 9431
6th Prize Rs.50/-
0020 1861 3125 4457 5904 7337 8607
0156 2026 3359 4563 5908 7344 8876
0274 2110 3405 4626 6055 7419 8889
0336 2129 3411 4715 6241 7433 9016
0520 2140 3683 4720 6404 7473 9030
0633 2336 3715 4942 6445 7619 9047
0810 2450 3739 4986 6501 7758 9083
0920 2760 3767 5111 6594 7764 9413
1054 2790 3890 5462 6713 7851 9421
1164 2793 3949 5554 6851 8017 9645
1228 2889 4008 5596 6991 8168
1508 2899 4024 5617 7020 8247
1530 2911 4043 5757 7063 8338
1550 2970 4285 5779 7158 8398
1761 3020 4338 5822 7298 8602

DAY - LION SERIES Dr No:4
1st Prize Rs.50000/- 479145
2nd Prize Rs.7000/- 79587
3rd Prize Rs.3500/-
13308 24531 35704 46148 46619
57424 68529 79915 81897 92426
4th Prize Rs.200/-
0144 0976 1503 1636 2331 2469 2642
4344 6561 6733
5th Prize Rs.100/-
1941 4256 4265 4333 5922 6394 6399
7765 8027 9812
6th Prize Rs.50/-
0025 1419 3633 4624 5906 7116 8305
0235 1434 3664 4711 5939 7178 8467
0281 1437 3838 4751 5997 7203 8513
0358 1664 3850 4755 6265 7285 8580
0572 1895 4056 4964 6283 7298 8625
0578 2257 4136 5007 6364 7543 8894
0652 2277 4195 5024 6509 7629 9106
0654 2303 4255 5050 6511 7643 9278
0823 2326 4258 5140 6563 7705 9356
0895 3089 4279 5195 6831 7751 9542
0936 3213 4296 5477 6901 7931
0966 3271 4345 5580 6907 8046
0993 3381 4367 5610 6949 8066
1194 3457 4495 5791 7031 8069
1346 3501 4588 5843 7093 8169

# ముగిసిన కెసిఆర్ ఢిల్లీ టూర్

>> ఉందని అఃలేశ్‌యాదవ్‌తో కెసిఆర్ ప్రస్తావించినట్లుగా సమాచారం. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆర్థిక ఆంక్షలు విధించి, వారిని కట్టడి చేసేందుకు ప్రయత్నించడాన్ని, ప్రభుత్వంలో చిచ్చుపెట్టి చీలికలు తేవడం ద్వారా ప్రాంతీయ పార్టీల ఉనికిని గందరగోళంలో పడేసే విధానాలను.... పార్లమెంట్ లోపలా, బయటా ఎండగట్టాల్సిందేనని వారిద్దరు నిర్ణయించినట్లు తెలిసింది. కాగా, ఈనెల 25న ప్రత్యేక విమానంలో సిఎం కెసిఆర్ వెంట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, రాష్ట్ర ప్రణాలిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, ఎంపీలు జోగినపల్లి సంతోష్‌కుమార్, జి.రంజిత్‌రెడ్డి, ఎల్‌బినగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రావుల శ్రవణ్‌కుమార్‌రెడ్డి, కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంలో ఆధ్వర్యంలో ఆగస్టు 8 నుంచి రెండు వారాల పాటు నిర్వహించనున్న స్వతంత్ర భారత వజ్రోత్సవాల' కార్యాచరణ, విధి విధానాలు సంబంధిత అంశాలపై చైర్మన్ కె.కేశవరావు కమిటీతో ఆగస్టు 2వ తేదీ (మంగళవారం) ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమావేశం నిర్వహించనున్నారు.

## అంతరిక్ష ప్రయోగాలలో సరికొత్త రాకెట్

>> ఉదయం 8.30 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఎస్ఎస్ఎల్వి రాకెట్‌ను ప్రయోగించడానికి సిద్ధమవుతున్నారు. ఇందులో ప్రధానంగా ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ మైక్రోశాట్ 2ఏను కక్ష్యకు చేర్చనున్నారు. భూపరిశీలన కోసం తక్కువ బరువుతో ఈ ఉపగ్రహాన్ని తయారు చేశారు. 500 కిలోల కన్నా తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో రూపొందించే రాకెట్ల ద్వారా ప్రయోగించడం వల్ల ఇస్రోకు ఖర్చు బాగా తగ్గుతుందని నమ్ముతున్నారు. సూక్ష్మ, మినీ శాటిలైట్లను ప్రయోగించడానికి ఈ రాకెట్లు అనుకూలంగా ఉంటాయి. రిమోట్ ప్రాంతాల్లో ఇంటర్నెట్ వంటి సౌలభ్యాల కోసం కూడా తక్కువ ఎత్తులో ప్రవేశపెట్టబడే ఉపగ్రహాలు సేవలు అందించే అవకాశం ఉంది.

**విద్యార్థినులే శాస్త్రవేత్తలు**


ఎస్ఎస్ఎల్వి రాకెట్ తొలి ప్రయోగంలో రోదశిలోకి పంపుతున్న రెండవ ఉపగ్రహం పేరు ఆజాది శాట్. కేవలం 8 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహంలో ఏకంగా 75 పేలోడ్‌లను పొందుపరిచారు. ఇందులో సెల్ఫీ కెమెరాలతో పాటు సోలార్ ప్యానల్స్ ట్రాన్స్‌పాండర్లు ఉంటాయి. 75 ఏళ్ల స్వాతంత్ర్య కానుకగా 75 పేలోడ్‌లను అమర్చడంతో పాటు దేశంలోని 75 పాఠశాలల నుంచి విద్యార్థినులు వీటిని తయారు చేయడం విశేషం. ఒక్కో పాఠశాల నుంచి పదిమంది చొప్పున 750 మంది విద్యార్థినులు ఈ ఆజాది శాట్ రూపకల్పనలో భాగస్వాములయ్యారు. ఇస్రో చరిత్రలో మొత్తం మహిళలే ఒక శాటిలైట్‌ను రూపొందించడం నూతన పరిణామం. ఈ పాఠశాలల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మూడు, తెలంగాణకు చెందిన ఐదు ఉన్నాయి. ఏపీలోని నారాయణవనం, వీరలంకపల్లి, కురుగుంటలతో పాటు తెలంగాణకు చెందిన హైదరాబాద్, ఆర్మూర్, సికింద్రాబాద్, గుజకుంట, ఎరుపాలెంలకు చెందిన విద్యార్థినులు కూడా ఆజాదికి శాట్ రూపకల్పనలో భాగం పంచుకున్నారు. మొత్తంమీద 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ ఫలితాలను అంతరిక్షంలోకి మన శాస్త్రవేత్తలు ఎగురవేస్తున్నారు.

## సంగ్రామంలో.. రైల్వేలదీ కీలకపాత్ర

>> ఉద్యమంతో దేశంలోని అనేక రైల్వేస్టేషన్ల పాత్ర కూడా కీలకంగా ఉందన్నారు. తూత్తుకుడి జిల్లాలోని వంచి మనియాచి జంక్షన్‌కు అత్యంతప్రాధాన్యత ఉందన్నారు. వంచినాథన్ అనే సమరయోధుడిపేరును ఈస్టేషన్‌కు పెట్టారన్నారు. దేశంలో ఇలాంటి రైల్వేస్టేషన్లు 75వరకూ ఉన్నాయని వాటన్నింటినీ సుందరీకరించి నాటి ప్రాముఖ్యతను వివరిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా భారత్‌లోని తేనెకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని, భారతీయ యువత తేనె ఉత్పత్తివైపు దృష్టిసారించాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయ తేనెరుచులకు ఎంతో ప్రాధాన్యం ఏర్పడిందన్నారు.

దేశంలో బొమ్మలతయారీ పెరుగుతున్నందున విదేశాలనుంచి బొమ్మల దిగుమతులు కూడా తగ్గాయన్నారు. అంతకుముందు మూడువేల కోట్లు విలువైన దిగుమతులు ఉండేవని, ఇపుడు 70శాతానికిపైగా తగ్గాయని అన్నారు. తిరిగి భారత్‌నుంచే సుమారు 2600 కోట్ల బొమ్మలు విదేశాలకు ఎగుమతులు అవుతున్నాయన్నారు.

అంతకుముందు కేవలం మూడు నాలగొందలకు మించి ఎగుమతులు లేవన్నారు. కరోనా మహమ్మారి కాలంలోకూడా బొమ్మల ఎగుమతులు గణనీయంగాజరిగినట్లు మోడీ గుర్తుచేసారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా భారతీయ ఉత్పత్తిదారులు ఈరంగంలో మంచి మార్పులు తెచ్చారన్నారు. దేశంలో ఇపుడు ప్రతిచోటా బొమ్మల తయారీ క్లస్టర్లు ఉన్నాయన్నారు. ప్రపంచస్థాయి బొమ్మల బ్రాండ్లతో కలిసి భారతీయ బొమ్మల తయారీదారులు పనిచేస్తున్నారని గుర్తుచేసారు.




ఆదివారం న్యూఢిల్లీలోని జూలాజికల్ పార్కులో మంచు పులులపై రూపొందించిన పుస్తకాన్ని విడుదల చేస్తున్న పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్

# ఆగని 'రియల్' దందా

>> నుంచి 40 లక్షల రూపాయల వరకు డబ్బులు చెల్లించారు. ఈ క్రమంలో సాహితీ ఇన్‌ఫ్రా కంపె నీ అమాయకుల నుంచి సుమారు 500 కోట్ల రూపాయలను దండుకుంది. ఏడాది వ్యవధిలో ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రకటించిన కంపెనీ నిర్వాహకులు మూడేళ్లు దా టుతున్నా నిర్మాణం పనులు మొదలు పెట్టక పోవడంతో బాధితులు ఈ సంస్థ గురించి ఆరాతీయగా సాహితీ ఇన్‌ఫ్రా కంపెనీ చెప్పినట్లుగా 23 ఎకరాల భూమి లేదని తే దలింది. ఈ కంపెనీకి వున్నది కేవలం తొమ్మిది ఎకరాల భూమి మాత్రమేనని తేలింది. ఇదే సమయంలో ఈ సంస్థ ప్రాజెక్టుకు ఇప్పటి వరకు హెచ్ఎండిఎ అనుమతి కూడా లభించలేదని బాధితుల పరిశీలనలో తేలింది. దీంతో బాధితులంతా తమ డబ్బులు తమకు తిరిగి ఇవ్వాలని కొంతకాలంగా సంస్థ నిర్వాహకులతో గొడవ పడు తున్నారు. ఈ క్రమంలో శనివారం నాడు ఈ కంపెనీ కార్యాలయం వున్న జూబ్లీహిల్స్ వద్ద బాధితులు ఆందోళనకు దిగడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఇదే సమయంలో కొందరు బాధితులు సిసిఎస్‌లోనూ ఫిర్యాదు చేశారు. మరోవైపు బాధితుల ఆందోళనతో కంపెనీ యాజమాన్యం దిగివచ్చి 13 శాతం వడ్డీతో బాధితులకు డబ్బులు ఇస్తామని చెప్పినా కేవలం 150 మందికి మాత్రమే అసలు డబ్బు ఇచ్చారని పోలీసులకు అందిన ఫిర్యాదులో వుంది. మరోవైపు మరో 500 మంది వరకు బాధితులకు కంపెనీ చెక్కులు ఇచ్చి సెటిల్మెంటు చేసినా ఆ చెక్కులన్నీ బౌన్స్ అయ్యాయని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా సాహితీ ఇన్‌ఫ్రా సంస్థ గోల్‌మాల్ వ్యవహారాలపై జూబ్లీహిల్స్ పోలీసులతో పాటు సిసిఎస్ పోలీసులు కూడా ఆరా తీస్తున్నారు.

**మొద్దు నిద్రలో రెరా..సహా ఇతర సర్కారీ విభాగాలు**

ఇదిలావుండగా సాహితీ ఇన్‌ఫ్రా వ్యవహారంలో రెరాతో పాటు పోలీసు, రిజిస్ట్రేషన్, రెవెన్యూ విభాగాలు ఘోరంగా విఫలమయ్యాయని చెప్పాలి. ఇందులో ముందుగా రెరా వైఫల్యం గురించి చెప్పుకుంటే రియల్ ఎస్టేట్ మోసాలను నివారించేందుకు 2018 జూన్‌లో ఏర్పాటయిన ఈ విభాగం ఇప్పటి వరకు ఒక్క సంస్థ గోల్‌మాల్‌ను కూ డా ఆపలేక పోవడం విశేషం. ఇలా ఎందుకు జరుగుతుందనే దానికి రెరా అధికారులే సమాధానం చెప్పాలి. ఇక రెవెన్యూ విభాగం గురించి చెప్పుకుంటే కేవలం తొమ్మిది ఎకరాల భూమి కలిగిన ఓ సంస్థ 23 ఎకరాలు వున్నట్లు బహిరంగంగా ప్రకటించినా దీనిపై సమాచారం సేకరించడంలో అధికారులు విఫలమయ్యారనడం కాదనలేని వాస్తవం. ఇక పోలీసు శాఖ గురించి చెప్పుకుంటే ఇటువంటి మోసాలను నివారించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పేరిట ఓ విభాగం వున్నా ఆ విభాగంలోని అధికా రులు కూడా అమాయకులు మోసపోవడాన్ని ఆపలేక పోయారు. రిజిస్ట్రేషన్ల శాఖ అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నా ఇందులో వున్న మతలబు ఏమిటనే దానిపై దృష్టి సారించి వుంటే మోసాన్ని ముందుగానే గుర్తించే వీలుండేదని నిపుణులు అంటున్నారు. ఇలా సర్కారీ విభాగాలన్నీ మొద్దు నిద్రలో వుండడంతో సాహితీ ఇన్‌ఫ్రా సం స్థ అమాయకులను 500 కోట్ల రూపాయల వరకు ముంచిందని నిపుణులు అంటున్నారు. ఇప్పుడు బాధితుల గోడును ఎవరు పట్టించుకుంటారని, వీరికి డబ్బులు వెన క్కు రావడం అంత సులభం కాదని వారంటున్నారు.

**కంపెనీపై కావాలనే దుష్ప్రచారం...సాహితీ ఇన్‌ఫ్రా**

ఇదిలావుండగా తమ కంపెనీపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని సాహితీ ఇన్‌ఫ్రా యాజమా న్యం ఆదివారం మీడియాకు వెల్లడించింది. తమ సంస్థ 1500 కోట్ల రూపాయలు సేకరించినట్లు, ఐపి పెట్టి పారిపోనున్నట్లు వార్తలు రావడం సరైంది కాదని ఆ సంస్థ పేర్కొంది. తమ సంస్థ ఎవరికీ అన్యాయం చేయబోదని, అమీన్‌పూర్ ప్రాజెక్టులో 65 లక్షల చదరకు అడుగుల నిర్మాణం చేయబోతోందని, ఇందులో కేవలం 15లక్షల చదరపు అడుగులు మాత్రమే అమ్మడం జరిగిందని సంస్థయాజమాన్యం వెల్లడించింది. మిగతా 50లక్షల చదరపు అడుగుల స్థలం సంస్థ దగ్గర వుందని ఆ ప్రకటనలో వెల్లడించింది. ఫ్లాట్లు వద్దను కున్న వారిలో చాలామందికి ఇప్పటికే డబ్బులు వెనక్కు ఇవ్వడం జరిగిందని, సుమారు 4500 కోట్ల రూపా యల విలువైన ప్రాజెక్టులు సాహితీ ఇన్‌ఫ్రా చేతిలో వున్నాయని ఆ ప్రకటనలో తెలిపింది. అమీన్‌పూర్‌తో పాటు అన్ని ప్రాజెక్టులను తమ సంస్థ కచ్చితంగా పూర్తి చేస్తుందని సాహితీ ఇన్‌ఫ్రా వెల్లడించింది.

## వారం - వర్జ్యం

**1-8-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
చవితి రా.2-20; పుబ్బ మ.2-38
వర్జ్యం రా.10-08 ల 11-48
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** పెట్టుబడులు లాభిస్తాయి. శుభ సమాచారం తెలుసుకుంటారు.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. సంయమనం పాటించండి. ధన యోగం.

**కన్య:** వ్యవసాయదారులకు సామాన్యం. హోల్ సేల్ వ్యాపారులకు బాగుంటుంది.

**తుల:** అకారణంగా మానసిక ఆందోళనకు లోనవుతారు. చర్చలు వాయిదా పడతాయి.

**వృశ్చికం:** సాహితీ చర్చల్లో పాల్గొం టారు. ముఖ్య నిర్ణయాలు అమలు.

**ధనుస్సు:** దేశాంతర ప్రయాణం చేస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహి స్తారు. స్థిరాస్తులు సమకూర్చుకుంటారు.

**కుంభం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. సంయమనం కోల్పోకండి.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వివా దాలకు జోలికి వెళ్లకపోవడం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## రాష్ట్రంలో తాజా కేసులు 705

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై31:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 705 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8, 19, 846పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్ప టివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 32, 834 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3, 65, 04, 299మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8, 10, 192మంది కోలుకోగా (98.82శాతం)ఆదివారం 531మంది కోలుకు న్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 5543కు చేరింది. ఆదివారం నమోదైన కేసుల్లో జీహెచ్ఎంసి పరిధిలో 355 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో10, భద్రాద్రి కొత్తగూడెంలో0, జగిత్యాలలో12, జనగామ్‌లో0, జయశంకర్ భూపాలపల్లిలో0, జోగులాంబ గద్వాలలో0, కామారెడ్డిలో2, కరీంనగర్‌లో42, ఖమ్మంలో21, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో3, మహబూబ్‌నగర్‌లో16, మహబూబాబాద్‌లో13, మంచిర్యాలలో9, మెద క్‌లో6, మేడ్చల్ మల్కాజిగిరిలో35, ములుగు లో2, నాగర్‌కర్నూలులో3, నల్గొండలో15, నారాయణ్‌పేటలో6, నిర్మల్‌లో1, నిజామాబా ద్‌లో10, పెద్దపల్లిలో10, రాజన్నసిరిసిల్ల లో29, రంగారెడ్డిలో48, సంగారెడ్డిలో9, సిద్దిపేటలో6, సూర్యపేటలో1, వికారాబాద్ లో7, వనపర్తిలో0, వరంగల్ రూరల్‌లో5, హన్మకొండలో29, యాదాద్రి భువనగిరిలో0 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## జాతీయ జెండా

>> కోరారు. భారతదేశం 75 యేళ్ల స్వాతంత్ర్యాన్ని పూర్తి చేసుకుంటోంది. ఈ చరిత్రాత్మక ఘట్టానికి మనందరం సాక్షులు కాబోతున్నాం అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ వర్గాల ప్రకారంరే హార్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 13,14, 15 తేదీల్లో దేశవ్యాప్తంగా సుమారు 20 కోట్ల నివాసాలపై జాతీయ జెండాను ఎగురవేయ నున్నట్లు అంచనా.

ఈ కార్యక్రమం కోసమని జాతీయ జెండాల తయారీకి సంబంధించిన కోడ్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం సడలించింది. పాలిస్టర్, కాటన్, ఉన్ని, సిల్క్, ఖాదీ వస్త్రాలన్నింటినీ జాతీయ జెండా తయారీకి వినియోగిం చవచ్చని పేర్కొంది. జెండా పరిమాణం పైగానీ, ఎగరవేసే సమయంపైగానీ ఉన్న ఆంక్షలను కొద్దిరోజుల పాటు సడలిస్తున్నట్లు ప్రకటించింది.



## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌తో భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య భేటీ

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** తమిళిసై సౌందరరాజన్‌ను భద్రాచలం శాసనసభ్యుడు పోదెం వీరయ్య గవర్నర్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఆదివారం రాజ్‌భవన్‌కు వెళ్లిన వీరయ్య పలు అంశాలపై వినతిపత్రం అందించారు. ఎటపాక కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామాలను తిరిగి భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లో కలపాలని దాని ఆవశ్యకతను కులంకషంగా వివరించినట్లు వీరయ్య తెలిపారు. ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకునివెళ్లి ఈ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని గవర్నర్ హామీఇచ్చినట్లు తెలిపారు. భద్రాచలం ప్రాంతం గోదావరి వరదల వల్ల నష్టపోయిన విషయాన్ని సైతం వివరించడంతో పాటు సహాయం చేయాలని కోరారు. భద్రాచలం పట్టణంలో గోదావరి కరకట్ట పునర్నిర్మాణం ఎత్తు పెంచడం, కొల్లుగుడం గుట్ట వరకు నిర్మించడం అంశాలపై వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతమైన భద్రాచలంలో నేటికి భద్రాచలం పట్టణంలో ఎన్నికలు లేకపోవడంతో పాలన కుంటుపడుతున్న విషయాన్ని తెలియజేస్తూ గ్రామపంచాయితీనా మున్సిపాలిటీల అనే అంశాన్ని నిర్ధారించి ఎన్నికలు నిర్వహించ వలసిందిగా వినతి పత్రం అందించినట్లు జరిగిందన్నారు. గవర్నర్‌ను కలిసిన వారిలో బుడగం శ్రీనివాస్, నక్కా వెంకన్న, సరెళ్ల నరేష్, బలుసు సతీష్, బానోతు రాము, ఆదిత్య పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు ప్రచారాస్త్రంగా డిజిటల్ మీడియా

### టిఎస్ఆర్టీసి జెఎసి డిమాండ్

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** రాజకీయ పార్టీలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు డిజిటల్ మీడియాను ప్రచారాస్త్రంగా వాడుకుంటున్నారు. తమ వ్యాపార, వాణిజ్య సం స్థల ప్రచారానికి మరింత విస్తృతంగా సేవలను పెంచుకునేందుకు డిజిటల్ మార్కెటింగ్ సంస్థలను ఆశ్రయిస్తున్నారు. ఇందుకు తమ వద్ద ప్రత్యేకంగా సిబ్బందిని, ఇతర డిజిటల్ మార్కెటింగ్ సంస్థలను ఆశ్రయిస్తున్నారు. దీంతో సోషల్ మీడియాకు మరింత డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు వ్యాపార, వాణిజ్య రంగాలలో డిజిటల్ సేవలను అందిస్తున్న శ్రీను టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పొలిటికల్ రంగంలో కూడా డిజిటల్ సేవలను ప్రారంభించాలని నిర్ణయించింది. ఈమేరకు త్వరలోనే తమ సేవలను ప్రారంభిస్తామని సంస్థ సీఈవో చిల్కా కావ్యశ్రీ శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. బ్రాండ్‌ను విస్తృతంగా ప్రచారం చేయడం, మార్కెట్ స్ట్రాటజీని క్లయింట్‌లకు తెలియజేయడం తమ సేవల ప్రత్యేకత అని చెప్పారు. వెబ్‌సైట్, యాప్ డెవలప్‌మెంట్ నిపుణులతో గ్రాఫిక్ డిజైన్ తదితర డిజిటల్ సేవలను అందించనున్నట్లు ఆమె తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విదేశీ సిగరెట్లు స్వాధీనం

**శంషాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు ఆదివారం 2.98 లక్షల విలువైన విదేశీ సిగరేట్లను స్వాధీనం చేసుకున్నారు. బెహ రాన్ దేశం నుండి వచ్చిన జిఎఫ్ 274 విమానంలో హైదరాబాద్ వచ్చినప్రయాణికుని తనిఖీ చేయగా అతని వద్ద 29వేల ఎనిమిది వందల నిషేధిత సిగరెట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన సిగరెట్ల విలువ అంతర్జాతీయ మార్కెట్లో 2.98లక్షలు ఉంటుందన్నారు. తదుపరి విచారణ నిమత్తం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.



పట్టుబడిన విదేశీ సిగరెట్లు

# గౌరవెల్లిని ముద్దాడిన కాళేశ్వరం గోదావరి జలాలు

- ఆడబిడ్డల కాళ్లు కడిగిన టిఆర్ఎస్ సర్కార్
- హుస్నాబాద్ చిరకాల వాంఛ నెరవేరింది
- శాసనసభ్యుడు వొడితెల సతీష్‌కుమార్

**హుస్నాబాద్ / అక్కన్నపేట, జూలై 31, ప్రభాతవార్త:** అనేక ఆటుపోట్లు, లాఠీ చార్జీలు, ధర్నా, రాస్తారోకోలు, వంటావార్పు తదితర పోరాటాలతో ఇంత కాలం అట్టుడికిన గౌరవెల్లి ప్రాజెక్టులోకి ఎట్టకేలకు నీరు చేరి జలకళతో కలకలలాడింది. ఆదివారం హుస్నాబాద్ శాసనసభ్యుడు వొడితెల సతీష్ కుమార్ ఎవరికి ప్రకటించకుండా భూ నిర్వాసితులకు ఎలాంటి సమాచారం లేకుండా హఠాత్తుగా గౌరవెల్లి ప్రాజెక్టు పంప్‌హౌస్‌కు చేరుకుని ట్రయల్‌రన్ నిర్వహించారు. గౌరవెల్లిని గోదావరి తల్లి ఆదివారం ముద్దాడటంతో దశాబ్దాల కల మెట్టప్రాంతం రైతాంగంలో తొలికిసలాడింది. రానున్న కాలంలో లక్ష ఆరువేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు శాసనసభ్యులు సతీష్‌కుమార్ వెల్లడించారు. ప్రాజెక్టులోగౌరవెనికి 365రోజులు నీటిని ఎత్తిపోయనున్నల్లు చెప్పారు. దేశంలోనే గౌరవెళ్ళి ప్రాజెక్టు అత్యంత ఎత్తుకు ఎక్కువ నీటిని పోసే సామర్థ్యం కలిగిందని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఇక్కడి ప్రజలకు ఇచ్చిన మాటకు అనుగుణంగా ప్రాజెక్టును పూర్తిచేసి ఇక్కడి ప్రజల కల నెరవేర్చాడన్నారు. నె రోజుల్లోపుగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కేసును పరిష్కరిస్తామని సతీష్‌కుమార్ చెప్పారు. గౌరవెళ్ళి ప్రాజెక్టులో మూడు బాహుబలి మోటార్లు బిగించడం జరిగిందని చెప్పారు. కాళేశ్వరంలోని లక్ష్మీపూర్ పంప్‌హౌజ్ కంటే కూడా ఎద్దదైన 126మీటరల్ల ఎత్తులోకి నీటిని పసింగ్ చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, రాష్ట్రమంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌రరావులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ విషయంలో ప్రతిపక్షాల కుట్ర విపరీతంగా ఉందని ఇక్కడి ప్రాంతవాసులకు నీటిని అందించకుండా ఎంతో కుట్ర చేశారని వారు ఎంత అడ్డుకున్నా ప్రభుత్వం భయపడి ఊరుకోదని స్పష్టం చేశారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి కింద 98శాతం నిర్వాసితులకు పరిహారం అందించడం జరిగిందని చెబుతూ కేవలం 84 ఎకరాలభూ సేకరణ మాత్రమే మిగిలి ఉందని సతీష్‌కుమార్ చెప్పారు. రైతాంగాన్ని తప్పుదారి పట్టించే కుట్రలు చేయవద్దని రాజకీయ పక్షాలకు సతీష్‌కుమార్ సూచించారు. వారి పబ్బం గడుపుకునేందుకు ఈ కుట్రలు చేస్తున్నారని సతీష్‌కుమార్ మండిపడ్డారు.

### హుస్నాబాద్‌లో ట్రయల్‌రన్ విజయయాత్ర సంబరాలు

గౌరవెళ్ళి ప్రాజెక్టు ట్రయల్‌రన్ ఆదివారం చేయడంతో హుస్నాబాద్ పట్టణంలో సంబరాలు మిన్నంటాయి. పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.



ట్రయల్‌రన్‌ను ప్రారంభిస్తున్న హుస్నాబాద్ శాసనసభ్యుడు వొడితెల సతీష్‌కుమార్

### యంత్రాల కోసం నిర్వాసితులను కడతేరుస్తారా?

యంత్రాల పనితీరును తెలుసుకోడానికి వారు ఇచ్చిన సమయంలో దాని పనితీరుపై తేల్చుకోడానికి ట్రయల్‌రన్ నిర్వహించి ఎన్నో పోరాలు దీక్షలు చేసి పరిహారం కోసం అల్లాడుతున్న నిర్వాసిత రైతాంగాన్ని కడతేరుస్తారా అంటూ ఈనాటి ట్రయల్‌రన్‌పై నిర్వాసితరైతు గుడాటిపల్లి సర్పంచ్ బద్దం రాజారెడ్డి నిరసన వ్యక్తం చేసారు. ఇది ప్రభుత్వానికి సబబుగా ఉందేమో కానీ ఏ ఒక్క రైతుకు అనుగణంగా లేదని వాపోయారు. ఈ ట్రయల్‌రన్ సమాచారం మాకు కనీసం చెప్పకుండా రహస్యంగా కానిచ్చేసారని ఆయన చెప్పారు.

## ట్రైనీ ట్రాఫిక్ సూపర్‌వైజర్, మెకానికల్ సూపర్‌వైజర్ నియామకాలు రెగ్యులర్ బేసిస్‌లో చేపట్టాలి

### టిఎస్ఆర్టీసి జెఎసి డిమాండ్

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ పోస్టులలో రెగ్యులేషన్‌కు విరుద్ధంగా టెక్నికల్ అభ్యర్థుల నియామకంపై పున:పరిశీలన చేయాలని టీఎస్ ఆర్టీసి జెఎసి డిమాండ్ చేసింది. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్, డిప్లొమా అర్హత కలిగిన వారిని సూపర్‌వైజర్ ట్రైనీ, మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ పోస్టులలో నియామకానికి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని అందుకు జూన్ 15 చివరి తేదీగా యాజమాన్యం నిర్ణయించిందనీ, ఈ నియామకం కూడా 3 సంవత్సరాల కాల వ్యవధి అని, రెగ్యులర్ నియామకం కాదని చెప్పడం దురదృష్టకరమని పేర్కొంది. ఈమేరకు టీఎస్ ఆర్టీసీ జేఏసీ పక్షాన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జెఎసి చైర్మన్ కె.రాజిరెడ్డి మాట్లాడుతూ టీఎస్ ఆర్టీసి ఎంప్లాయిస్ రెగ్యులేషన్‌లో ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ వెకెన్సీలలో డిఆర్, పిఆర్ కోటాలో నియమించాలని ఉన్నదని పేర్కొన్నారు. అలాగే, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టుకు నాన్ టెక్నికల్ గ్రాడ్యుయేషన్ అర్హతగా ఉందనీ, అప్రెంటిషిప్ పూర్తయిన తరువాత రెగ్యులర్ టైమ్ స్కేల్‌లో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియామకం చేస్తారనీ, అయితే దాని రెగ్యులేషన్‌కు విరుద్ధంగా టెక్నికల్ గ్రాడ్యుయేట్‌ని 3 సంవత్సరాల కోసం ఈ పోస్టులో నియమిస్తామనడం రెగ్యు లేషన్‌ను అతిక్రమించడమేనని స్పష్టం చే శారు. యూనియన్లను సంప్రదించకుండా రెగ్యులేషన్‌లో ఎమెండ్‌మెంట్ జరపకుండా ఇలాంటి పాలసీ నిర్ణయాలు యాజమాన్యం చేయడం నిరుద్యోగులకు అశనిపాతమని చెప్పారు. అందువల్ల ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ, మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ నియామకాలు రెగ్యులర్ బేసిస్‌లో రిక్రూట్‌మెంట్ చేయపట్టాలనీ, ట్రాఫిక్ సూపర్‌వైజర్, ట్రైనీ వెకెన్సీలలో డైరక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులలో నాన్ టెక్నికల్ గ్రాడ్యుయేట్లకు కూడా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా రాజిరెడ్డి డిమాండ్ చేశారు.

## రేపు యాదగిరిగుట్టలో బిజెపి బహిరంగ సభ

- అనంతరం ప్రజాసంగ్రామ యాత్ర
- తొలిరోజు 13 కిలోమీటర్ల పాదయాత్ర
- పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ చేపడుతున్న ప్రజా సంగ్రామ యాత్ర ఆగస్టు 2వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి తెలిపారు. యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. యాదగిరి గుట్టలో సభ అనంతరం బండి సంజయ్ పాదయాత్ర ప్రారంభిస్తారని, మొదటి రోజు 13 కిలోమీటర్లు నడుస్తారన్నారు. మూడోవిడత పాదయాత్రకు కేంద్ర మంత్రులు హాజరు అవుతున్నారన్నారు.

కాగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాల మేరకు ప్రజా సంగ్రామ యాత్ర సహ ప్రముఖ్‌గా జిట్టా బాలకృష్ణారెడ్డిని నియమించినట్లు గంగిడి మనోహర్‌రెడ్డి తెలిపారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు మూడో విడత ప్రజా సంగ్రామ యాత్రకు సంబంధించిన ఆడియోను విడుదల చేశారు. అనంతరం మల్కాజిగిరికి చెందిన టిఆర్ఎస్ నాయకులు, మహిళలు, బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి బండి సంజయ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## గురుకులాల్లో బ్యాక్‌లాగ్ ఖాళీలకు 41,756 మంది విద్యార్థులు

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** తెలంగాణలోని సాంఘిక, గిరిజన సంక్షేమ రెసెడిన్షియల్ విద్యా సంస్థల సొసైటీ పరిధిలో 6, 7, 8, 9 తరగతుల్లోని బ్యాక్ లాక్ ఖాళీలకు సంబంధించిన ప్రవేశ పరీక్ష (బిఎల్‌వి సెట్-2022) కు 40,756 మంది హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కేంద్రాల్లో మొత్తం నమోదు చేసుకున్న అభ్యర్థుల్లో 81 శాతం మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఈ సందర్భంగా గురుకుల విద్యాలయాల సంస్థ కార్యాదర్శి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావడం సాంఘిక, గిరిజన గురుకుల విద్యా సంస్థల్లో అడ్మిషన్ల డిమాండ్‌ను, అందిస్తున్న విద్య నాణ్యతను గురించి స్పష్టంగా తెలియచేస్తోందన్నారు.

## పేద విద్యార్థులకు బుక్కెడు అన్నం పెట్టడం కూడా బరువేనా?

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** అయ్యా కెసిఆర్ గారు.. కనీసం మా పేద విద్యా ర్థులకు బుక్కెడు అన్నం పెట్టడం కూడా మీకు బరువేనా? అంటూ వైఎస్సార్‌టిపిపార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. చదువుల కోసం పంపిస్తే వాళ్లకు విషపు కూడు పెట్టి చంపేస్తున్న కదా కెసిఆర్ అన్నారు. ఉస్మానియా హాస్టల్ నుంచి ఊర్లో ఉన్న గురు కుల హాస్టళ్ల వరకు ఎక్కడా చూసినా పురుగులు అన్నం, ముక్కపట్టిన బియ్యం అన్నారు. కూరల్లో వానపాములు, బొద్దింకలు, ఎలుకలు...మొన్న బాసర ఐటిలో వంద మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్, నిన్న మహబూబాద్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 36 మంది విద్యార్థులకు అస్వస్థత, ఈ రోజు సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో 22 మంది ఫుడ్ ఫాయిజన్, సర్కార్ భోజనం తిని ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోయినా దొర కండ్లు తెరవలేదన్నారు.

## రుద్రారంలోని జూనియర్ కాలేజీలో ఫుడ్‌పాయిజన్

### అస్వస్థతకు గురైన విద్యార్థినులు.. ముగ్గురి పరిస్థితి విషమం

**పటాన్‌చెరు, జూలై 31, ప్రభాతవార్త:** పటాన్‌చెరు మండలం రుద్రారంలోని ఓ జూనియర్ కళాశాల బాలిక క్యాంపస్‌లో ఇంటర్ విద్యార్థినులు ఫుడ్ పాయిజన్ వల్ల తీవ్రఅస్వస్థతకు గురైన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. శనివారంరాత్రి విద్యార్థినులకు మిల్ మేకర్ కర్రీ వడ్డించడంతో చాలామంది ఆ కర్రీ బాగోలేదని నిరసన తెలిపినట్లు సమాచారం, ఇప్పటికిప్పుడు మరో మెనూ రెడీ చేయలేమని, ఇదే తినాలని యాజమాన్యం మొండి వైఖరి అవలంబించడంతో చాలామంది విద్యార్థినులు అదే కర్రీని తిని తీవ్రఅస్వస్థతకు గురయ్యారు. అప్రమత్తమైన యజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా కళాశాలలోనే వారికి చికిత్స అందించింది. అయితే వారిలో ముగ్గురు విద్యార్థినుల పరిస్థితి తీవ్రంగా ఉన్నా వారికి ఆస్పత్రికి తరలించలేదు. దాంతో ఆయా విద్యార్థినుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జరిగిన సంఘటనపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేస్తున్నారు.

# పేదల పక్షపాతి రావిశాస్త్రి

### రాచకొండ విశ్వనాథశాస్త్రి శత జయంతి వేడుకల్లో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ

**విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త :** విశాఖ ప్రజలకు సముద్రమంత విశాల భావాలుంటాయని, చాలా సుసంపన్నమైన కవితా మూర్తులను కన్నది విశాఖ అని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ కొనియాడారు. ఆదివారం జిల్లాపరిషత్ జంక్షన్ సమీపంలో వున్న అంకోసాలో జరిగిన రాచకొండ విశ్వనాధ శాస్త్రి శత జయంతి వేడుకల్లో ఆయన ప్రసంగించారు. ప్రశాంతమైన విశాఖలో నివాసం వుండాలని ఎక్కడెక్కడ నుంచి ప్రజలు వచ్చి ఇక్కడ స్థిరపడుతుంటారన్నారు. రావిశాస్త్రి రచలనకు ప్రభావితమై, నేను జీవన శైలి నేర్చుకున్నానన్నారు. రావిశాస్త్రి పేదల పక్షాన నిలిచిన న్యాయవాది అని వివరించారు. తెలుగువాడు కావడం వల్లే రావిశాస్త్రికి ప్రపంచ స్థాయి గుర్తింపు రాలేదన్న బాధ వుందన్నారు. నా ఉద్యోగం గొప్పది కావచ్చు, కానీ రావిశాస్త్రి కంటే తక్కువేనని వివరించారు. విశాఖలో కొన్ని ప్రధాన ప్రాంతాల్లో రావిశాస్త్రి సూత్రాలు ఏర్పాటు అవసరమన్నారు. ఉత్తరాంధ్ర మాండలికంలో రావిశాస్త్రి రచనలు ఈ ప్రాంతం విశిష్టత పెంచిందన్నారు. మంచి, చెడు, మోసకారితనం, పీడితతనం రావిశాస్త్రి రచనల్లో కనిపించిందని వివరించారు. లోకంలో పాపం పుణ్యాలు లేవు, వ్యాపారం మాత్రమే అని రావిశాస్త్రి చెప్పిన మాటల్లో ఇప్పటికీ నిజం వుందన్నారు. ఒక సాహితీ వేత్తగా కాదు.. సాహిత్యాన్ని అభిమానించే వ్యక్తిగా విశాఖ వచ్చానన్నారు. వచ్చే దారిలో తన ఫ్లెక్సీ హోర్డింగ్‌లు పెట్టడం చూసి బాధ అనిపించిందని, ఆ స్థానంలో రావిశాస్త్రి కవితలో వారి ఫోటోలు పెట్టి వుంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో గిరీశంలు పెరిగిపోయారని రావిశాస్త్రి వారి కవితల్లోనే చెప్పారన్నారు.

తెలుగు భాషను కాపాడుకోవాలంటే మాండలికలను కాపాడుకోవాలన్నారు. రావిశాస్త్రి రచనల్లో వస్తువులు సమాజంలో ప్రజలు ఇబ్బందులు, న్యాయవ్యవస్థ కోసం చక్కగా రావిశా స్త్రి కవితలో చెప్పారన్నారు. రత్తలు రాంబాబు కోసం ఎదురుచూసే వాళ్ళమని, వారం వారం వచ్చే ఆ సంపుటి కోసం ఎదురుచూశామన్నారు. విశ్వవిద్యాలయం ఒక సామాజిక ప్రయోగశాల అని వివరించారు. విశ్వవిద్యాలయం నేర్చుకున్నదే ఎన్ని అటుపోటులొచ్చినా ఎదురు నిలిచేలా చేసిందన్నారు. న్యాయ వ్యవస్త కోసం ఆరు సారా కథలను చదివితే అర్థం చేసుకోవచ్చునని, అందుకే ఆరు సారా కథల పుస్తకాలు అచ్చు వేసి ఇచ్చానన్నారు. రావిశాస్త్రి పార్లమెంట్ కోసం, శాసన సభ కోసం కథలో చక్కగా చెప్పారన్నారు. మన రాజ్యాంగం కోసం అందరికీ అర్థమయ్యేలా తన కథల్లో, రచనల్లో చెప్పారన్నారు. సమాజంలో వ్యవస్థలపై ప్రజలకు నమ్మకంపోతే ఎమవుతుందో రచనలో తెలిపారన్నారు. సరిగ్గా రాయని చట్టాలు, అమలు కానీ చట్టాలు కోసం చెప్పారన్నారు. ఈ మధ్యనే 124(ఏ) చట్టాన్ని కూడా రద్దు చేశామన్నారు. దశాబ్దాల క్రితం ఒక రావి గౌతముదుని ప్రభావితం చేసిందని, ఈ శాతాబ్దంలో ఒక రావి సమాజాన్ని ప్రభావితం చేసిందన్నారు. రావిశాస్త్రి రచనలను ఇంగ్లీషులో తర్జుమా చేయాలనే కోరిక వుందన్నారు. ఎవరైనా ముందుకు వస్తే, తాను ఆ పనిచేయాలని అనుకుంటున్నట్టు వెల్లడించారు.

విశాఖపై ఉన్న ప్రేమను యారాడ కొండపై రచన చేసి రావి శాస్త్రి ఆ ప్రేమను చాటుకున్నారన్నారు. తాను పదవీవిరమణ చేశాక రావిశాస్త్రి, శ్రీశ్రీ వారి సాహిత్య కార్యక్రమాలు చేస్తానన్నారు. భాష లేనిదే బ్రతుకులేదు, కనుక తెలుగు భాషను కాపాడండి, తెలుగులో మాట్లాడండి అని, పిల్లలకు తెలుగు పుస్తకాలు ఇచ్చి చదివించాని అని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ రమణ సూచించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జిలు ఎవి శేషసాయి, దుర్గా ప్రసాద్, మానవేంద్ర నాదరాయ్, హైకోర్టు రిజిస్ట్రార్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఈత కోసం వెళ్లి కాళేశ్వరం ప్రాజెక్టు కాలువలో నీటమునిగి ఇద్దరు విద్యార్థులు మృతి

**నర్సాపూర్, జూలై 31, ప్రభాతవార్త:** స్నేహితులతో కలిసి ఈత కోసం వెళ్లి ఇద్దరు విద్యార్థులు కాళేశ్వర ప్రాజెక్టు కాలువలో నీటమునిగి మృతిచెందిన సంఘటన ఆదివారం మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని తుజాల్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అర్జున్‌తాండలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఎస్ఐ గంగరాజు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా... అర్జున్‌తాండ కు చెందిన కొర్ర రాకేష్ (17) సంవత్సరాలు, హాలవత్ కిషన్ (16) సంవత్సరాలు గల విద్యార్థులు సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని ప్రభుత్వ ఐటిఐలో చుదువుతున్నారు. అయితే ఆదివారం సెలవుదినం కావడంతో అదే తాండకు చెందిన స్నేహితులు విష్ణు, ప్రభాస్, ప్రకాష్, సురేష్, సాయికుమార్‌లతో కలిసి తాండ సమీపంలోని కాలేశ్వరం ప్రాజెక్టు కాలువలో ఈత కోసం వెళ్లారు. ముందుగా కొర్ర రాకేష్, హాలవత్ కిషన్ అనే విద్యార్థులు కాలువలో స్నానం చేసేందుకు దిగాడు. ఒక్కసారిగా నీట మునిగి చాలాసేపు కావస్తున్న బయటకు రాకపోవడంతో ఆందోళన చెందిన తోటి స్నేహితులు ఈ విషయమై తాండవాసులకు తెలిపారు. తాండవాసులకు పెద్ద సంఖ్యలో కాలేశ్వరం ప్రాజెక్టు కాలువ వద్దకు వెళ్లి నీటిలో నుండి మృతదేహాలను బయటకు తీశారు. మృతి దేహాలను పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

## ఎస్వీబిసి ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జులై 31 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న అనేక ట్రస్టులలో ఎస్వీబిసి ట్రస్ట్ ప్రధానం, సాక్షాత్తు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ఆలయంలో వైఖానస ఆగమోక్తంగా జరిపించే నిత్యకైంకర్యాలు, నిత్య సేవలు, దేశంలోని ఇతర ఆలయాల్లో చేపట్టే ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేస్తున్న ఎస్వీబిసి మరింత ప్రతిష్టాత్మకంగా నడిపేందుకు దాతలు విరాళాలందిస్తున్నారు. ఆదివారం ఉదయం మహారాష్ట్ర ఔరంగాబాద్‌కు చెందిన సురేష్‌అజ్మీర్, సాగర్ అజ్మీర్ కలసి 10లక్షలు రూపాయలు విరాళాల చెక్కును అందజేశారు.

# బిజెపి, టిఆర్ఎస్‌లు రెండు తోడుదొంగలు

- ఉద్యోగకల్పనపై ఏమైనా శ్రద్ధ తీసుకున్నారా?
- ఐటిఐఆర్‌ను తిరస్కరించిందని చెప్పడం దురదృష్టకరం
- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఢిల్లీలో ఉండి కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రులను కలిసి వరద సహాయాన్ని, ఇతర అంశాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రధాని మోడి దృష్టికి తీసుకుని వెళ్లారని భావించాను కానీ అలా చేయలేదని, ఇది దురదృష్టకరం అని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. ఆదివారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం ఐటిఐఆర్‌ను తిరస్కరించిందని ఎనిమిది సంవత్సరాల తరువాత ప్రకటించడం దురదృష్టకరం అన్నారు. బిజెపి, టిఆర్ఎస్‌లు రెండు తోడుదొంగలన్నారు. ఉద్యోగ కల్పన విషయంలో ఏమైనా శ్రద్ధ తీసుకున్నారా? అంటే లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మామీలు ఏమైనా ఆచరణలోకి విధానాలు, ప్రణాళికలు ఏమైనా తీసుకుని వచ్చారా? నిధులు ఏమైనా కేటాయించారా? అంటూ ప్రశ్నించారు. మోడి రెండు కోట్ల ఉద్యోగాలు అంటే సిఎం కెసిఆర్ నిరుద్యోగులకు ఎన్నో ఆశలు కల్పించారన్నారు. ఎనిమిది సంవత్సరాల తరువాత కేంద్ర ప్రభుత్వాన్ని బూచిగా చూపించి ఐటిఐఆర్‌ను రద్దు అని చెప్తున్నారన్నారు. ఐటిఐ ఆర్ పూర్తివివరాలను మంత్రులకుగానీ, ప్రభుత్వానికిగానీ తెలుసా? అన్నారు. మొదటి దశలో రూ.2100కోట్లు ఎక్స్‌టర్నల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మరో 20 సంవత్సరాల తరువాత ఇంటర్‌నల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి రూ.13000కోట్లు అన్నారు. 25 సంవత్సరాలలోపు 202 చదరపు కిలోమీటర్ల లోపల దాదాపు 50వేల ఎకరాలలో దేశంలో మొదటి సారిగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక కావాలని మొదటి ప్రాజెక్టుని కేంద్ర ప్రభుత్వం చేత ఒప్పించి ప్రారంభిస్తే మీరు నీరుకార్చారన్నారు. కేంద్రం డబ్బులు ఇవ్వలేదని ఉద్యోగ కల్పనా మానేస్తారా అన్నారు.



70 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు 25 సంవత్సరాలలో చేపట్టిన ప్రాజెక్టును నీరు కార్చారన్నారు. 15వేల కోట్లను ఎనిమిది సంవత్సరాలలలో రెండు వేల కోట్ల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినా పూర్తిచేసేది కదా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏమైనా జాతీయ హోదా ఇచ్చిందా? కేంద్ర ప్రభుత్వం ఏమైనా నిధులు ఇచ్చిందా అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం వల్ల ఒక్క చుక్కనీరు రాదు, పాలమూరు రంగారెడ్డికి రూ.45వేల కోట్లు బూడిదలో పోశారన్నారు.

యాదాద్రి పవర్ ప్లాంట్‌ను ఆదరాబారగా పెట్టారని, ప్లాంట్‌కి ఏమైనా ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. ప్రపంచంలోనే మొదటిసారిగా యానిమేషన్ గేమింగ్‌కు రూ.450కోట్లతో పునాది వేస్తే అదీ కూడ అంతేనన్నారు. ప్రగతి భవన్, సచివాలయానికి కేంద్రం ప్రభుత్వం గానీ, పార్టీ వాళ్లుగానీ చంద్రాలు వేశారా? అంటూ ప్రశ్నించారు. ఎనిమిది సంవత్సరాలలో మోడి మీడియా సమావేశం పెట్టారా అన్నారు. త్వరలోనే ప్రజలు మోడికి, కెసిఆర్‌కి బుద్ధిచెప్తారన్నారు.

వార్త

గతం చూసి గర్వించడం తప్పు, ప్రస్తుతాన్ని అధ్యయనం చేయడం అవసరం.
-కుందుర్తి

# సుస్థిర ప్రభుత్వంకోసం సవాళ్లతో సవారీ

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత గడచిన 70ఏళ్లలో ఎన్నడూలేని సంక్షోభం ఎదుర్కొంటున్న శ్రీలంక ఆ పరిస్థితుల నుంచి బైటపడేందుకు సతమతమవుతున్నది. అంతర్జాతీయంగా ఆర్థిక సహకారం అందకపోవడం, ప్రపంచ బ్యాంకు,ఐఎంఎఫ్ వంటి సంస్థల బెయిలౌట్ ప్యాకేజిపై స్పష్టత లేకపోవడం వంటి అంశాలు దేశంలోని ఆర్థిక అస్థిరతను మరింత పెంచుతున్నాయి. దిగుమతులపైనే ఆధారపడిన దేశం కావడంతో చెల్లింపులకు విదేశీ కరెన్సీ ఖజానా పూర్తిగా అడుగంటిపోవడం వల్లనే ఇపుడు నిత్యావసరాల కోసం సైతం ద్వీపకల్ప దేశంలో కొట్టుకునే సంఘటనలు తలెత్తుతున్నాయి. రెండునెలలుగా సుదీర్ఘ నిరసనల మధ్య ఎట్టకేలకు కొత్త అధ్యక్షుడుగా మాజీ ప్రధాని సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి రణిల్ విక్రమ్ సింఘేను అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఇపుడు దేశంలో అస్థిరతను రూపుమాపి అన్ని వర్గాలకు సంబంధించిన ప్రభుత్వం కొనసాగించడమే శ్రీలంక అధ్యక్షుడి గురుతర బాధ్యతగా ఉంది. ఆదిశగా ఆయన చర్యలు చేపట్టినా నిరసనలు మాత్రం ఎక్కడా తగ్గడంలేదు. అన్నిపార్టీలతో కలిపిన జాతీయ ప్రభుత్వం ఏర్పాటుచేస్తే పరిస్థితులు కొంత సద్దుమణగడంతోపాటు రాజకీయాలు తగ్గి దేశ ఆర్థిక సుస్థిరతను చక్కదిద్దేందుకు ఆస్కారం కలుగుతుందన్నది ఆయన భావన. ఇందులోభాగంగానే అన్ని విపక్ష పార్టీలతోనూ ఆయన సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అవుతున్నారు. తాత్కాలిక కేబినెట్‌లో వివిధ పార్టీలకు చెందిన సభ్యులతో మొత్తం 30మందివరకూ ఏర్పాటు చేయాల్సి ఉంది. దివాలా పరిస్థితుల నుంచి గట్టెక్కాలంటే ముందుసుస్థిర ప్రభుత్వం ఏర్పాటయిందన్న సంకేతాలు అంతర్జాతీయ సమాజానికి వెళ్లాలి. ఇపుడు రణిల్ విక్రమ్‌సింఘే ఆ దిశగానే అడుగులు వేస్తున్నారు. వారం రోజుల్లోపు చర్చలన్నింటినీ పూర్తిచేసి అఖిలపక్ష ప్రభుత్వం ఏర్పాటుచేయాలన్న ఏకైక లక్ష్యంతో విక్రమ్‌సింఘే ఉన్నారు. ఆయన లక్ష్యానికి ఇప్పటికీ కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నాయి. శ్రీలంక పార్లమెంటులో మెజార్టీ సభ్యులు ఇపుడు రాజపక్ష పార్టీకి సంబంధించినవారే. అయినప్పటికీ విక్రమ్‌సింఘే వెనకడుగు వేయకుండా రాజ్యాంగసంస్కరణలతోపాటు కొత్త ప్రభుత్వం ఏర్పాటుదిశగా వెళుతున్నారు. గత అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేనకు చెందిన శ్రీలంక ఫ్రీడమ్‌పార్టీతోను, ప్రధాన విపక్షం సమాగి జన బలవేగయ(ఎస్‌జెబి)తోను జరిపిన చర్చలు కొంతవరకూ ఫలించాయి. అయితే ప్రభుత్వంలో చేరేందుకు ఎస్‌జెబి సంసిద్ధంగా లేదు. అయితే ఆపార్టీకి చెందిన కొందరు ఎంపిలు మాత్రం దేశ శ్రేయస్సుకోసం సిద్ధాంతాలు వేరయినా ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతివ్వాల్సిందేనని పట్టుబడుతున్నారు. ఇక మరోపార్టీ నేషనల్‌ఫ్రీడమ్‌ఫ్రంట్ పూర్తిగా రణిల్‌కు మద్దతిస్తామని ప్రకటించారు. ప్రస్తుత స్థితిలో నెలకొంటున్న అరాచక తరహా సమస్యలనుంచి బైటపడాలంటే అఖిలపక్ష జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకావాల్సిందేనని ఎస్‌ఎల్ఎఫ్‌పి పార్టీ డిమాండ్ చేసింది. వాస్తవానికి అధ్యక్ష ఎన్నికల్లో ఎస్‌ఎల్ఎఫ్‌పి దుల్లాస్ అలహప్పెరుమకు మద్దతిచ్చినా అధ్యక్షుడుగా రణిల్ ఎన్నిక కావడంతో దేశ ఆర్థిక సర్వతోముఖాభివృద్ధికోసం జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతివ్వక తప్పదన్న భావనలోనే ఉంది. ముందు దేశప్రజల్లో ప్రజాస్వామ్యంపై విశ్వాసాన్ని పెంపొందించాల్సి ఉంది. ఇందుకు ఇపుడున్న సామాజిక రాజకీయ పరిస్థితులను చక్కదిద్ది అన్ని పార్టీలను ఏకతాటిపైకితెచ్చి అన్ని పార్టీల ప్రతినిధులతోకూడిన ప్రభుత్వం ఏర్పాటుకావాల్సిన అవసరం ఎంతోఉంది. ఇప్పటికే శ్రీలంక పొదుజనపెరమున ఎస్‌ఎల్‌పిపి పార్టీకి సంఖ్యాపరంగా మెజార్టీ ఉన్నా కొత్త ప్రభుత్వం ఏర్పాటులో ఆపార్టీకి సైతం ప్రాతినిధ్యం ఉంటుంది. అయితే ఎంపిల నిష్పత్తి ఆధారంగా ప్రభుత్వం ఏర్పాటవుతుందా లేక కేబినెట్ కూర్పు, జాతీయ ప్రభుత్వంలో పార్టీల ప్రాతినిధ్యంపై ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. ఆదిశగానే ఇపుడు రణిల్ విక్రమ్‌సింఘేముందుకువెళుతున్నారు. మొత్తం 30 మందితో కూడిన కేబినెట్ ఏర్పాటు కావాలంటే ముందు అన్ని పార్టీల సంసిద్ధత ముఖ్యం అవుతున్నందున ఆ దిశగా సఫలీకృతులు కావడానికి రణిల్ సవాళ్లతో ఎదురీదక తప్ప దంలేదని స్పష్టం అవుతోంది. 50 బిలియన్ డాలర్ల విదేశీ రుణచెల్లింపులు పూర్తికావాలంటే మరో రెండు దశాబ్దాలైనా పడుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ చక్కబడాలన్నా కనీసం రెండు ప్రభుత్వాల కాలం పడుతుందన్నది నిర్వివాదాంశం. ఈలోపు అంతర్జాతీయ సంస్థలనుంచి బెయిలౌట్ ప్యాకేజి అందుకోవాలన్నా ముందు దేశంలో అన్నిపార్టీలతో కలిపిన సుస్థిర ప్రభుత్వం ఏర్పాటైందన్న భావన అగ్రరాజ్యాలకు ఏర్పడాలి.అలాగే అంతర్జాతీయ ఆర్థిక సంస్థలకుసైతం ఏర్పడాలి. ఇపుడు రణిల్ విక్రమ్ సింఘే అన్నిపార్టీల ప్రతినిధులతో ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగితే ఆసంకేతాలు ఖచ్చితంగా వెళతాయని చెప్పవచ్చు. ఈ లక్ష్యసాధనలో ఎంత సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉన్ననేతఅయినా రణిల్ విక్రమ్‌సింఘే సవాళ్లతో ఎదురీదుతున్నారు.సుస్థిర అఖిలపక్ష ప్రభుత్వం ఏర్పడితే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించుకునే సత్తా విక్రమ్‌సింఘే భవిష్యత్తులో చూపించగలరనే నమ్మకం ఆదేశ ప్రజల్లో ముందు ఏర్పడాలి. అన్నిపార్టీల నాయకుల నుంచి ఏకాభిప్రాయం సాధించాలి. ఆర్థికసుస్థిరత ఏకైక అజెండాగా ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతోఉంది. దేశ ప్రజలకు నిత్యావసరాలైన ఇంధనం ఇతర అన్ని వనరులను అందుబాటులోకి తీసుకురావాలి. అంతర్జాతీయ సంస్థల నుంచి బెయిలౌట్ ప్యాకేజిలు సాధించుకోగలిగిననాడే శ్రీలంక ఆర్థిక పరిస్థితులు చక్కబడగలవని నిస్సందేహంగా చెప్పగలం.

నిన్నటి తప్పుల గురించి కానీ, రేపు రాబోయే కష్టం గురించి కానీ దిగులుపడడమే అతి గొప్ప కాలహరణ.



మహాత్మాగాంధీ

నువ్వీకార్యం సాధించలేవు అని అందరూ అన్న పనిని నిర్వహించడమే మనిషి జీవితంలో గొప్ప ఆనందం.



వాల్టర్ బగెహాట్

## ప్రజావాక్కు



### ఎవరిని నిందించాలి!

రాష్ట్ర విభజనతో ఎంతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయడానికి కేంద్ర మంత్రిగా వెంకయ్యనాయుడు గారు ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం వారు రాష్ట్రంలో అమలు జరుగుతున్న అనేక కేంద్ర ప్రాజెక్టుల వేగవంతానికి ఆయా శాఖల మంత్రులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయితే కేంద్ర నిధులతో అమలు అయ్యే ప్రాజెక్టులకు రాష్ట్రం తన వాటా సొమ్ము చెల్లించకపోవడంతో పలు ప్రాజెక్టులు పురుడు పోసుకోవడం లేదు. భూసేకరణ,డిపిఆర్ నివేదికలు అందచేయకపోవడం కూడా కారణాలుగా చెబుతున్నారు. మరోవైపు రాష్ట్రరాజధాని అమరావతిలో నెలకొల్పవలసిన అనేక కేంద్ర సంస్థ కార్యాలయాలకు భూకేటాయింపులు జరిగినా మూడు సంవత్సరాలుగా ఎటువంటి నిర్మాణాలు జరగడం లేదు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారు వీటిపై కూడా దృష్టిసారించి పనులు మొదలయ్యేలా చొరవ తీసుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బిజెపి ఆత్మవిమర్శ చేసుకోవాలి!

బిజెపి ఆలోచన అభివృద్ధి మాత్రమే అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వీర్రాజుగారు అంటున్నా, వారు ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరించారు.బిజెపిపై అమరావతి రైతుల ఆగ్రహానికి ఇదే కారణం. మూడు రాజధానుల ప్రతిపాదన అసంబద్ధ, ఆచరణ సాధ్యంకానిది. ఆపైన ప్రజల మీద మోయలేని భారం పడుతుంది. ఈ విషయం తెలిసి రాష్ట్రాన్ని విడగొట్టిన కేంద్ర పెద్దలు తమకు బాధ్యత లేనట్లు వ్యవహరించారు. అలాగే ప్రత్యేక హోదాతో సహా అనేక విభజన హామీల అమలు విషయంలో బిజెపి సవతి తల్లిపాత్ర పోషించిందనే చెప్పాలి. కల్లబొల్లి మాటలతో ప్రజలను ఎల్లకాలం మభ్యపెట్టలేమని అన్ని రాజకీయ పార్టీల నేతలు గ్రహించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రోడ్లను బాగు చేయాలి

ఇటీవల కురిసిన భారీవర్షాలకు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గుంతల మయంగా మారిన ఈ రోడ్లలోప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారు. అదేవిధంగా నిత్యం విధులకు హాజరయ్యే ఉద్యోగులు, వ్యాపారస్తుల పరిస్థితి దారుణంగా ఉంది. గుంతల మయంగా మారినరోడ్లలో ప్రయాణించడంవల్ల వాహనాలుతీవ్రంగా దెబ్బతినడంతోపాటు, వాహనదారులు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది.రోడ్లనుబాగుచేసి వాహనదారులకు మేలు చేయాలి.

-తోట యోగేంధర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### ఆయుష్ విధానంలో మార్పు అవసరం

ప్రపంచంలోకెల్లా అతిప్రాచీనమైన, అతిప్రభావంతమైన వైద్యంగా మన ఆయుర్వేదం ఖ్యాతికెక్కింది. కేన్సర్ వంటి ప్రాణాంతకవ్యాధులకు కూడా ఆయుర్వేదంలోచికిత్స ఉన్నట్లు అమెరికా, కెనడా వంటిదేశాలు తమ పరిశోధనల ద్వారా అంగీకరించాయి. భారత ప్రభుత్వం అయిదేళ్ల కిందట ఆయుర్వేదం, యునాని, సిద్ధ, హోమియో, నేచురోపతి, యోగా విధానాలను ఆయుష్ పేరిటఒక గొడుకు కిందకు తీసుకువచ్చింది. అయితే ఈవిధానం అనుకున్న లక్ష్యాలను అందుకోవడంలో విఫలమైంది. మండల స్థాయిలో ప్రతీ ప్రభుత్వ ఆస్పత్రిలో ఆయుష్ క్లీనిక్ ఉండాలన్న లక్ష్యం 10శాతం కూడా నెరవేరలేదు. హెర్బల్ ఔషధాలకు ప్రత్యేకరాయితీలు,పన్నులలో మినహాయింపు, ఇన్సూరెన్స్ పథకాలలో ఆయుష్‌ను చేర్చడం వంటి ప్రభుత్వ హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. ప్రజలు ఎదుర్కొనే ప్రాణాంతక వ్యాధులపై ఆధునిక విధానంలో పరిశోధనలు చేపట్టి ఆయుష్ విధానంలో చికిత్స విధానాలను రూపొందించాలి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

### మంచినీళ్ల పేరిట అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్ వాటర్ పేరిట కోట్లరూపాయల అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు,పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్ల పుట్టుకు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్ల వ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్‌లవైపు చూడడంలేదు. ఒక్కోవాటర్ క్యాన్‌కి రూ.20 నుండి 30 వరకు వసూలు చేయడం జరుగుతుంది. మినరల్ నీళ్లు తాగడం వల్ల కీళ్లనొప్పులు, అనారోగ్యం బారినపడుతున్నారు. వాటర్ క్యాన్‌లను శుభ్రం చేయకపోవడంవల్ల అడుగుభాగంలో నాచు లాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఆ నీళ్లు ప్రజలు తాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది. అధికారులు తక్షణమే సీజ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### కాశ్మీర్ భారత్‌లోనిదే!

జమ్మూకాశ్మీర్ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగమే. మన పొరుగు దేశం పాకిస్థాన్ మనదేశంలో వేర్పాటు వాద ధోరణులు రెచ్చగొడుతుంది. స్వాతంత్ర్యం రాకముందు భారత ఉపఖండాన్ని పాకిస్థాన్, భారత్‌గావిడదీసి ఇప్పుడు తిరిగి మనదేశాన్ని ముక్కలు చేయాలనుకోవడం పాకిస్థాన్‌కు మంచిది కాదు. కాశ్మీర్ దేశం భారతీయులదే.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యారంగం పట్ల ఎందుకింత నిర్లక్ష్యం?

కుటిల రాజకీయ లక్ష్యాలతో కూడిన వైఖరిని విడనాడితేనే మనదేశం పురోగమి స్తుందన్న వాస్తవాన్ని అంగీకరించాలి. జ్ఞానవంతమైన మానవ వనరు లను అభివృద్ధిపరచడం ద్వారా మానవాభివృద్ధిలో ముంద డుగు వేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాలి. బాలలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించడం, ఉద్యోగాల కల్పన కోసం కృషి చేయడం ద్వారాపేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి.విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం ద్వారా 'విజ్ఞాన తెలంగాణ' ఆవిర్భావానికి బీజం వేయాలి.

**వరగంటి అశోక్**

ఆరు నుండి పద్నాలుగు సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని చెబుతున్నది భారత రాజ్యాంగంలోని 45వ ఆర్టికల్. విద్యాహక్కు చట్టం 2009 సంవత్సరంలో ఆమోదం పొంది చట్టమైన అనంతరం ఈ ఆర్టికల్‌కి పరిపుష్టి చేకూరి, దేశంలోని బాలలందరికీ విద్య అనేది హక్కుగా పరిణమించింది. అయితే ఆర్టీఐ వచ్చి పుష్కరకాలం గతించినప్పటికీ ఇప్పటికీ బాలలకు సరైన విద్య అందడం లేదన్నది కాదనలేని వాస్తవం. పాలకుల సంకుచిత విధానాల వల్ల, అనాలోచిత నిర్ణయాల వల్ల అందరికీ విద్య అనేది అందని ద్రాక్ష పండులాగే మిగిలిపోతున్నది. ప్రపంచీకరణ ప్రబలంగా విస్తరించిన 21వ శతాబ్దంలో కార్పొరేట్ శక్తులు విజృంభించి విద్యారంగాన్ని తమ గుప్పెట్లోకి తీసుకున్నాయి. విద్యారంగంలో ప్రభుత్వాలు తీసుకునే పాలసీ నిర్ణయాలను సైతం ప్రభావితం చేసే స్థాయికి ఇవి ఎగబాకాయి అనడంలో అతిశయోక్తి లేదు.గతంలో అనగా 1975 సంవత్సరం వరకు విద్యా విధానాల తయారీ, వాటి అమలు రాష్ట్రాల పరిధిలోనే ఉండింది. అయితే 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 1976 సంవత్సరంలో విద్యను ఉమ్మడి జాబితాలోకి చేర్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా చర్చిస్తూ, నిర్ణయాలు చేస్తూ విద్యారంగ అభివృద్ధికి పాటుపడాలనే ఉద్దేశంతోనే ఈ మార్పు చేశారు. కానీ తదనంతర కాలంలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే వీలు లేకుండా చేస్తున్న కేంద్ర ప్రభుత్వవిధానాల వల్ల రాష్ట్రాల హక్కులు హరించబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యారంగ వినాశకర విధానాలను నియంత్రించలేని కేంద్రప్రభుత్వ అసక్తత వల్ల విద్యార్థులకు ఎనలేని నష్టం వాటిల్లుతున్నది. 'ఏ దేశాన్ని అయినా నాశనం చేయాలంటే ఆ దేశంపై అనుబాంబులు లేదా క్షిపణులు ప్రయోగించాల్సిన అవసరం లేదు.ఆ దేశ విద్యారంగాన్ని నాశనం చేస్తే సరిపోతుంది. విద్యార్థులు పరీక్షల్లో మోసం చేయడానికి అనుమతిస్తే సరిపోతుంది. అప్పుడు ఆ దేశం దానంతట అదే నాశనం అవుతుంది. అటువంటి మోసపు విధానాలచే తయారైన వైద్యుల చేతుల్లో రోగులు మరణిస్తారు. ఇంజినీర్ల చేతుల్లో భవనాలు కూలిపోతాయి. మానవత్వం నశిస్తుంది.న్యాయం అంతరించిపోతుంది. ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమవుతుంది అని దక్షిణాఫ్రికాలోని ఓ విశ్వవిద్యాలయం ప్రవేశ ద్వారం వద్ద ఇలా రాయబడి ఉంటుంది. ఇది విద్య ఔన్నత్యాన్ని, ప్రాశస్త్యాన్న వివరించడానికి, అవిద్య వలన కలిగే నష్టాలను అవగాహన చేసుకోవడానికి ఉద్దేశించినది. అయితే ఈమాట భారతదేశంలోని వర్తమాన పరిస్థితులకు అద్దం పడుతున్నట్లుగా అనిపిస్తున్నది. ప్రస్తుతం దేశంలో బడుగు,బలహీనవర్గాలను విద్యకు దూరంచేస్తూ విజ్ఞానపు దీపాలను ఆర్పేసి, అజ్ఞానపు చీకట్లను పాదుకొల్పే కుతంత్రాలు ముమ్మరంగా విస్తరిస్తున్నవి. ప్రజలను చైతన్య స్రవంతిలో చేరనీయకుండా భావోద్వేగాల చట్రంలో బందీలను చేస్తూ, భావితరాల పాలిట మరణశాసనాలు లిఖిస్తున్నారు. మానవాభివృద్ధి సూచీలో ముమ్ముందుకు వెళ్లాల్సిన దేశం క్రమంగా వెనుకబడుతూ ప్రపంచ దేశాలే విస్తుపోతున్న విషయాన్ని మరిచిపోలేం. ఆకలికేకల సూచీలో సింగిల్ మార్కుకు దిగిరావాల్సిన దేశం అందుకు భిన్నంగా సెంచరీ మార్కును దాటి కటిక దారిద్ర్యానికి ఉదాహరణగా నిలిచే ఆఫ్రికా దేశాలకు సైతం సవాలు విసురుతున్నది. నిరుద్యోగం, పేదరికం కరాళనృత్యం చేస్తూ కనీవినీ ఎరుగని రీతిలో పైపైకి దూసుకుపోతున్నది.బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులుతగ్గిస్తూ, విద్య తమకు అప్రాధాన్యమైన రంగం అన్నట్లుగా పాలకులు తమ అంతర్యాన్ని తేటతెల్లం చేస్తున్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఏమీలేవు. విద్యా



సంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థులకు అందాల్సిన పాఠ్య పుస్తకాలు రెండు నెలలు కావస్తున్నాఇంకా 50శాతంకు అటు ఇటుగా మాత్రమే సరఫరా చేయడం ప్రణాళిక లేని అనాలోచిత నిర్ణయంగా భావించవచ్చు.ఏకరూప దుస్తులు సరఫరా చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా అగుపిస్తున్నది. అర్థాకలితో పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు అల్పాహారం అందించాలన్న సమాజపు డిమాండ్‌ను పట్టించుకున్న దాఖలాలు కనబడడం లేదు. మధ్యాహ్న భోజనానికి అతి దారుణంగా అత్యల్ప నిధులు కేటాయిస్తూ అనివార్యంగా నాణ్యత కొరవడేందుకు ఆస్కారం ఇస్తున్నది. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న పరిస్థితుల్లో కూడా అర్థపుష్కర కాలంనాటి పాత రేట్లనే కొనసాగించడం హేయమైన చర్యగా భావించవచ్చు. కార్మికులను శ్రమదోపిడీకి గురిచేస్తూ అరకొర వేతనాలతో కాలంవెళ్లదీస్తూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రకటించిన గౌరవ వేతనం పెంపు హామీ అమలుకు నోచుకోకపోవడం బాధాకరం. పాఠశాలల్లో స్వచ్ఛ కార్మికులను నియమించడానికి వెనుకాడుతున్న ప్రభుత్వం పేద పిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న సంగతి మరువనక్కర్లేదు. స్వచ్ఛ కార్మికులకిచ్చే 2500 రూపాయల గౌరవ వేతనం మాత్రమే ప్రభుత్వానికి భారమవుతోందా? ఈ వేతనం గ్రామంలో ఇచ్చే నెల వారీ సామాజిక పెన్షన్లకు దాదాపు సమానంగా ఉన్నప్పటికీ ఇది కూడా చెల్లించడానికి ప్రభుత్వం సుముఖంగా లేకపోవడం సరికాదని పోషకులు కూడా వాపోవడం వారి దయార్ద్ర హృదయానికి, ప్రభుత్వ కఠినత్వానికి తార్కాణంగా చెప్పుకోవచ్చు. ఇక ఉపాధ్యాయుల కొరత పాఠశాలల్లో తీవ్రంగా వేధిస్తున్న సమస్య. ఖాళీల భర్తీకి చొరవ చూపకుండా ప్రస్తుతం పనిచేస్తున్న వారిలో అదనపు ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తూ సమాజంలో నగుబాటుకు అవకాశం ఇస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగినందున రాష్ట్రవ్యాప్తంగా సర్దుబాటు చేద్దామనుకున్న ఉపాధ్యాయుల సంఖ్య ఐదువేలకు మించకపోవడం ఈ ప్రక్రియ అసంబద్ధతను వ్యక్తీకరిస్తున్నది. తమ ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో ఇతర పాఠశాలలకు పంపడాన్ని వ్యతిరేకిస్తున్న తల్లిదండ్రులు స్వయంగా రంగంలోకి దిగి అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. తమ ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో ఇతర పాఠశాలలకు పంపితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు. సర్దుబాటు పేరుతో ప్రభుత్వం కావాలనే కాలయాపన చేయడం, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవడం, అప్పటివరకు తాత్కాలిక ఉపాధ్యాయులను లేదా విద్యా వలంటీర్లను నియమించకపోవడం అంటే ప్రభుత్వానికి ఈ విద్యారంగం పట్ల ఉన్న నిర్లక్ష్యవైఖరిని బహిర్గతపరుస్తున్నది. ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన ఆంగ్లమాధ్యమం అమలులో మాత్రం ఎన్నో ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఉపాధ్యాయుల కొరత, పాఠ్యపుస్తకాల పంపిణీలో జాప్యం, ఆంగ్ల మాధ్యమ శిక్షణ సరైనరీతిలో సాగకపోవడం వంటి లోపాల వల్ల ఆంగ్ల మాధ్యమం చతికిలబడింది. పాఠశాలలకు ఘనమైన వైభవం తీసుకొచ్చే పథకంగా పేర్కొనబడిన 'మన ఊరు-మనబడి' కార్యక్రమం నిధుల జాప్యంతో వెనుకపట్టు పట్టింది. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై వెలువడుతున్న ఊహాగానాల నేపథ్యంలో నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టాల్సిన కాంట్రాక్టర్లు పునరాలోచనలో పడ్డారు. ఆచితూచి అడుగులు వేస్తున్నారు. వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగవలసిన విద్యాశాఖలో నిర్లిప్తత, నిరాసక్తత నెలకొని ఉన్నది. ఒక దేశం అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలంటే అత్యంతప్రాధ్యాత నివ్వాల్సిన రంగం విద్యారంగం. అలాంటి విద్యారంగం పట్ల మన పాలకుల నిర్లక్ష్యపు ధోరణి ఇంకా చెప్పాలంటే వివక్షతా పూరితమైన వైఖరి మారాలి. కుటిల రాజకీయ లక్ష్యాలతో కూడిన వైఖరిని విడనాడితేనే మనదేశం పురోగమిస్తుందన్న వాస్తవాన్ని అంగీకరించాలి. జ్ఞానవంతమైన మానవ వనరు లను అభివృద్ధిపరచడం ద్వారా మానవాభివృద్ధిలో ముందడుగు వేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాలి. బాలలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించడం, ఉద్యోగాల కల్పన కోసం కృషి చేయడం ద్వారా పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి.విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం ద్వారా 'విజ్ఞాన తెలంగాణ' ఆవిర్భావానికి బీజం వేయాలి. ●

# ఈ సమాజ పయనం ఎటువైపు!

**రావుశ్రీ**

అనాదిగా భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ యావత్ ప్రపంచానికి ఆదర్శం. మనం అంతా ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా గర్వంగా చెప్పుకుని, మురిసిపోతూ, ఆ వారసత్వాన్ని కాపాడుటకు నిరంతరం కృషి చేస్తూ ఉంటాం. ప్రస్తుతం కూడా చాలామంది అదే బాటలోనే పయనిస్తున్నారు.అయితే కొందరు ముఖ్యంగా గత దశాబ్ద కాలంగా సామాజిక మాధ్యమాలు, సీరియల్స్, షోలు వివిధ రకాల వినోద కార్యక్రమాలు, అశ్లీల చిత్రాలు, వెబ్‌సైట్స్‌లు ముఖ్యంగా అరచేతిలో వైకుంఠం మాదిరి ఆరు అంగుళాల 'సెల్' దాదాపు భారతదేశంలో సగం జనాభాను అందులో యువతను తన గుప్పిట్లో పెట్టుకొని, జీవితాలను దుర్భరం చేస్తూ, వివాహ వ్యవస్థను సైతం నాశనంచేస్తూ అక్రమ సంబంధాల వైపు విన్యాసాలు చేసేవిధంగా పలు కుటుంబాలను, పిల్లల జీవితాలను సైతం చిందరవందర చేయడం పట్ల ప్రస్తుత భారత సమాజం నివ్వెరపోయేలా చేస్తుంది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సంఘటన, గుడివాడ స్వప్న వ్యవహారం తాజా ఉదాహరణలు. వివాహ బంధం పవిత్రతను, కుటుంబ వ్యవస్థ పునాదులను ప్రశ్నిస్తుంది. ముఖ్యంగా విశాఖపట్నంలో జరిగిన సంఘటనను ఛేదించడంలో ప్రభుత్వ యంత్రాంగం సుమారు కోటి రూపాయలు ఖర్చు చేసి,అనేక శాఖలు పోలీసు, కోస్ట్‌గార్డ్ వంటి వారు చేసిన ప్రయత్నాలు మరువలేనిది. చివరకు ఈమె చేసిన పనిని ఏకోణంలో చూసినా సహేతుకంగా లేదుఅని పలువురు పేర్కొంటున్నారు. ఏవ్యక్తి అయినా తనకు ఇష్టంలేని అంశాలను రాజ్యాంగం కల్పించిన వివిధ పద్ధతుల్లో పోలీసు, న్యాయవ్యవస్థ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చు. వారి స్వార్థం కోసం ఇటువంటి వ్యవస్థలతో ఆటలు ఆడరాదు. ప్రజా సొమ్మును వృధా చేయరాదు.ప్రజలకు సేవలు అందించే యంత్రాంగాలతో ఆటలు ఆడరాదు. మరికొందరు మగవాళ్లు నిత్యపెళ్లికొడుకులు వలే ప్రవర్తిస్తున్నారు. ఒకపక్క అక్రమ సంబంధాలు,మరోపక్క అక్రమార్జనలతో దేశం ఎటుపోతుంది అనే భావన కలుగుతుంది. కేంద్ర దర్యాప్తు, నిఘాసంస్థలు చేస్తున్న తనిఖీల్లో వివిధ బడా పారిశ్రామికవేత్తలు, సంస్థలు, రాజకీయ నాయకులు ముఖ్యంగా వివిధ రాష్ట్రాల మంత్రులు ఢిల్లీ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర ప్రస్తుతం అవినీతి వేలకోట్ల రూపాయల రూపంలో బయటపడుతుంది. ప్రత్యక్షంగా ఆ కట్టలుచూస్తుంటే కళ్లు బైర్లుకమ్ముతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయడానికి వస్తున్నారా? ఈ పదవులతో కోట్ల రూపాయలు సంపాదించడానికి వస్తున్నారా? ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలే నడుం బిగించాలి. తమ పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించుకోవాలి. రాజకీయాలకు అతీతంగా అందరూ పాదర్శకంగా ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేయడమే అందరి కర్తవ్యం.ముఖ్యంగా ఇటువంటి అవినీతి,అక్రమ సంబంధాలు మత్తు బానిసలు, అక్రమ దందాలు పెరగకుండా చూసుకోవాలి.రాజకీయ పార్టీలు కూడా తమ సభ్యులు మరింత ప్రజాస్వామ్య బద్ధంగా ఉండేటట్లు చూసుకోవాలి. ముఖ్యంగా పిల్లలు ప్రవర్తన, స్నేహితుల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి.పిల్లలను కేవలం చదువుపేరుతో, మార్కులు గ్రేడుల కోసం, బాగా డబ్బుసంపాదించడం, ప్యాకేజీలకోసం తల్లిదండ్రులు తపన పడుతున్నారు తప్పా వారుమంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను విస్మరిస్తున్నట్లు కనపడుతుంది. ప్రతీ ఒక్కరూ పరిశీలన చేసుకోవాలి. నైతిక, సామాజిక, మానవిత విలువలు పెంపొందించాలి. అలాగే ప్రభుత్వ సంస్థలు, తనిఖీ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలి. ●

# జనం..జనం..మహావిలయం



సుంకవల్లి సత్తిరాజు

మన పూర్వకాలంలో ఎంత మంది పిల్లలుంటే కుటుంబానికి అంత సంపదగా భావించే వారు. కాని వర్తమానంలో అలాంటి పరిస్థితులు లేవు. కుటుంబంలో ఒక్కరిని పెంచి, పెద్దచేసి, విద్యా బుద్ధులు నేర్పించే సరికి కుటుంబ పెద్దలకు ఆయువు హారతి కర్పూరంలా హరించుకుపోతున్నది. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది పిల్లలను కనడం తలకు మించిన భారంగా మారింది.బాధ్యత గల తల్లిదండ్రులంతా ఈ విషయాన్ని అవగతం చేసుకుని సంతానాన్ని పరిమితం చేసుకున్నారు. ఇక బాధ్యత తెలియని వారే నారు పోసిన వాడే నీరు పోస్తాడనే నమ్మకంతో సంతానాన్ని పెంచుకుంటూపోతున్నారు. కొంతమంది పిల్లలనుకని,గాలికి వదిలేసి తమదారి తాము చూసుకుంటున్నారు. పెద్దల ఆలనా పాలనా లేక, వీధి బాలలుగా, బాలకార్మికుల్లా పెరిగి అసాంఘిక శక్తుల చేతుల్లోపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న అభాగ్యజీవుల యధార్థ గాథలను ఒక్కసారి పరిశీలించాలి. సమాజాన్ని మేల్కొలపాలి. బాధ్యతను గుర్తు చేయాలి. జనాభా పెరిగితే కలిగే నష్టాలను వివరించాలి. కుటుంబంలోని జనసంఖ్యను ఆదాయ వనరుగా భావించే నాటికాలం పోయింది. మంది పెరిగితే మజ్జిగ పలచనౌతుందన్న పాతకాలపు సామెత నిజమైనది. 2050 నాటికి ప్రపంచ జనాభా 9.8 బిలియన్లకు చేరుకుంటుందన్న అంచనా ఉంది. ప్రస్తుత ప్రపంచ జనాభా సుమారు 7.96 బిలియన్లకు చేరింది. అదే భూమి, అవే వనరులు పెరిగిన జనాభాకు సరిపెట్టడం సాధ్యమా? యుద్ధాలవలన వివిధ రకాల మహమ్మారుల వలన గతంలో చాలా దేశాల్లో విపరీతమైన జననష్టం జరిగింది. జనసంఖ్య తగ్గడంతో కొన్ని దేశాలు ఆర్థికంగా ప్రగతి సాధించాయి. కొన్ని దేశాలు జనాభా పెరగడంతో ఆర్థికంగా వెనుకబడ్డాయి. 1987వ ఐక్యరాజ్యసమితి జనాభా పెరుగుదల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ జనాభా పెరుగుదలను అరికట్టాలని పిలుపునిచ్చింది. సందర్భానుసారంగా జరిగే జనాభా ఉత్సవాలు కేవలం ప్రవాసనాలుగా మిగిలిపోతున్నాయి. ఇకనైనా ప్రపంచం మేలుకోవాలి. రాబోయే జనాభా పెరుగుదల ప్రళయాన్ని ఆపాలి. నేటిప్రపంచం అన్నిరంగాల్లో ముందంజలో పయనిస్తున్నది. శాస్త్ర, సాంకేతికరంగాల్లో విప్లవాత్మక మార్పులొచ్చాయి. ఈ మార్పుల పర్యవసానంగా అనేక దేశాలు అభివృద్ధిచెందాయి. అనేక మందికి ఉపాధి లభిస్తున్నది. అయితే అభివృద్ధి అనేది కొద్ది దేశాలకే పరిమితమైనది. వర్ధమాన దేశాలు దశాబ్దాలు గడిచినా ఇంకా అభివృద్ధి చెందిన దేశాలుగా పరివర్తన చెందకపోవడానికి కారణం జనాభా సమస్య. జనాభా సమస్య కారణంగా వివిధ దేశాలలోని మానవ వనరులు పరాయి దేశాల అభివృద్ధికి సోపానాలుగా వినియోగించబడుతున్నాయి. భారత్ వంటి దేశాల్లో ప్రతిభకు కొదవ లేదు. మేధాసంపత్తికి పుట్టినిల్లు మనదేశం. అయితే ఇలాంటి మేధాసంపత్తి పరాయి దేశాల పాలిట వరంలా పరిణమించింది. అరకొర జీతాలతో నెట్టుకురాలేక విదేశాలకు యువత పయనమై ఆయా దేశాల అభివృద్ధికి సహకరించడం ఆశనిపాతం. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాలు అధిక జనాభాతో సతమతమవుతు



న్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన జనాభాకు సరిపడా ఆహారం అందించడం, ఇతర సౌకర్యాలను కల్పించడం కష్టతరంగా మారింది. వివిధ దేశాలు అభివృద్ధికి వల విసిరివేయబడినట్టుగా అగుపించడానికి కారణం ఆయా దేశాల్లో పెరిగిన జనాభా సమస్య అని చెప్పవచ్చు.జనసాంద్రతవలన అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.జనసంఖ్య సమస్యలకు మూలం కావడం, అభివృద్ధి అడుగంటడం చూస్తున్నాం. జనాభా పెరుగుదల అభివృద్ధిపై వ్యతిరేక ప్రభావం చూపిస్తున్నమాట యథార్థం. ఏదైనా ఒక నిర్దిష్ట ప్రాంతంలో నివసించే ఒకేజాతికి చెందిన జీవుల సమూహామే 'జనాభా' అని నిర్వచించవచ్చు. ఒక చదరపు కిలోమీటరు ప్రాంతంలో నివసించే జనాభా సంఖ్యను జనసాంద్రత అంటారు. ఈ జనసాంద్రతను బట్టే ఆయా దేశాల అభివృద్ధిని అంచనా వేయవచ్చు. ప్రపంచంలో అధిక జనాభాగల దేశాల్లో చైనా,భారత్‌లు మొదటి,రెండవ స్థానాలను ఆక్రమించాయి. అయితే అధిక జనాభా కలిగినప్పటికీ చైనా ఒక అగ్రరాజ్యంగా, అభివృద్ధి చెందిన దేశంగాఏర్పడడానికి కారణం ఆ దేశంలో జనసాంద్రత మనకంటే తక్కువగా ఉండడమే. సరికొత్త గణాంకాల ప్రకారం 140 కోట్లకు చేరుకున్నట్లు తాజా గణాంకాలు సూచిస్తున్నాయి. ఇండియా జనసాంద్రత 427.9 కాగా 145 కోట్లతో అత్యధిక జనాభాగల దేశంగా అవతరించిన చైనా జనసాంద్రత 154 మాత్రమే. ఈ తారతమ్యమే ఇరుదేశాల జిడిపిలోని వ్యత్యాసానికి మూలకారణం. అమెరికా జనాభా 33కోట్లు దాటింది కాగా జనసాంద్రత కేవలం 34.పాక్ జనాభా 22 కోట్లు,జనసాంద్రత 287. ఈ కారణంగానే ఆర్థిక అసమానతలు ఏర్పడుతున్నాయి.భూభాగం తక్కువ,జనాభా ఎక్కువగా ఉంటే పెరుగుతున్న జనాభాకు చోటెక్కడ? నిలువ నీడెక్కడ? చైనా, ఇండియాల తర్వాత అమెరికా, ఇండోనేషియాలు,పాక్, బ్రెజిల్ దేశాలు అధిక జనాభాను కలిగి ఉన్నాయి. ఉత్తర అమెరికాలో కెనడా, యు.ఎస్, మెక్సికోలు అధిక జనాభాను కలిగి మొత్తంఖండంలో 90శాతం జనాభాను ఈ దేశాలే ఆక్రమించాయి. దక్షిణ అమెరికాలో బ్రెజిల్,కొలంబియా,అర్జెంటీనాలు అధిక జనాభా గల దేశాలు. ఆసియా ఖండం ప్రపంచ జనాభాలోసుమారు 59 శాతం, ఆఫ్రికా 17శాతం, యూరోప్ 9.5 శాతం, ఉత్తర, దక్షిణ అమెరికాలు ప్రపంచ జనాభాలో 10 శాతంపైగా ఆక్రమించాయి. ప్రపంచ జనాభాలో సగభాగం పైగా ఆసియా ఖండం ఆక్రమించింది. 2025 నాటికి ఆసియాలో మరింతగా జనాభా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. అతి త్వరలోనే భారత్ జనాభా చైనాను మించి పెరిగే అవకాశాలున్నాయి.ఏదేశమైనా అభివృద్ధి చెందాలంటే దేశ జనాభాకు సరిపడా వనరులుండాలి. విద్య, వైద్య ఆరోగ్య సదుపాయాలు, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉండాలి. తక్కువ భూభాగం కలిగి ఎక్కువ జనాభాతో బాధపడే దేశాలు అభివృద్ధిని సాధించలేవు. అధిక జనాభాతో బాధపడే దేశాల్లోని ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించడం కష్టం. ఈకారణంగానే చాలా దేశాలు వెనుకబడే ఉంటున్నాయి. విద్య,వైద్య,వసతి సౌకర్యాలు అరకొరగా ఉంటున్నాయి. సరైన విద్యాసదుపాయాలు లేక నైపుణ్యం కొరవడి ఉపాధి అవకాశాలకు దూరంటా ఉంటున్నాయి. ఉన్నత చదువుల కోసం విదేశాలకు పోవడం, ఉన్నత చదువులు చదివి స్వదేశంలో సరైన ఉపాధిలేక విదేశాలకుపోవడంవలన బ్రెయిన్‌డ్రెయిన్ సమస్య ఏర్పడింది. కుటుంబ నియంత్రణ పాటించడం, జనాభాను తగ్గించి పేదరికాన్ని పారద్రోలడం,లింగవివక్షతను రూపుమాపి, సమానత్వాన్ని, మానవత్వాన్ని మెరుగుపరచి మానవ హక్కులను కాపాడాలి.800కోట్లకు చేరువలోనున్న ప్రపంచజనాభాకు అన్నివసతులు కల్పించడం కష్టం. ఇప్పటికే జనాభా పెరుగుదలతో జనావాసాల కోసం అడవులను,పచ్చని భూములను ధ్వంసంచేసి,పర్యావరణాన్ని పాడుచేయడం జరుగుతుంది. దాని ఫలితాలను ప్రజలు చవి చూస్తున్నారు. పెరిగిన జనాభాకు ఆహార ఉత్పత్తులను పెంచడం కోసం రసాయనాలను విరివిగా వినియోగిస్తున్నాం. జనాభా పెరుగుదల అభివృద్ధికి విఘాతం. జనాభా విస్ఫోటనం ఒక విషమ సమస్య. ఈ విషమ సమస్యకు పరిష్కారం కనుగొనాలి. ●

# నేటి నుండి షూటింగ్‌లు బంద్

## ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్ణయానికి ఫిల్మ్ ఛాంబర్ మద్దతు

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** సినీ చిత్ర నిర్మాణ వ్యయం, ఓటీటీ తదితర సమస్యలపై ఆగస్టు 1వ తేదీ నుండి షూటింగ్‌లు బంద్ జరగనున్నాయి. దీనిపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందువల్ల కొత్తగా మొదలయ్యే సినిమాలే కాకుండా, ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న సినిమాలు కూడా నిలిపోనున్నాయి. ప్రొడ్యూసర్స్ గిల్డ్ షూటింగ్‌ల బంద్ నిర్ణయాన్ని ఇప్పటికే ప్రకటించింది. షూటింగ్‌ల బంద్ నిర్ణయాన్ని ఇప్పటి వరకూ వ్యతిరేకించిన ఫిల్మ్ ఛాంబర్ తాజాగా ఈ బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రొడ్యూసర్స్ గిల్డ్ తలపెట్టిన షూటింగ్‌ల బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో చిత్ర నిర్మాణ వ్యయం పెరిగిపోవడం, టెక్నీషియన్ల వేతనాల పెంపు, ఓటీటీలో సినిమాల విడుదల సమయం, టికెట్ ధరల తగ్గింపు తదితర అంశాలపై చర్చ జరిగింది. ప్రస్తుతం చిత్రపరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఆగస్టు 1వ తేదీ నుండి షూటింగ్‌లను నిలిపివేయాలని ఇటీవలే నిర్మాతల మండలి నిర్ణయించింది. ఇందులో సినిమా షూటింగ్‌ల నిలుపుదల, టికెట్ ధరలపై కూలంకషంగా చర్చించారు. షూటింగ్‌ల బంద్‌పై ఈ సమావేశంలో అందరూ మద్దతు ఇవ్వాలని తీర్మానించారు. ముఖ్యంగా ఓటీటీల్లో సినిమా విడుదలపై వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలిసింది. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ఓటీటీల వల్ల థియేటర్లకు నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తమైంది.

**అందరం ఒకే తాటిపై ఉన్నాం: ఫిల్మ్ ఛాంబర్ నూతన అధ్యక్షుడు బసిరెడ్డి:** నిర్మాణ వ్యయం, ఓటీటీ తదితర సమస్యల విషయమై ప్రొడ్యూసర్స్ గిల్డ్ తీసుకున్న సినీ చిత్రీకరణల బంద్ నిర్ణయానికి ఫిల్మ్ ఛాంబర్ మద్దతు ఇస్తున్నట్లు ఛాంబర్ నూతన అధ్యక్షులు బసిరెడ్డి తెలిపారు. దీనిపై పెద్ద నిర్మాతలు, చిన్న నిర్మాతలు అనే భేదం లేకుండా అందరం ఒకే తాటిపై ఉన్నామని చెప్పారు. జనరల్‌బాడీ సమావేశం అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుండి సినిమా షూటింగ్‌లను బంద్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ బంద్ తాత్కాలికమేనని, చిత్ర పరిశ్రమలోని అందరూ ఏకాభిప్రాయానికి వచ్చిన తర్వాత షూటింగ్‌లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అందరితో చర్చలు జరిగిన అనంతరం తిరిగి చిత్రీకరణ ఎప్పుడు ప్రారంభించాలనేదానిపై నిర్ణయానికి వస్తామని ఈ విషయాన్ని త్వరలో చెబుతామని వెల్లడించారు. అందరికీ న్యాయం చేయాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. సినీ ప్రేక్షకులు మళ్లీ థియేటర్లకు వస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఫిల్మ్ కౌన్సిల్ ఎంత ముఖ్యమో, ప్రొడ్యూసర్స్ గిల్డ్, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సోమవారం నుండి ఫిల్మ్ ఫెడరేషన్ సమస్యలపై చర్చలు జరుపుతామని పేర్కొన్నారు. 24 క్రాఫ్ట్‌లో అందరికీ ఇబ్బందులు ఉన్నాయన్నారు. సమస్యలకు పరిష్కారం దొరికేంత వరకూ ఇదే నిర్ణయంపై ఉంటామని తెలియచేశారు.

**సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ బంద్: ప్రొడ్యూసర్ దిల్‌రాజు:** చిత్ర పరిశ్రమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ షూటింగ్‌లు జరిపేది లేదని నిర్మాత దిల్‌రాజు తేల్చి చెప్పారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న వాటికి కూడా బ్రేక్ ఇస్తామన్నారు. అందరం కూర్చొని మాట్లాడుకుంటామని తెలిపారు. నిర్మాణ వ్యయం తగ్గింపు, ఓటీటీ, రెమ్యునరేషన్, టికెట్ ధరల తగ్గింపు తదితర సమస్యలకు పరిష్కారం దొరికేంత వరకూ షూటింగ్‌లను నిర్వహించబోమని తేల్చి చెప్పారు.

### తెలుగు ఫిల్మ్ ఛాంబర్ నూతన అధ్యక్షుడిగా బసిరెడ్డి

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెలుగు ఫిల్మ్ ఛాంబర్ నూతన అధ్యక్షునిగా బసిరెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఇందులో నూతన అధ్యక్షునిగా బసిరెడ్డిని ఎన్నుకున్నారు. ఆయన ప్రస్తుత అధ్యక్షుడు కొల్లి రామకృష్ణపై 22 ఓట్లతో గెలుపొందారు. ఫిల్మ్ ఛాంబర్‌లో మొత్తం 48మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌కు ఓటు హక్కు ఉండగా, 42 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## జో బైడెన్‌కు మళ్లీ కరోనా



**వాషింగ్టన్, జులై31:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మళ్లీ కరోనా బారినపడ్డారు. ఈ నెల 22న బైడెన్ తొలిసారి పాజిటివ్‌గా తేలారు. అయితే చికిత్స తర్వాత కొవిడ్ నుంచి బైడెన్ పూర్తిగా కోలుకున్నట్లు అధ్యక్ష భవనం వైట్‌హౌస్ మూడురోజుల కిందనే ప్రకటించింది. కానీ తాజాగా నిర్వహించిన పరీక్షల్లో ఆయనకు మళ్లీ పాజిటివ్ రిపోర్టు వచ్చింది. దీంతో అమెరికా అధ్యక్షుడు మరోసారి ఐసోలేషన్‌కు వెళ్లారు. బైడెన్‌కు స్వల్ప లక్షణాలే ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధ్యక్షుడి వైద్యుడు కెవిన్ ఓకానర్ తెలిపారు. బైడెన్‌కు నిర్వహించిన యాంటిజెన్ పరీక్షల్లో పాజిటివ్ రిపోర్టు వచ్చిందన్నారు. వరుసగా నాలుగు రోజులు నెగెటివ్‌గా తేలిన తర్వాత మళ్లీ పాజిటివ్ రిపోర్టు వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మళ్లీ ఐసోలేషన్ నిబంధనలు పాటిస్తున్నారని వెల్లడించారు. బైడెన్‌కు అత్యవసర చికిత్స అందించాల్సిన లక్షణాలేమీ కనిపించలేదన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని చెబుతూ ఓ ప్రకటన విడుదల చేశారు.

## మోడీ దయతోనే మీరు తిరుగుతున్నారు

### బీహార్ మంత్రి రామ్ సూరత్ రాయ్ వ్యాఖ్య



**పాట్నా ,జులై31:** బీహార్ మంత్రి రామ్ సూరత్ రాయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారతీయులు ఇవాళ ప్రాణాలతో ఉన్నారంటే అది ప్రధాని నరేంద్రమోడీ చలవేనని ప్రశంసల జల్లు కురిపించారు. భారత్‌లో మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారని కొనియాడారు. ముజఫర్‌పూర్‌లో ఓ బహిరంగసభలో మాట్లాడుతూ మీరందరు బతికున్నారంటే అందుకు కారణం ప్రధాని మోడీయే. ఆ ఘనత ఆయనకే దక్కుతుంది. కరోనా సంక్షోభ సమయంలో వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేయడమే కాకుండా, దేశ ప్రజలందరికీ ఉచితంగా పంచిపెట్టారు అని వివరించారు. ఇప్పటికీ అనేక దేశాలు కరోనా సంక్షోభంతో కొట్టుమిట్టాడుతుంటే భారత్‌లో మాత్రం ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి చర్యలు వేగంగా జరుగుతున్నాయని రామ్ సూరత్ రాయ్ పేర్కొన్నారు. ఓసారి పాకిస్థానీలను అడగండి వాళ్ల పరిస్థితి ఏమిటో మనం టీవీల్లో చూస్తుంటాం. భారత్‌లో మాత్రం అలాంటి పరిస్థితులు లేవు. మనం ఎంతో ప్రశాంతంగా ఉన్నాం అని తెలిపారు.

## విజయవాడతో సహా మూడు సహకార బ్యాంకుల్లో విత్ డ్రాలపై నిషేధం

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కొరడా ఝుళిపిస్తోంది. నిబంధనలు పాటించని బ్యాంకులపై భారీ జరిమానాతోపాటు, పలు ఆంక్షలు విధిస్తోంది. ఇప్పటికే పలు బ్యాంకులపై చర్యలు తీసుకున్న రిజర్వ్ బ్యాంక్ తాజాగా మరో మూడు సహకార బ్యాంకులపై కఠినమైన చర్యలు చేపట్టింది. ఈ బ్యాంకుల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నందున బ్యాంకు నుండి నగదు విత్ డ్రా చేసుకోవడంపై నిషేధం విధించింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన దుర్గ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుతో పాటుగా, సోలాపూర్ ది కర్మలా అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్, బాస్మత్‌నగర్ జైప్రకాశ్ నారాయణ్ నగరి కో ఆపరేటివ్ బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ చర్యలు తీసుకుంది. ఈ మూడు బ్యాంకుల నుండి విత్ డ్రా చేసుకునేందుకు పరిమితిని నిర్ణయించింది. వివిధ బ్యాంకుల్లో నగదు ఉపసంహారణలు వేర్వేరుగా నిర్ణయించినట్లు రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. నిబంధనలు ఉల్లంఘించినందునే ఈ ఆంక్షలు విధించినట్లు పేర్కొంది. దుర్గ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నుండి 1.5 లక్షల రూపాయలు, కర్మలా అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్‌లో 10వేల రూపాయలు వరకూ మాత్రమే నగదు ఉపసంహారణ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది.

## శివసేన ఎంపి సంజయ్‌రౌత్ ఇంటిపై ఇడి దాడులు



**ముంబయి, జులై 31:** మహారాష్ట్ర ఎంపి, శివసేన సీనియర్ నేత సంజయ్ రౌత్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. పత్రాచల్ భూ కుంభకోణం కేసులో ఇడి తనిఖీలు నిర్వహిస్తోంది. ఈ కేసులో రౌత్‌ను ఇడి అదుపులోకి తీసుకునే అవకాశం ఉందని శివసేన మద్దతు దారులు చెబుతున్నారు. రౌత్ మద్దతుదారులు ఆయన నివాసం వెలుపల గుమిగూడారు. ఇడి, బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. తనపై ఇడి చర్యల నేపథ్యం లో తాను శివసేనను విడిచిపెట్టబోనని, పోరాడుతూనే ఉంటానని రౌత్ ట్వీట్ చేశారు. సంజయ్ రౌత్‌కు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇడి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇడి ఏప్రిల్‌లో రౌత్ భార్య వర్షా రౌత్, ఆయన సహచరులకు చెందిన సుమారు రూ.11.15 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన విషయం తెలిసిందే. పత్రాచల్ భూ కుంభకోణంలో సంజయ్‌రౌత్ ప్రమేయం ఉన్నట్లు ఫిర్యాదులు రావడంతో ఇది వరకు రెండుసార్లు ఆయనకు సమన్లను జారీ చేశారు. అయితే, ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున, ఆగస్టు 7 తర్వాత మాత్రమే హాజరవుతానని రౌత్ తన లాయర్ల ద్వారా ఇడికి తెలియచేశారు. ఈ నేపథ్యంలో ఇడి అధికారులు ఈ ఉదయం తెల్లవారుజామున ముంబైలోని రౌత్ ఇంటికి వచ్చి ఆయనపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆయన ఇంటి వద్ద భారీ సంఖ్యలో సిఆర్‌పిఎఫ్ బలగాలు మోహరించాయి. సంజయ్‌రౌత్ మాత్రం తాను ఏ తప్పూ చేయలేదని స్పష్టం చేశారు.

## భూవాతావరణంలోకి చేరిన చైనా రాకెట్ శిథిలాలు

**న్యూఢిల్లీ, జులై31:** చైనా లాంగ్‌మార్చ్ 5 బి రాకెట్‌కు చెందిన భారీ శకలాలు భూకక్ష్యలోకి ప్రవేశించాయి. వీటికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రజలు వీటిని ఉల్కాపాతంగా భ్రమించి వీడియోలు తీసుకున్నారు. హిందూ మహాసముద్రంపై ఇవి భూవాతావరణంలోకి ప్రవేశించాయి. అమెరికా స్పేస్ కమాండ్ కూడా ఇదే సమయంలో చైనా రాకెట్ శిథిలాలు భూ వాతావరణంలోకి చేరినట్లు నిర్ధారించింది. తూర్పు, దక్షిణాసియా ప్రాంతాల్లోని చాలా చోట్ల ప్రజలు వీటిని వీక్షించారు. మలేసియా మీదుగా ఈ శకలాలు ప్రయాణిస్తోన్న వీడియోను నాసా ఆస్ట్రోనాట్ క్రిస్ హాడ్‌ఫీల్డ్ కూడా షేర్ చేశారు. వీటిలో ఎన్ని భూమిని తాకి ఉండవచ్చనే సందేహం వ్యక్తం చేశారు. మరోవైపు చైనా ఏజెన్సీ పనితీరును నాసా అడ్మినిస్ట్రేటర్ బిల్ నిల్సన్ తప్పుపట్టారు. చైనా తన రాకెట్ల శిథిలాలు భూవాతావరణంలోకి రాకుండా అడ్డుకోలేకపోతోందని పేర్కొన్నారు. అంతరిక్ష కార్యకలాపాలు నిర్వహించే దేశాలు అత్యుత్తమ విధానాలను అనుసరించాలని పేర్కొన్నారు. లాంగ్‌మార్చ్ 5బి వంటి రాకెట్ల శిథిలాలు ఆస్తి, ప్రాణ నష్టం కలుగచేసే ప్రమాదం ఉందన్నారు. చైనా ఇటీవల లాంగ్‌మార్చ్ 5 బి రాకెట్‌ను ప్రయోగించింది. ఇది అంతరిక్షంలో నిర్మించతలపెట్టిన స్పేస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన ల్యాబరేటరీ మాడ్యూల్‌ను తరలించింది.

## సంస్థల్ని బలోపేతం చేస్తేనే భారత్‌కు భవిష్యత్తు

### రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

రాయ్‌పూర్, జులై31: ఉదారవాద ప్రజాస్వామ్యాన్ని, అందులోని సంస్థల్ని బలోపేతం చేయడంలోనే భారతదేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ఆర్థిక పురోగతికి ఇది ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో ఒక విభాగమైన ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్' రాయ్‌పూర్‌లో నిర్వహించిన అయిదో వార్షికోత్సంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మెజారిటీ వాదం బలపడి ఒకదేశ రాజకీయ నాయకులు మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని ఉద్యోగ సంక్షోభాన్ని కప్పిపుచ్చుకోవాలనుకుంటే శ్రీలంక తరహా పరిస్థితులు తలెత్తుతాయని రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. పెద్ద సంఖ్యలో ఉన్న మైనారిటీలను ద్వితీయశ్రేణి పౌరులుగా చూపించే ప్రయత్నం చేస్తే అది దేశాన్నే విభజిస్తుందని వ్యాఖ్యానించారు. ఫలితంగా దేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం కూడా చోటుచేసుకునే పరిస్థితి వస్తుందన్నారు.' భారత ఆర్థిక వృద్ధికి ఉదారవాద ప్రజాస్వామ్య అవసరమెంత' అనే అంశంపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఆశించిన స్థాయిలో పురోగమించడంలేదని రాజన్ అభిప్రాయపడ్డారు. దేశ వృద్ధిరేటు మందగించడానికి కొవిడ్ 19 సంక్షోభం ఒక్కటే కారణం కాదన్నారు. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం తర్వాత భారత్ వృద్ధి ఆశించిన స్థాయిలో లేదన్నారు.

## మన్‌కీబాత్‌లో ప్రధాని నోట పెద్దాపురం మరిడమ్మ, సమ్మక్కసారలక్కల ప్రస్తావన



**న్యూఢిల్లీ,జులై 31:** ప్రధాని నరేంద్రమోడీ తన నెలవారీ మన్‌కీబాత్ రేడియో కార్యక్రమంలో తన మనోభావాలను మరోమారు దేశప్రజలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరిజిల్లా లోని పెద్దాపురంలో ఉన్న మరిడమ్మఆలయం గురించి ప్రస్తావించారు. మన దేశంలోని అనేక రాష్ట్రాల్లో గిరిజన సమాజానికి చెందిన అనేక రకాలైన సంప్రదాయక జాతరలు జరుగుతాయని ఇందులో కొన్ని జాతరలు గిరిజన సంస్కృతితో ముడిపడి ఉన్నాయని తెలిపారు. మరికొన్ని జాతరలు గిరజనుల చరిత్ర వారసత్వంతో ముడిపడి ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మరిడమ్మ జాతర కూడా ఆదివాసీ సమాజానికి చెందిన ఆచారాలతో ముడిపడిన పెద్ద జాతర అని మోడీ వెల్లడించారు.ఈ జాతర జ్యేష్ఠఅమావాస్యనుంచి ఆషాఢ అమావాస్య వరకూ జరుగుతుందని వివరించారు. ఇక్కడి గిరిజన సమాజం ఈ జాతరను శక్తి ఉపాసనతో ముడిపెడతారని అన్నారు. మేడారం సమ్మక్క సారక్క జాతర కూడా ఇలాంటిదేనన్నారు. జాతరలకు ఎంతో సాంస్కృతిక మహత్యం ఉందని జాతరలు ప్రజల మనసులను కలుపుతాయని వ్యాఖ్యానించారు.

## ఢిల్లీ కొత్త పోలీస్ కమిషనర్‌గా సంజయ్ అరోరా



న్యూఢిల్లీ,జులై 31: ఢిల్లీ కొత్తపోలీస్ కమిషనర్‌గా సంజయ్ అరోరా నియమితులయ్యారు. ఇప్పటి వరకూ ఉన్న రాకేష్ ఆస్థానా స్థానంలో ఆయన ఢిల్లీ కమిషనర్‌గా బాధ్యతలుచేపడతారు. ప్రస్తుతం ఇండో టిబెట్ సరిహద్దుభద్రతా దళం చీఫ్‌గా ఆయన బాధ్యతలునిర్వహిస్తున్నారు. సోమవారం నుంచి ఆయన కొత్తగా కమిషనర్ బాధ్యతలు చేపడతారు. 2025 జులై 31వరకూ ఆయన పదవిలో కొనసాగుతారు. లేదా హోంశాఖనుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ ఆయన కమిషనర్‌గా కొనసాగుతారు. సశస్త్రసీమాబల్ డైరెక్టర్ జనరల్ ఎస్ఎల్ తావోసేన్ ఐటిబిపి చీఫ్‌గా అదనపు బాధ్యతలునిర్వహిస్తారు. ఆగ్మట్ కేడర్‌కు బయటినుంచి వచ్చినమూడో అధికారిగా సంజయ్ అరోరా బాధ్యతలునిర్వహిస్తున్నారు. 1984 బ్యాచ్ ఐపిఎస్ అధికారి రాకేష్ ఆస్థానాను 2021 జులైలో నియమించారు. అజయ్‌రాజ్‌శర్మ 1966 బ్యాచ్ ఉత్తరప్రదేశ్ కేడర్ ఐపిఎస్ అధికారి 1999 లో కమిషనర్‌గా పనిచేసారు. ఇపుడు సంజయ్ అరోరా కూడా 1988 బ్యాచ్ ఐపిఎస్ తమిళనాడు బ్యాచ్ అధికారి ఢిల్లీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అరుణాచల్‌ప్రదేశ్, గోవా, మిజోరమ్, యూనియన్‌టెరిటరీ(ఆగ్మట్)కు అరోరాను డిప్యూటేషన్‌పై నియమించారు. జైపూర్‌లోని మాలవీయ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీనుంచి ఇంజనీరింగ్ పట్టభద్రుడయిన అరోరా ఐపిఎస్‌లో చేరిన తర్వాత తమిళనాడులో వివిధ ప్రాంతాల్లో పనిచేసారు. బందిపోటు వీరప్పన్ ఆతని గ్యాంగ్‌ను తుదముట్టించడంలో కీలకంగా వ్యవహరించారు. ముఖ్యమంత్రి గ్యాలంట్రీ మెడల్‌ను కూడా సాధించారు.

2000 నుంచి 2002 వరకూ ముస్సోరిలోని ఐటిబిపి ఫోర్స్ అకాడమీ శిక్షకులుగాపనిచేసారు. కోయంబత్తూరు కమిషనర్ గాను, చైన్నై అదనపు కమిషనర్‌గా కూడా పని చేసారు. గత ఏడాది ఆగస్టునుంచి ఐటిబిపి చీఫ్‌గా పనిచేస్తున్నారు. యుఎన్ పీస్‌కీపింగ్ మెడల్‌తో పాటు రాష్ట్రపతి పోలీస్‌మెడల్‌ను కూడా సాధించారు. వాస్తవానికి ఆస్థానా గత ఏడాదే రిటైర్ కావాల్సి ఉన్నా ఏడాది పాటు ఆయన పదవీకాలాన్ని పొడిగించారు.

## భూటాన్ రాజుతో చీఫ్‌ఆఫ్ ఆర్మీ మనోజ్‌పాండే సరిహద్దు చర్చలు



**న్యూఢిల్లీ,జులై 31:** భారత్ భూటాన్‌లమధ్య రక్షణ రంగ పరంగాను, దౌత్యపరంగాను మరింతగా సంబంధాలను పటిష్టం చేసుకునేందుకు రెండుదేశాలు పరస్పరం ముందుకువచ్చాయి. భారత చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్ జనరల్ మనోజ్‌పాండే భూటాన్ పర్యటనలో ఆదేశ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యే వాంగ్‌చుక్ ఇతర మిలిటరీ, సివిల్ అధికారులతో భేటీ అయ్యారు. చైనా నిరంతరాయంగా తన మిలిటరీ స్థావరాలు, మౌలికవనరులను భారత సరిహద్దుల వెంబడి పెంచుకుంటూ పోతుండటంపై ఇటీవల భూటాన్ సరిహద్దులోకూడా చైనా స్థావరాల ఏర్పాటుకు ముందుకు రావడం వంటి అంశాలక్రమంలో చీఫ్‌ఆఫ్ ఆర్మీస్టాఫ్ పర్యటన కీకలంగా మారింది. డోక్లామ్ పీఠభూమి వెంబడి చైనా రోడ్లు, మిలిటరీ స్థావరాలు, ఇతర కీలక మౌలికవనరులను ఏర్పాటుచేయడాన్ని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి భూటాన్ ప్రాంతీయ భద్రత, రక్షణ రంగ సవాళ్లను కూడా అధిగమించేందుకువీలుగా భారత్ చర్చలుజరుపుతోంది. చైనా కార్యకలాపాలు డోక్లాంపరిసరాల్లో మరింతగా పెరగకుండా తమతమ అభ్యంతరాలను తెలియజేసేవిధంగా భూటాన్‌ను సైతం భారత్ ఒప్పించగలిగింది. భూటాన్‌రాజధాని థింపులో భూటాన్‌రాజు వాంగ్‌ఛుక్ ఇతర మిలిటరీ సీనియర్ అధికారులతో కేవలం చైనా దూకుడుపైనే చర్చలు జరిపినట్లు తేలింది. భారత్ ఆహారభద్రతకు ప్రాధాన్యతనిస్తూ రెండు ఉత్పత్తుల ఎగుమతులపై ఆంక్షలు కూడా ప్రకటించింది. థింపు చేరిన ఆర్మీ చీఫ్‌కు పూర్తి అధికారిక మర్యాదలతో స్వాగతం పలికారు. జనరల్ పాండే భూటాన్ లెఫ్టినెంట్ జనరల్ బాటూత్షేరింగ్‌తో విస్తృత స్థాయిలో చర్చలు జరిపినట్లు సమాచారం. ప్రత్యేకించి డోక్లామ్ ట్రైజంక్షన్‌పైనే చర్చలు ఎక్కువ ఉన్నాయి. 2017 సంవత్సరంలో భారత్ చైనా సైనికదళాలు 73 రోజులపాటు ఆ ప్రాంతంలోతీవ్రస్థాయి ఉద్రిక్తతలకు కేంద్ర బిందువుగా మారాయి. చైనా ఆప్రాంతంలో రోడ్డునిర్మాణం ప్రారంభిస్తే భూటాన్ ఆప్రాంతం తమ భూభాగంలోనిదని స్పష్టం చేసింది. దీనితో భూటాన్‌కు మద్దతుగా భారత్‌సేనలు డోక్లాం జంక్షన్‌వద్ద మొహరించాయి. భూటాన్ మిలిటరీ సామర్థ్యం పెంపుకోసం నియమితులయిన భారతీయ అధికారులతోకూడా పాండే చర్చలుజరిపారు. డోక్లాంకు తూర్పువైపున చైనా గ్రామాలను నిర్మిస్తున్న చిత్రాలు వెలువడటంతో వెంటనే భూటాన్‌ను అప్రమత్తంచేసేందుకు పాండే పర్యటన జరిపినట్లు తెలుస్తోంది. భూటాన్‌తో చైనాకు 400 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. రెండుదేశాలు ఇప్పటివరకూ 24 సార్లు చర్చలు జరిగాయి. అయితే ఇప్పటికీ పరిష్కారం కాలేదు. భారత రక్షణ,భద్రతపరంగా డోక్లామ్ సరిహద్దు ఎంతో కీలకం అవుతుంది.




## ఝార్ఖండ్ ఎమ్మెల్యే కారులో పట్టుబడిన నగదు

### డబ్బును లెక్కించేందుకు కౌంటింగ్ మెషీన్లు తెప్పించిన పోలీసులు

**రాంచీ, జులై 31:** ఝార్ఖండ్‌కు చెందిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రయాణిస్తున్న కారు నుంచి పోలీసులు పెద్ద మొత్తంలో నగదు పట్టుకున్నారు. పశ్చిమబెంగాల్‌లోని హౌరాలో ఈ ఘటన చోటు చేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు ఎమ్మెల్యేలను ఇర్ఫాన్ అన్సారీ, రాజేశ్ కచప్, నమన్ బిక్సల్ కొంగరిగా గుర్తించారు. ఎమ్మెల్యే బేరసారాల కోసమే ఈ సొమ్మును తరలిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేలను అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రశ్నిస్తున్నారు. పట్టుబడిన మొత్తాన్ని లెక్కించేందుకు కౌంటింగ్ మెషీన్లను తెప్పిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎమ్మెల్యేలు ప్రయాణిస్తున్న టొయోటా ఫార్చ్యూనర్ ఎస్‌యువి వాహనంపై జామ్‌తరా ఎమ్మెల్యే' అని స్టిక్కరింగ్ ఉంది. దీనిని బట్టి అది ఎమ్మెల్యే ఇర్ఫాన్ అన్సారీదేనని గుర్తించారు. ‹రిజీ నుంచి కచప్ అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహిస్తుండగా, కొంగరి, కోలెబిరాకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఝార్ఖండ్‌లోని ముక్తి మోర్చా కాంగ్రెస్ సారథ్యంలోని హేమంత్ సోరెన్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బిజెపి ఆ సొమ్ము ఇచ్చిందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇది ఖచ్చితంగా బిజెపి పనేనని, బిజెపియేతర ప్రభుత్వాలను పడగొట్టడం ఆ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఝార్ఖండ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బంధు టిర్కీ ఆరోపించారు. ఈ ఆరోపణలపై స్పందించిన ఝార్ఖండ్ బిజెపి నేత ఆదిత్య సాహు మాట్లాడుతూ రాష్ట్రంలోని జెఎంఎం కాంగ్రెస్ అవినీతికి పట్టుబడిన సొమ్మే ఉదాహరణ అని ఆరోపించారు. వారు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిందన్నారు. ప్రజాధనాన్ని వారు' ఇతర' అవసరాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపించారు. బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ కూడా ఈ ఘటనపై స్పందించింది. ఝార్ఖండ్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు హార్స్‌ట్రేడింగ్ కోసమే ఈ సొమ్మును తరలిస్తున్నట్లు టిఎంసి ఓ ట్వీట్‌లో ఆరోపించింది. టిఎంసి అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇటీవల మాట్లాడుతూ మహారాష్ట్రలానే ఝార్ఖండ్ ప్రభుత్వాన్ని కూడా కూల్చేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

## డిహెచ్‌ఎఫ్‌ఎల్ నిందితుడు అవినాష్ బోసాలే నుండి హెలికాప్టర్ స్వాధీనం చేసుకున్న సిబిఐ



**ముంబయి, జులై31:** దేశంలో సంచలనం సృష్టించిన రూ.34 వేల కోట్ల విలువైన దివాన్ హౌసింగ్ ఫైనాన్సింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ స్కాంలో సిబిఐ అధికారులు అనేకచోట్ల సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో పుణెలో నిందితుడు, ప్రాపర్టీ బిల్డర్ అవినాష్ భోసాలేకు చెందిన ఓ ప్రాంగణంలో సిబిఐ అధికారులు తనిఖీ చేపట్టారు. అక్కడ హ్యాంగర్ తరహాలో నిర్మితమైన పెద్ద హాలులో నిలిపివున్న ఓ అగస్టా వెస్ట్ లాండ్ హెలికాప్టర్‌ను చూసి అధికారులు ఆశ్చర్యపోయారు. ఆ హాలులో అన్నీ పాప్ సంగీత సంస్కృతిని ప్రతిబింబించే పోస్టర్లు ఉన్నాయి. కాగా ఈ బ్యాంకు ఫ్రాడ్ కేసులో సిబిఐ ఇప్పటికే డిహెచ్‌ఎఫ్‌ఎల్ ఉన్నతాధికారులు కపిల్ వాధ్వాన్, దీపక్ వాధ్వాన్ తదితరులపై సిబిఐ చార్జిషీటు నమోదు చేసింది. 17 బ్యాంకులతో కూడిన కన్సార్టియంను వారు మోసగించి రూ.34,614 కోట్ల మేర రుణాలను దారిమళ్లించినట్లు ఆరోపణలు వచ్చాయి. అనంతరం వారు పలు షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి, సమాంతర ఆడిట్ వ్యవస్థను కూడా సిద్ధం చేసినట్లు వెల్లడయింది. లేని వ్యక్తులకు నకిలీ లోన్లు ఇవ్వడం ద్వారా డిహెచ్‌ఎఫ్‌ఎల్‌లోని పబ్లిక్ ఫండ్స్‌ను కాజేసేందుకు వీరు పథక రచన చేసినట్లు గుర్తించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 19,673, మృతులు 45

### దేశంలో మొత్తం బాధితులు 4,40,19,811

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జులై31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 19,673కేసులు నమోదయ్యాయి. 45 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,40,19,811కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,33,49,778మంది కోలుకోగా 1,43,384మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,357కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.48 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.20శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,45,606కి చేరగా, 78,84,495మంది వరకు కోలుకున్నారు. 1,48,101మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,19,451కి చేరింది. అందులో 66,33,610మంది కోలుకున్నారు. 70,459మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,05,671కి చేరింది. అందులో 39,55,018మంది కోలుకున్నారు. 40,144మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,42,779కి చేరింది. అందులో 34,91,653 మంది కోలుకున్నారు. 38,032 మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో ఆగని వైరస్ కల్లోలం

### 58.19 కోట్లమందికి వైరస్

### 64.19 లక్షలమంది మృతి



**జెనీవా,జులై 31:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన ఒక్క రోజు లోనే 4.24 లక్షలకొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 74,651 మందికి కరోనాసోకుతుంటే 824 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో ఆదివారం నాటికి 58.19 కోట్లమందికి కరోనాసోకి 64.19 లక్షలమంది చనిపోయారు. మరో 42,334 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 55.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.36 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనాకేసులు 21.55 కోట్లకుపైబడి 18.77 లక్షలమంది చనిపోయారు. మరో 8084 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 81.91 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.04 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.05 లక్షలమంది చనిపోయారు. మరో పదివేలమంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.31 కోట్లకుపైగా నమోదుకాగా మరో 57.85 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 16.98కోట్ల మందికిపైగా బాధితులుంటే వారిలో 14.48 లక్షలమంది చనిపోయారు. మరో 12,525 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 16.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 69.39 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.22 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.15 లక్షలమంది చనిపోయారు. మరో 10,540 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 5.93 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 15.96 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,56,880 మంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.14 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 16,767 మంది చనిపోయారు. రికవరీలు 1.08 కోట్లకుపైగా నమోదయ్యాయి. ఇప్పటికీ 5.16,814 మంది ఆసుపత్రుల్లోనేకొనసాగుతూ మృత్యువుతో పోరాడుతున్నారు.

## ధరల పెరుగుదల, నిరుద్యోగంపై గళమెత్తనున్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, జులై31:** ధరల పెరుగుదల, నిరుద్యోగంపై కాంగ్రెస్ గళమెత్తనుంది. ఆగస్టు 5న దేశవ్యాప్తంగా నిరసనలు తెలపనుంది. పార్లమెంట్ నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ర్యాలీగా వెళ్లిన అనంతరం ప్రధాని మోడీ నివాసాన్ని చుట్టుముట్టనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంట్‌లోని లోక్‌సభ, రాజ్యసభకు ప్రాతినిథ్యం వహించే కాంగ్రెస్ నేతలు ముందుగా పార్లమెంట్ వద్దకు చేరుకుని రాష్ట్రపతి భవన్‌కు ర్యాలీగా వెళ్లి అక్కడ నిరసన తెలపనున్నారు. అక్కడి నుంచి ప్రధాని నివాసాన్ని ముట్టడించనున్నారు. రాష్ట్రాల్లో గవర్నర్ల ఇంటి వద్ద కూడా కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేయనున్నాయి. పార్లమెంట్ ఉభయ సభ ల్లోనూ విపక్షాలు గళమెత్తుతున్నాయి. జిఎస్టీ, నిత్యావసరాలు, గ్యాస్, ఇంధన ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా విపక్ష సభ్యులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ప్లకార్డులు చేతబట్టి, వెల్‌లోకి దూసుకొచ్చి, ప్రభుత్వానికివ్యతిరేకంగానినాదాలు చేస్తూ, ప్రశ్నలవర్షం కురిపిస్తున్నారు.



## మంత్రి సబితాఇంద్రారెడ్డి నివాసం ముందు ట్రిపుల్ఐటి విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఇంటిముందు ఆదివారం బాసర ట్రిపుల్ఐటీ విద్యార్థుల తల్లిదండ్రులు బైఠాయించారు. దీంతో శ్రీనగర్కాలనీలోని ఆమె నివాసం వద్ద ఉద్రిక్తత వాతావరణ నెలకొంది. దీంతో మంత్రి ఇంటి ముట్టడికి ప్రయత్నించిన తల్లిదండ్రులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు ఇబ్బందుల్లో ఉన్నారని పిల్లల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి వచ్చినట్లు వెల్లడించారు. తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. మంత్రి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, విద్యార్థుల సమస్యలను తీర్చకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఈసందర్భంగా బాసర ట్రిపుల్ఐటీ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు రాజేశ్వరీ మాట్లాడుతూ ఇంచార్జ్ విసి వెంకటరమణను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. 45రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి సబితాఇంద్రారెడ్డి హామీ ఇచ్చారని ఇప్పటి వరకు సమస్యలు పరిష్కరించని మంత్రికి షోకాజు నోటీసులు ఇవ్వాలన్నారు. మరోవైపు ఎల్బీనగర్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశమయ్యారు. క్యాంపస్లో విద్యార్థుల ఆందోళనకు పేరెంట్స్ మద్దతు ప్రకటించారు.

## ఎన్నికల కమిషన్వి మోసపూరిత, ద్వంద్వ ప్రమాణాలు

పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** ఎన్నికల కమిషన్ మోసపూరిత ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్ పేర్కొన్నారు. ఒకవైపు ఓటరు కార్డు ఆధార్ అనుసంధానం స్వచ్ఛందమంటూ మరొకవైపు తప్పుడు ఫాం.6, ఫారం.6బిలతో ఓటరు నమోదు, ఆధార్తో అనుసంధాన కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ ఆగస్టు 1 నుంచి శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఎన్నికల కమిషన్ కొత్తగా రూపొందించిన ఫారం.6, ఫారం.6బిలలో ఆధార్ కార్డు నెంబర్ ఇవ్వాలని, ఓటర్ దగ్గర ఆధార్కార్డు లేదు, వేరు గుర్తింపు కార్డు వివరాలు ఇస్తున్నట్లు డిక్లరేషన్ ఇవ్వాలన్నారు. ఆధార్ కార్డు వివరాలను ఇవ్వదల్చలేదనడానికి ఆస్కారం లేకుండా ఈఫాంలు రూపొందించబడిందన్నారు. ఎన్నికల కమిషన్ ఓటర్లను తప్పుడు డిక్లరేసన్ ఇవ్వాలని కోరుకుంటుందా? అంటూ ప్రశ్నించారు. స్వచ్ఛంద అనుసంధానమంటున్న ఫాంరలలో ఎక్కడా స్వచ్ఛందమనే పదం ఉపయోగించకపోవడం గమనార్హం అన్నారు. ఫారం-6, 6-బిలలో మార్పులు చేసేవరకు ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియను ఆపాలన్నారు.

## బాసరలో విద్యార్థులపై అధికారుల వేధింపులు

ట్రిపుల్ఐటీ విద్యార్థుల సమస్యలపై కేంద్రమంత్రికి నారాయణ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 31:** సిపిఐ అగ్రనేత నారాయణ బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్కు లేఖ రాశారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులపై అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారంటూ నారాయణ తన లేఖలో ఆరోపించారు. విద్యార్థులకు నాసిరకం ఆహారం అందిస్తున్నారని తెలిపారు. హాస్టల్ నిర్వహణ వర్సిటీ చేతుల్లోనే ఉండాలని విద్యార్థులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఐటీకి వెంటనే పూర్తి స్థాయి వీసీని నియమించాలని కోరారు. కాగా, ఈనెల 15న బాసర ట్రిపుల్ ఐటీ మెస్లో ఫుడ్ పాయిజనింగ్ జరిగిందన్న కారణంతో విద్యా ర్థులు ఆందోళనకు దిగారు. మెస్ కాంట్రాక్టర్ను మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్లను పట్టించుకోకపోవడంతో తాజాగా ఆందోళనలు చేపట్టారు. నేపథ్యంలో బాసర ట్రిపుల్ ఐటీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మెస్వద్ద అల్లర్లకు పాల్పడుతూ,చదువుకునే విద్యార్థులను అడ్డుకుంటే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. అప్పటికీ విద్యార్థుల తీరులో మార్పురాకపోతే వారిని బర్తరఫ్చేస్తామని హెచ్చరించారు.

## రైల్వే కాంట్రాక్టర్ నివాసంలో రెండో రోజూ కొనసాగిన ఇడి సోదాలు

**హైదరాబాద్ (తార్నాక), జూలై 31, ప్రభాతవార్త:** నగరంలోని తార్నాక విజయపురి కాలనీలో నివాసముండే రైల్వే కాంట్రాక్టర్ ఫరూఖ్ఇజాజ్ ఇంట్లో ఆదివారం సాయంత్రం వరకు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సోదాలు కొనసాగాయి. శనివారం ఉదయం 6 నుంచి ఆదివారం సాయంత్రం వరకు సోదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇడి సోదాలతో ఆందోళనకు గురైన ఇజాజ్ఫరూఖ్ సొమ్మసిల్లి ఇంట్లో పడిపోవడంతో ఆసుపత్రికి తర లించారు. రైల్వే కాంట్రాక్టర్గా పనిచేస్తున్న ఇజాజ్ఫారుఖ్ అండ్ కో అండ్ ఆర్ రైల్వే ఇంజినీరింగ్ కంపెనీ నడుపుతున్న విషయం తెలిసిందే. ఈయనపై గతంలో సిబిఐ కేసు ఆధారంగా ఇడి రంగంలోకి దిగి సోదాలు చేస్తోంది. ఈ సోదాల్లో భారీగా నగదు, భూముల డాక్యుమెంట్లు లభించినట్లు తెలిసింది.

### మీడియా ప్రతినిధులపై ఫరూఖ్ఇజాజ్ అనుచరుల దాడి

ఇడి సోదాల న్యూస్ను కవర్ చేయవద్దంటూ ఇజాజ్ అనుచరులు కొందరు ఓ మీడియా కెమెరాలను లాక్కొని కిందపడవేశారు. దీంతో కెమెరా ధ్వంసం అయ్యింది. అంతటితో వారు ఆగకుండా దుర్భాషలాడుతూ మీడియా ప్రతినిధులపై విరుచుకుపడ్డారు. కవర్ చేస్తే బాగుండదూ అంటూ హెచ్చరించి వెంటనే కారులో అక్కడి నుంచి వారు వెళ్లిపోయారు.

## విద్యాసంస్థలను కాపాడుకోవడంలో సిఎం విఫలం

- బాసర ట్రిపుల్ఐటిలో కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు
- సర్కార్ మొద్దు నిద్ర వీడాలి: బండి సంజయ్
- ఎంపి సోయం బాపురావును తక్షణమే విడుదల చేయాలి



**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న విద్యా సంస్థలను కాపాడుకోవడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ విఫలం అయ్యారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ధ్వజ మెత్తారు. సిఎం కెసిఆర్కు చేతకాకపోతే ట్రిపుల్ఐటి సమస్యలు తాము పరిష్కరిస్తామని, క్యాంపస్ను తమకు అప్పటించాలన్నారు. ఆదివారం నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బాసర ట్రిపుల్ ఐటిలో వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థుల సమస్య రోజురోజుకు జఠిలం అవుతుందన్నారు. ఈ సమస్యను ఆదిలాబాద్ ఎంపి సోయంబాపురావు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. సిఎం కెసిఆర్, ఆయన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. బిజెపి నాయకులు సమస్యల పరిష్కారానికి తీవ్రస్థాయిలో ఉద్యమం చేస్తున్నారన్నారు. ట్రిపుల్ ఐటిలో ఫుడ్పాయిజన్తో విద్యార్థులు ఆసుపత్రి పాలైనా పట్టించుకోకపోవడం దారుణంగా ఉందన్నారు. భోజనం వండేందుకు కనీసం షెడ్లు కూడా లేవన్నారు. సమస్యలు చూపించేందుకు ట్రిపుల్ ఐటిలోకి కనీసం మీడియాను కూడా అనుమతించడం లేదన్నారు.

**ముఖ్యమంత్రి ఢిల్లీలో ఏం చేస్తున్నారు?**

రాష్ట్రంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం ఎక్కడా కనిపించడం లేదన్నారు. వారంతా ఎక్కడి వెళ్లారని ప్రజలు చర్చించుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. ట్రిపుల్ ఐటిలో సమస్యల పరిశీలించేందుకు వెళ్లిన ఎంపి సోయంబాపురావును ఎందుకు అరెస్టు చేశారన్నారు. ఆయన స్థానిక ఎంపిక అని, ఆయన పార్లమెంటు పరిధిలో సమస్యలు పరిష్కరించేందుకు కూడా ఆయన్ను అనుమతించరా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఎలాగూ వెళ్లరని, స్థానిక ఎంపి వెళ్లే అరెస్టు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజల కోసం ఢిల్లీ వెళ్లారా? ఆయన సొంత పనులకు వెళ్లారా అంటూ ధ్వజమెత్తారు.

పోలీసులు బిజెపి నాయకుల కాళ్లపై నుంచి కార్లు ఎక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి నాయకులకు చంపే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారంటూ దూయబట్టారు. భైంసా ఘటన రిపీట్ చేయాలని చూస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు ముఖ్యమంత్రికి భయపడటం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే సోయం బాపురావును విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణపై కేంద్రం కక్ష సాధింపు మానుకోవాలి

- కోలేటి దామోదర్గుప్త

**హైదరాబాద్ (గన్ఫౌండ్రి), జూలై 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభు త్వం, చేయూత నిచ్చి ఆదుకోవాల్సిపోయి, పక్షపాత ధోరణి అవలంబిస్తుందని తెలం గాణ రాష్ట్ర పోలీస్ గృహనిర్మాణ సంస్థ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త ఒక ప్రకటనలో ఆరోపించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆర్థికంగా బలోపేతంగా ఉండాలనే ఆలోచన విస్మరించి, కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వాలు లేని రాష్ట్రాలపై పక్షపాత ధోరణి అవలంబిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పగ్గాలు చేపట్టిన తరువాత రాష్ట్రాన్ని అభి వృద్ధి దిశలో తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, హరితహారం వంటి వినూత్న పథకాలతోపాటు, కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల వంటి భారీ నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాలను కూడా చేపట్టి, ప్రపంచ ఇంజనీరింగ్ చరిత్రలోనే ఒక అద్భుతంగా ప్రాజెక్టును తీర్చి దిద్దారన్నారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా రైతుబంధు, ఉచిత విద్యుత్, అట్టడుగు వర్గాల వారికి ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి ఎన్నో పథకాలను కేంద్రం నుంచి ఆర్థిక సహాయం లేకుండానే అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి సహజంగా రావాల్సిన ప్రాజెక్టులు రాన్వికుండా అడ్డుకుటున్నట్లు దుయ్యబట్టారు. ఐ.టి.ఐ.ఆర్ ప్రాజెక్టు తెలంగాణ గడప వరకు వచ్చి వెనక్కు పోయిం దన్నారు. ఐ.టి.ఐ.ఆర్ ప్రాజెక్టుపై కేంద్రాన్ని అడిగే దమ్ము ధైర్యం తెలంగాణ బిజెపి పార్లమెంట్ సభ్యులకు ఉందా అన్ని నిలదీశారు. బిజెపి పాలిత ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి ముఖ్యమంత్రి కెసిఆర్ను విమరి ్శంచడం సిగ్గు చేట్టు అన్నారు. అందుకు బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నట్లు తెలిపారు.

## 'దళితబంధు' సత్ఫలితాలను ఇవ్వడం మొదలైంది

ఆ పథకం ఫలితాలపై మంత్రి కెటిఆర్ హర్షం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 31:** తెలంగాణలోని దళితులను ఆరి ్థకంగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్ర తిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ దళితుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న దళితబంధు సత్ఫలితాలను ఇవ్వడం మొదలు పెట్టిందని కెటిఆర్ ట్వీట్ చేశారు. సామాజిక,ఆర్థిక వ్యవస్థలో అట్టడుగున ఉన్న నిరుపేదలను అభ్యున్నతి వైపు తీసుకెళ్లడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని కెటిఆర్ ఉద్ఘాటించారు.

**సోనూసూద్.. మీ స్ఫూర్తిని అలాగే కొనసాగించండి: కెటిఆర్ ట్వీట్**

బాలీవుడ్ నటుడు సోనూసూద్ బర్త్డే సందర్భంగా రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్వీట్ చేశారు. సోనూసూద్ భాయ్... మీకు జన్మదిన శుభాకాంక్షలు... మీరు మానవత్వంతో మీ పనిని కొన సాగించండి... మీ స్ఫూర్తిని కూడా అలాగే కొన సాగించండి అని కెటిఆర్ తన ట్వీట్లో పేర్కొన్నారు. మీకు మరింత శక్తి రావాలని కోరుకుంటున్నానని కెటిఆర్ తెలిపారు.

## దుబాయ్లో వరదలు.. తెలంగాణ వాసి మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 31:** దుబాయ్ల కురుస్తున్న భారీ వర్షాలకు వరదలు పోటెత్తాయి. ఫుజాయిరహ్ సిటీని వరద నీరు ముంచెత్తింది. ఆ సిటీలో నివాసం ఉంటున్న తెలంగాణ వాసి ఉప్పు లింగారెడ్డి(35) మృతి చెందాడు. మృతుడి స్వస్థలం మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామం. లింగారెడ్డి మృతి చెందిన విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు తోటివారు తెలియజేశారు. మృతుడికి భార్య శిరీష, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఉపాధి నిమిత్తం రెండు నెలల క్రితమే దుబాయ్కు లింగారెడ్డి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృత దేహాన్ని వీలైనంత త్వరగా సొంతూరు తెప్పించేలా చర్యలు తీసుకోవాలని లింగారెడ్డి తల్లి లక్ష్మీభాయ్,భార్య శిరీష రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డెడ్బాడీని స్వదేశానికి తీసుకురావడానికి కూడా తమ వద్ద అంత డబ్బు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## ఎపి, టిఎస్ఆర్టీసి మధ్య వీడని పిఎఫ్ చిక్కుముడి

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** ఏపి, టీఎస్ ఆర్టీసి మధ్య పీఎఫ్ చిక్కుముడి వీడటం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు ఏపి, తెలంగాణ రాష్ట్రాలుగా విడిపోయినా ఆ ట్రస్టు ఇంకా ఉమ్మడిగానే కొనసాగుతోంది. అలాగే, స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీం, స్టాఫ్ బెన్వెలంట్ ట్రస్టులు కూడా ఉమ్మడిగానే ఉన్నాయి. కాగా, ఉమ్మడిగా ఉన్న రూ.1300 కోట్ల పీఎఫ్ నిధిని టీఎస్ ఆర్టీసి వాడుకోవడంతో పీఎఫ్ కమిషనరేట్ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కానీ, ట్రస్టు ఛైర్మన్గా ఇప్పటికీ ఏపీఎస్ఆర్టీసీ కొనసాగుతున్నందున ఆ నోటీసలు ఏపీఎస్ఆర్టీసీ పేరు మీదనే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత వారం ఏపీ, టీఎస్ఆర్టీసి ఎండీలు గత వారం సమావేశమై తెలంగాణ ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు, నిధుల విభజనపై చర్చించారు.

ఏపీఎస్ ఆర్టీసి ప్రభుత్వంలో విలీనమైన నేపథ్యంలో ఈ రెండు కూడా మనుగడలో లేవు. వాటిని కూడా విభజించుకునే అంశంపై ఇరు రాష్ట్రాల ఆర్టీసి ఎండీల మధ్య చర్చలు జరిగినప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. దీంతో మరో నెలలో మరో సమావేశం ఏర్పాటు చేసుకుని వాటి విభజన ప్రక్రియ పూర్తి చేయాలనే నిర్ణయించారు. మరోవైపు, రెండు రాష్ట్రాల మధ్య తిరిగే ప్రయాణికులు చాలినన్ని ఆర్టీసీ సర్వీసులు లేక ప్రైవేటు బస్సులలో వెళుతున్నారనీ, రెండు ఆర్టీసీలకు రావాల్సిన ఆదాయాన్ని ప్రైవేటు ఆపరేటర్లు లబ్ది పొందుతున్నందున ఆర్టీసీ సర్వీసుల సంఖ్యను పెంచుకోవాల్సిన అవసరం ఉందని గత వారం ఇరు రాష్ట్రాల ఆర్టీసీ ఎండీల మధ్య జరిగిన సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ అధికారుల నుంచి ప్రతిపాదన వచ్చింది. అయితే, తమ వద్ద బస్సుల సంఖ్య పరిమితంగా ఉందని, కొత్త బస్సులు కొన్న తరువాత దీనిపై నిర్ణయం తీసుకుంటామని టీఎస్ఆర్టీసి ఎండి సజ్జన్నార్ పేర్కొన్నారు.

## 5న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు

పిసిసి అధ్యక్షుడు రేవంత్రెడ్డి

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** ఎఐసిసి పిలుపులో భాగంగా ఆగస్టు 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపట్టాలని పిసిసి అధ్యక్షుడు రేవంత్రెడ్డి పిలుపునిచ్చారని వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్కుమార్గౌడ్ తెలిపారు. పెరిగిన నిత్యావసర ధరలు, రికార్డు స్థాయిలో పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, ఆర్థిక మాంద్యం, నిరుద్యోగం, అగ్నిపథ్ అంశం, నిత్యావసర ధరలపై జిఎస్టి పెంపు తదితర అంశాలను నిరసిస్తూ గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలతో భారీ వరదల కారణంగా తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. 20 లక్షల ఎకరాలలో వివిధ రకాల పంటలు పాడయ్యాయన్నారు. దాదాపు రూ. 2000 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. అయినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఎలాంటి చలనం లేదన్నారు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయన్నారు. వదర బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయన్నారు. నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని వరదలలో మృత్యువాత పడిన కుటుంబాలాను ఆదుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో జిల్లాల స్థాయిలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులందరూ జిల్లా కేంద్రాలలో, నియోజకవర్గ కేంద్రాలలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాలన్నారు. రాష్ట్ర రాజధానుల్లో పిసిసి ఆధ్వర్యంలో పోరాట కార్యక్రమాలు ఉంటాయని, ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు రేవంతరెడ్డి, సిఎల్పి నేత భట్టి విక్రమార్కలు పాల్గొంటారని మహేష్ కుమార్గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.



## ప్రతి ఆదివారం 10 నిమిషాలు కేటాయించండి

ఇంటి పరిసరాలను శుభ్రపరిచిన మంత్రి హరీశ్రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 31:** డెంగీ నివారణకు ప్రజలంతా ప్రతి ఆదివారం 10 నిమిషాలు కేటాయించి ఇంటి పరిసరాలను శుభ్రపరుచుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్రావు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఆదివారం మంత్రి తన ఇంటి పరిసరాలను స్వయంగా శుభ్రపరిచారు. ఇంట్లోకి దోమలు రాకుండా చుట్టుపక్కల నిల్వ ఉన్న నీటిని తొలగించారు. మొక్కల తొట్టెలలో ఉన్న నీటిని తొలగించి వాటిని శుభ్రపరిచారు. మన ఆరోగ్యం మన చేతిలోనే ఉందని మంత్రి హరీశ్రావు అన్నారు. ప్రజలంతా ఇంటిలో ఉన్న నిల్వ ప్రాంతాలను శుభ్రపరుచుకోవాలని సూచించారు. పగటిపూట దోమలు కుట్టడమే డెంగీకి ప్రధాన కారణమన్న మంత్రి... డెంగీని ఉమ్మడిగా నివారించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు.

## ఉక్రెయిన్ విద్యార్థులు హామీ ఇచ్చి మరిపోయిన సిఎం కెసిఆర్

ఆందోళనలో వైద్యవిద్యార్థులు

బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చిన వైద్య విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉక్రెయిన్ నుంచి ఇరిగి వచ్చిన విద్యార్థుల చదువులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తామని సిఎం కెసిఆర్ హామి ఇచ్చినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా మెడిసిన్ చదువుతున్న విద్యార్థులు రాష్ట్రానికి వచ్చారన్నారు. యుద్ధంలో నలిగిపోయిన వారికి దేశానికి రప్పించేందుకు ప్రధాని మోడి వ్యక్తిగతంగా శ్రమపడ్డారన్నారు. ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చిన మెడిసిన్ విద్యార్థుల చదువులను ప్రభుత్వమే బరిస్తుందని ముఖ్యమంత్రి అసెంబీలలో ప్రకటన చేశారన్నారు. కానీ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఉక్రెయిన్ తిరిగి వచ్చిన మెడిసిన్ విద్యార్థుల భవిష్యత్తులపై ఎలాంటి సమావేశం నిర్వహించలేదన్నారు. దేశంలో ఎంబిబిఎస్ చదివేందుకు కోటి రూపాయల ఖర్చు అవుతుందని, భరించలేక ఉక్రెయిన్కు వెళ్లారన్నారు. గత ఐదు నెలలుగా విద్యార్థులు తమ భవిష్యత్తుపై ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ కేంద్రానికి లేఖ రాసి చేతులు దులుపుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ కోసం ప్రణాళికలు ప్రకటించకపోవడంతో విద్యార్థులు ఆందోళనలో ఉన్నారన్నారు. తిరిగిన వచ్చిన విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా ప్రభుత్వం తక్షణమే ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలన్నారు.

## రైతు ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే


**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** గోదావరి వరద ముంపుతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోకపోవడంతో అప్పుల పాలైన రైతులు చేసుకుంటున్న ఆత్మహత్యలన్ని ప్రభుత్వ హత్యలేనని సిఎల్పి నేత భట్టి విక్రమార్క అన్నారు. ఈ మేరకు ఆదివారం సిఎల్పి కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల గోదావరి వరదలు పోటెత్తడంతో తెలంగాణలో సుమారుగా 13లక్షల ఎకరాలకు పైగా పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, వరి, తదితర పంటలకు తీవ్ర నష్ట జరిగిందన్నారు. పంట నష్టం జరిగిన రైతులకు భరోసా ఇచ్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ప్రకటన చేయకపోవడంతోనే రైతులు మానసిక స్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలవైపు చూస్తున్నారు. నిర్మల్ జిల్లా ముథోల్కు చెందిన రైతు మంగారపు లక్ష్మణ్ అకాల వర్షాలతో తాను వేసిన పంట పూర్తిగా నీటి పాలు కావడంతో తీవ్ర నష్టపోయి, సాగు పెట్టుబడి చేసిన అప్పులు తీర్చడానికి మార్గంలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుందన్నారు. గోదావరి తీరం వెంబడి సాగు చేసిన రైతులు వరద ముంపు వల్ల తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం నుంచి ఎలాంటి భరోసా రాకపోవడంతో నిర్మల్ జిల్లాలోని లక్ష్మణ్ ఆత్మహత్యచేసుకున్నట్లుగానే మిగిలిన రైతుల దుస్థితి అలాగే ఉందన్నారు. ఇప్పటి వరకు వరదలు వచ్చి పంటలు మునిగిపోయి 15 రోజులు అవుతున్నా నష్టపరిహారం ప్రకటించలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు వారిని ఆదుకున్నామన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోవడం దారుణం అన్నారు. గోదావరి వరదలు ముంచెత్తి అకాల నష్టాలను అంచనా కోసం అధికారుల పంపించి ఎందుకు అంచనా వేయలేదని ప్రశ్నించారు. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలోకి పంపించి పంట నష్టం అంచనా వేయించి నివేదికను కేంద్రానికి అందించి కేంద్రం నుంచి నిధులు తీసుకుని వచ్చి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత టిఆర్ఎస్ ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఫసల్ భీమా యోజన, పంట నష్ట భీమా పథకం అమలు చేయకుండా రైతులను ప్రభుత్వం ఆగం చేయడం సరికాదన్నారు. పంటల భీమా పథకాన్ని కూడా వెంటనే అమలు చేసి ప్రకృతి వైపరిత్యాల వల్ల జరిగే నష్టం నుంచి రైతులను ఆదుకోవాలన్నారు.

**వరదలతో నష్టపోయిన రైతులకు భరోసా ఇవ్వని సర్కార్**

**పంట నష్టాన్ని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి: సిఎల్పి నేత భట్టి**

## ఎస్టీ రిజర్వేషన్లపై ప్రతిష్టంభన తొలగించండి

గిరిజన సంఘాల రౌండ్టేబుల్ సమావేశంలో నేతల డిమాండ్




రౌండ్టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రాంచందర్నాయక్, రాములు నాయక్ తదితరులు

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** ఎస్టీ రిజర్వేషన్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలభిస్తున్న ప్రతిష్టంభన తొలగించి వెంటనే రిజర్వేషన్లు అమలు చేసేలా చూడాలని రాష్ట్రంలోని వివిధ గిరిజన సంఘాల డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రాంచందర్ నాయక్ అధ్యక్షతన "ఎస్టీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరుగుతున్న ప్రతిష్టంభన" అనే అంశంపై రౌండ్టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి రాష్ట్రంలోని గిరిజన సంఘాలు, విద్యార్థి, యువజన, ఉద్యోగ సంఘాల నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపధికన 6శాతం నుంచి 10శాతం రిజర్వేషన్లు పెంచి అమలు చేయాలన్నారు. అలాగే 2017లో రాష్ట్ర ప్రభుత్వ శాసన సభ ఏకగ్రీకవంగా రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం పంపించిందని దాన్ని కేంద్రం వెంటనే అమోదించాలన్నారు. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు రావాల్సిన రిజర్వేషన్లను కోర్టుకేసులతో ముడి పెట్టకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. పది సంవత్సరాలకు ఒకసారి జనగణన చేస్తున్న నేపథ్యంలో పెరుగుతున్న ఎస్సీ, ఎస్టీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మ నాయక్, కిషన్సింగ్ రాథోడ్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్.మోహన్ సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ్లాల్నాయక్, బాబురావు నాయక్, పాల్గొన్నారు.

# మళ్లీ సాగు కష్టాలు

## వరదలతో మరోసారి విత్తేందుకు ఏర్పాట్లు

## పెట్టుబడి కోసం దిక్కులు చూస్తున్న రైతులు

## సాగుకు పెట్టుబడి రూ.1,100 కోట్లు

## రైతు బంధు సొమ్ము బకాయిలకు జమ

## మరోపక్క బకాయిల కోసం బ్యాంకుల వత్తిళ్లు

## అగమ్య గోచరంగా అన్నదాతల పరిస్థితి



**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** భారీ వర్షాలతో తెలంగాణ వ్యాప్తంగా పంటలు భారీ స్థాయిలో దెబ్బతిన్నాయి. దీంతో ప్రస్తుత వానాకాలం సీజనులో వరి, పత్తి, మిర్చి తదితర పంటలు మరోసారి వేయాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో మళ్లీ సాగు చేసేందుకు నాట్లు, విత్తనాలు, కూలీలు తదితర వాటికి దాదాపు 1,100 కోట్ల రూపాయల మేర అవసరం ఉంటుందని అంచనా. అతి భారీ వర్షాలు, వరదల నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రైతులు భూమి పదునులోకి వస్తుండడంతో నాట్లు, విత్తనాలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. అయితే మరోసారి విత్తేందుకు అవసరమైన విత్తనాలు, అందుకు కావాల్సిన పెట్టుబడి తమ వద్ద లేదని ఆందోళన చెందుతున్నారు. విత్తనాలు అందుబాటులో ఉన్నా అన్నీ ప్రైవేటులో కొనుగోలు చేయాల్సిందేనని రైతులు చెబుతున్నారు. భారీ వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఒక్క పత్తి పంట 8 లక్షల ఎకరాల్లో దెబ్బతింది. ఒక్కో ఎకరానికి రెండు పత్తి విత్త ప్యాకెట్లు అవసరం ఉండగా, దాదాపు 16 నుండి 17 లక్షల విత్తన ప్యాకెట్లు పట్టనున్నాయి. ఈ లెక్కన ఒక్క పత్తి విత్తనాలకే దాదాపు 120 కోట్ల రూపాయల వరకూ ఖర్చవుతుంది. సోయాబీన్ విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో వీటిని అధిక ధరలకు ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఒక్కో సోయాబీన్ విత్తనాల 30 కేజీల బస్తా 6,500 రూపాయలకు పైగా ధర పలుకుతోంది. అలాగే వరి, మిర్చి, కంది, పెసర, మినుము, కూరగాయలు తదితర వాటికి సైతం పెద్దఎత్తున పెట్టుబడి అవసరం ఉంది. మరోపక్క రైతు బంధు సొమ్ము కాస్తో కూస్తో వస్తే దాన్ని బ్యాంకులు పాత బకాయిలకు సంబంధించి వడ్డీల కింద జమ చేసుకున్నాయి. అంతేకాకుండా బకాయిలు చెల్లించాలని లేకుంటే జప్తు చేస్తామని రైతులను పలు బ్యాంకులు వత్తిడి తెస్తున్నాయి. దీంతో మరోసారి సాగు నిమిత్తం అవసరమైన పెట్టుబడి కోసం అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. దీనికి తగినట్లుగా రుణ మాఫీ కాకపోవడంతో బ్యాంకులు, సహకార సంఘాలు అన్నదాతలను దోచుకుంటున్నాయి. బ్యాంకుల వత్తిళ్లతో రైతులు నలిగిపోతున్నారు. పంటరుణాలకు సంబంధించిన బకాయిలకు ముక్కుపిండి మరీ వడ్డీలపై వడ్డీలు వసూలు చేస్తున్నాయి. వాయిదా మీరిని బకాయిలు ఉన్నాయనే పేరుతో బ్యాంకులు రైతులు కొత్త రుణాలు ఇవ్వడం లేదని పలువురు ఆందోళన చెందు తున్నారు. రుణాల మాఫీ అమలు కాకపోవడం తో పంట రుణాల బకాయిల వసూళ్ల కోసం పలు వాణిజ్య బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహ కార పరపతి సంఘాలు రైతుల పరువు తీస్తు న్నాయి. వడ్డీలు కట్టకపోయినట్లయితే భూములు వేలం వేస్తామని, ఇంట్లో చెంబు, గిన్నెలు బయట పడేస్తామని బెదిరింపులకు సైతం పాల్పడుతూ రైతులను ఆగమాగం చేస్తున్నాయి. 50 వేల రూపాయల లోపు రైతుల పంట రుణాలు మాఫీ చేయాల్సి ఉండగా, 1,027 కోట్ల రూపాయలను విడుదల చేయకపోవడంతో 37 వేల రూపా యలలోపు ఉన్న పంట రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయి. ఈ నిధుల విడుదలకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు బిల్లులు సమర్పిం చినా ఆర్థిక శాఖ వాటిని పక్కన పెట్టింది. ఈ విధంగానే రైతు రుణ మాఫీ నిమిత్తం బడ్జెట్‌లో ఈ మూడేళ్లలో 17 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 3 వేల కోట్ల రూపాయలను మాత్రమే ఆర్థికశాఖ విడుదల చేసినట్లు అధికా రులు చెబుతున్నారు. దీంతో అనుకున్న సమ యంలో, ఏకకాలంలో వ్యవసాయ రుణాలు మాఫీ చేయకపోవడంతో చక్రవడ్డీలు, అపరాధ వడ్డీ, లీగల్ ఫీజుల రూపంలో అన్నదాతలపై దాదాపు 13 వేల కోట్ల రూపాయల మేర అదనపు భారం పడుతోందని అంచనా. ఈ నేపథ్యంలో ఈ వానా కాలం సాగుకు సంబంధించి చేతిలో చిల్లిగవ్వ లేక పెట్టుడుల కోసం దిక్కులు చూస్తుండగా, రైతు బంధు సొమ్ములను కూడా బ్యాంకులు గద్దల్లా తన్నుకుపోయాయి. దీంతో ప్రస్తుత వానాకాలంలో మరోసారి సాగు నిమిత్తం అవసరమైన పెట్టుబడి కోసం దిక్కులు చూస్తున్నారు.

# భారత్‌లోను పెరుగుతున్న వైరస్ ఉధృతి

## గత 24 గంటల్లో 19,673 మందికి వైరస్, 45 మందిమృతి



**న్యూఢిల్లీ,జులై 31:** ప్రపంచదేశాలకు ధీటుగా భారత్‌లోనూ కరోనా కొత్తకేసులు వెలుగులోకి వస్తున్నాయి. గడచిన 24 గంటల్లో 19,673 మందికి వైరస్‌సోకి 45 మంది మృతిచెందారు. క్రియాశీలకేసులు కూడా 292 తగ్గాయి. మొత్తం క్రియాశీలకేసులు 1,43,676కి చేరాయి. గత 24 గంటల్లో 19,336 మందివైరస్‌నుంచి కోలుకున్నారు. మొత్తం రికవరీలు 4,33,49,778కి చేరుకున్నాయి. అలాగే కొత్తగా సంభవించిన 45 మరణాలతో కలిపి 5,26,357కి మరణాలు పెరిగాయి. ఇక మహారాష్ట్రలో 2087 మందికి సోకి నలుగురు చనిపోయారు. కేరళలో 1595 మందికిసోకి 8 మంది చనిపోయారు. కర్ణాటకలో 1886 మందికిసోకి ఒకరుచనిపోగా తమిళనాడులో 1548మందికిసోకింది. ఆంధ్రప్రదేశ్‌లో 341, ఉత్తరప్రదేశ్‌లో 630,పశ్చిమబెంగాల్‌లో 1113, ఢిల్లీలో 1333, ఒడిశాలో 981, రాజస్థాన్‌లో 309, గుజరాత్‌లో 1012, ఛత్తీస్‌ఘర్‌లో 658, మధ్యప్రదేశ్‌లో 228, హర్యానాలో 687, బీహార్‌లో 266,తెలంగాణలో 851, పంజాబ్‌లో 437, అస్సాంలో 520,జమ్ముకాశ్మీర్‌లో 703, ఉత్తరాఖండ్‌లో 288, జార్ఖండ్‌లో 199, హిమాచల్‌ప్రదేశ్‌లో 873, గోవాలో 125, మిజోరమ్‌లో 136,పుదుచ్చేరిలో 143, త్రిపురలో 214, చండీఘర్‌లో 157, మేఘాలయలో 101, సిక్కింలో 113 మందికి కొత్తగా కరోనాసోకినట్లు తేలింది.

క్రియాశీలకేసులు మొత్తం కేసుల్లో 0.33శాతం కాగా జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.48 శాతంగా ఉంది. అలాగే మొత్తంబాధితుల్లో మరణాలరేటు 1.20శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇక రోజువారి పాజిటివిటీరేటు 4.96శాతం కాగా వారం ప్రాతిపదికన చూస్తే 4.88శాతంగా ఉంది. ఇక ఇప్పటి వరకూ దేశంలో మొత్తం 203 కోట్ల కరోనాటీకా డోసులు వేసినట్లు వెల్లడి అయింది.

# కేరళలో మంకీపాక్స్ బాధితుడి మృతి

## భారత్‌లో తొలి మరణం!

**తిరువనంతపురం, జులై31:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో మంకీపాక్స్ అనుమానిత కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ సమయంలో కేరళలో మంకీపాక్స్ మరణం కలకలం రేపుతోంది. ఇటీవల యుఎఇ నుంచి వచ్చిన యువకుడు (22)శనివారం మృతి చెందగా అతనికి పదిరోజుల క్రితమే అక్కడ మంకీపాక్స్‌గా నిర్ధారణ అయిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. దీంతో అతడి నమూనాలను మరోసారి పరీక్షకు పంపించిన కేరళ ఆరోగ్యశాఖ అధికారులు అతడి మృతికిగల కారణాలను విశ్లేషిస్తున్నట్లు వెల్లడించారు. దీనిపై కేంద్ర ఆరోగ్యశాఖ అధికారిక ప్రకటన చేయనప్పటికీ దీన్ని దేశంలో తొలి మంకీపాక్స్ మరణంగా భావిస్తున్నారు. కేరళలోని త్రిసూర్‌కి చెందిన ఓ యువకుడు జులై 21న యుఎఇ నుంచి భారత్‌కు చేరుకున్నాడు. అనంతరం జ్వరం, తలనొప్పి ఎక్కువ కావడంతో జులై 27న ఆసుపత్రిలో చేరాడు. అతని శరీరంపై మంకీ పాక్స్ లక్షణాలు లేకపోవడంతో ఆ దిశగా చికిత్స అందించలేదు. అయితే శనివారం ఆ యువకుడు మృతి చెందాడు. అనంతరం అతడికి యుఎఇలో జులై 19నే మంకీపాక్స్ సోకిన విషయాన్ని మృతుడి కుటుంబ సభ్యులు అధికారులకు వెల్లడించారు. యుఎఇ నుంచి భారత్‌కు బయలుదేరే ముందు వచ్చిన మంకీపాక్స్ పరీక్ష ఫలితాన్ని వైద్యులకు అందించారు. దానిని మరోసారి నిర్ధారించుకునేందుకు కేరళ ఆరోగ్యశాఖ అధికారులు మృతుడి నమూనాలను స్థానిక వైరాలజీ ల్యాబ్‌కు పంపించారు. యువకుడి మృతదేహాన్ని మంకీపాక్స్ ప్రొటోకాల్‌కు అనుగుణంగానే ఖననం చేసిన అధికారులు అతడి ప్రైమరీ కాంటాక్టులను పర్యవేక్షణలో ఉంచారు. ఇదే విషయంపై మాట్లాడిన కేరళ ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ యువకుడిలో మంకీపాక్స్ లక్షణాలేవీ కనిపించలేదన్నారు. ఇది కొవిడ్ మాదిరి ప్రాణాంతకమైన వైరస్ కాదు. కానీ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. మరణాల రేటు తక్కువే. అయినప్పటికీ ఆ యువకుడు మృతి చెందడానికి గల కారణాలను విశ్లేషిస్తున్నాం అని వెల్లడించారు. దీంతోపాటు అతడికి మంకీపాక్స్ పాజిటివ్ వచ్చిన విషయాన్ని యుఎఇ అధికారులు తెలియజేయకపోవడంపై ఉన్నతస్థాయి విచారణ జరుపుతామని వీణా జార్జ్ అన్నారు. ఇదిలా ఉంటే భారత్‌లో ఇప్పటివరకు నాలుగు మంకీపాక్స్ కేసులు నమోదుకాగా అందులో మూడు కేరళలోనే ఉన్నాయి. మరోవైపు దేశంలో మంకీపాక్స్ బారిన పడిన తొలివ్యక్తి పూర్తిగా కోలుకున్నట్లు కేరళ ఆరోగ్యశాఖ ప్రకటించింది. తిరువనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్న అతడికి జులై 14న మంకీపాక్స్ పాజిటివ్‌గా నిర్ధారణ కాగా తాజాగా అతడు పూర్తిగా కోలుకున్నాడు. ఆఫ్రికాలో ఇప్పటికే మూడు మరణాలు చోటుచేసుకోగా తాజాగా భారత్‌లో మంకీపాక్స్ తొలి మరణం సంభవించింది. స్పెయిన్‌లో రెండు, బ్రెజిల్‌లో ఒక మంకీపాక్స్ మరణం నమోదైన విషయం తెలిసిందే.

# బెస్ట్ కమర్షియల్, రెసిడెన్షియల్ డెస్టినేషన్‌గా హైదరాబాద్

- రాష్ట్ర జిడిపిలో మూడింట రెండు వంతుల వాటాను కలిగిన పట్టణాలు
- మౌలిక వసతుల అభివృద్ధి, జీవన నాణ్యతలో గుణాత్మకవృద్ధి
- 10 శివారు మున్సిపాలిటీలను జిహెచ్‌ఎంసితో అనుసంధానం కోసం 104 కారిడార్లలో రహదారుల నిర్మాణం
- నగరాలు, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి అధికారులకు, పాలక మండళ్లకు దిశానిర్దేశనం చేస్తున్న సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, జులై 31 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రణాళిక యుతంగా అమలు చేస్తున్న మౌలిక వసతుల అభివృద్ధి, విస్తరణ పనులతో ప్రస్తుతం రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు ప్రగతిశీల కేంద్రాలు మారాయి. ప్రజల భవిష్యత్తు అవసరాలను దృష్టిలతో ఉంచుకుని అభివృద్ధి పనులను చేపట్టేందుకు యుఎల్‌బి సంఖ్యను 69 నుంచి 142కు ప్రభుత్వం పెంచింది. మౌలిక వసతుల అభివృద్ధి, జీవణ నాణ్యతలో గుణాత్మకాభివృద్ధి తెలంగాణలో పట్టణాలు, నగరాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా నగరాలు, పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి అధికారులు, పాలకమండళ్లకు సిఎం కెసిఆర్, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ను దిశానిర్దేశనం చేస్తున్నారు. రాష్ట్ర జిడిపిలో మూడింత రెండు వంతులు వాటా పట్టణాల నుంచి వస్తుంది. అంతేకాకుండా ప్రస్తుతం హైదరాబాద్ నగరం బెస్ట్ కమర్షియల్, రెసిడెన్షియల్ డెస్టినేషన్‌గా మారిందని చెప్పొచ్చు. 10శివారు మున్సిపాలిలను జిహెచ్‌ఎంసితో అనుసంధానం చేసేందుకు 104 కారిడార్లలో రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్నారు.

ఇప్పటికే 142 యుఎల్‌బిల కింద ఉన్న మొత్తం వైశాల్యం రాష్ట్ర భూభాగంలో మూడు శాతం కంటే తక్కువగా ఉన్నప్పటికీ జిడిపిలో మాత్రం రెండు వంతుల వాటాను కలిగి ఉన్నాయి. పౌరుల జీవన నాణ్యత, సౌలభ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. గుర్తింపుగా వరుసగా ఆరు సంవత్సరాలుగా జీవన నాణ్యత సూచికలో దేశంలో అతుత్యత్తమ నగరంగా హైదరాబాద్ నగరం నిలిచంది. కొనుగోలు శక్తి, భద్రత, ఆరోగ్య సంరక్షణ, జీవనవ్యయం, ఆస్తిధర నుంచి ఆదాయ నిష్పత్తి వాతవ రణ సూచిలో హైదరాబాద్ నెంబర్ వన్‌గా కొనసాగుతుంది. జీవన నాణ్యత, ఆర్థిక పోటీతత్వానికి సంబంధించి ప్రపంచంలోని మొదటి 30ఉత్తమ నగరాల్లో హైదరాబాద్‌ను చేర్చేందుకు ప్రభుత్వంకృషిచేస్తుంది. 2021లో 24312 యూనిట్ల అమ్మకాలతో 142శాతం వృద్ధి సాధించింది.

అర్బన్ ఇన్‌ఫ్రా కార్యాక్రమంలో భాగంగా ఎస్ఆర్‌డిపి కింద రూ.671.19కోట్లు, సిఆర్‌ఎంపి కింద రూ.293.93కోట్లు, హెచ్‌ఆర్‌డిసిఎల్ కింద రూ.114.97కోట్లు మౌలిక వసతుల పనులను పూర్తిచేసింది. ఎస్ఎన్‌డిపి కింద రూ.735కోట్లతో జిహెచ్‌ఎంసి పరిధిలో 37 పనులు, రూ.231 కోట్లతో శివారు మున్సిపాలిటీలలో 21 పనులను చేపట్టింది. అదేవిధంగా యుఎల్‌బిలలలో పట్టణ ప్రగతి కింద రూ.3434కోట్లు మంజూరు చేసింది. కొత్తగా 2254 అదనపు పారిశుధ్య వాహనాల కొనుగోలుతో జిహెచ్‌ఎంసి మినహా యుఎల్‌బిలలో మొత్తం వాహనాల సంఖ్య 4882 చేరగా రోజుకు 4295 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నారు. యుఎల్‌బి చేపట్టిన 139 ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌లు, 103చోట్లనిర్మాణ పనులు, 734 వైకుంట దామాలుతో పాటు రూ.100.22 కోట్లతో ఓఆర్ఆర్‌తో పాటు అన్ని కూడళ్ళ, సర్వీస్ రోడ్ల వెంట ఎల్ఈడి లైటింగ్‌ను పూర్తిచేశారు.

అభివృద్ధి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నానక్‌రాంగూడ నుంచి టిఎస్‌పిఎ వరకు, ఓఆర్ఆర్,నార్సింగ్ నుంచి కొల్లూరు వరకు ఉన్న సర్వీస్ రోడ్డును ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రహదారి నుంచి నాలుగు లైన్లుగా విస్తరిస్తున్నారు. రూ.312కోట్లతో అదే మార్గంలో, సోలార్ ప్యానెల్ పైకప్పులతో 21కిలోమీటర్ల పొడవైన సైక్లింగ్ ట్రాక్‌నుకూడా నిర్మిస్తున్నారు. దీనికి 42 కిలోమీటర్లు సర్కార్‌టా అభివృద్ధి చేస్తున్నారు. జవహర్ నగర్‌లో ప్రస్తుతం ఉన్న 19.8 మెగావాట్లా వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ సామర్థ్యాన్ని 48మెగావాట్లకు పెంచగా, దుండి గల్‌లో 14.5 మెగావాట్ల డబ్ల్యుటిఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఫత్తులా గూడలో 500టిపిడి సామర్థ్యం గల రెండవ సి అండ్ డి ప్లాంట్‌ను ప్రారంభించారు. హైదరాబాద్ పరిధిలో మురుగునీటి సామర్థ్యం 772 ఎంఎల్‌డి నుంచి 2029 ఎంఎల్‌డికి పెంచేందుకు 31 ఎస్‌టిపిల నిర్మాణాన్నిన ప్రారంభించారు. మొదటి దశంలో 883 ఎంఎల్‌డి సామర్థ్యంలో పనులు ప్రారంభం అయ్యాయి. క్యాపిటల్ ఇంటెన్సీవ్ పనులను చేపట్టేందుకు జిహెచ్‌ఎంసి రూ.5983 కోట్లు రుణాల పొందగలిగింది. జిహెచ్‌ఎంసి సొంత వనరులతో రూ.8965 కోట్ల పనులు చేపడుతుంది. ప్రణాళికయుతంగా ప్రభుత్వం చేపడుతున్న పనులతో తెలంగాణ నగరాలు, పట్టణాలు ప్రస్తు తం ఆర్థికాభివృద్ధికి, ఉత్పత్తికి, ఉపాధికి అనువైన నిలయాలుగా మారుతున్నాయి.



# భక్తులతో స్నేహపూర్వకభావం

## టిటిడి సేవలపై కొనియాడిన మహారాష్ట్ర ఎంపి సంజయ్‌జాదవ్

**తిరుమల,జులై 31 ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తులతో ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం స్నేహ పూర్వక వాతావరణంలో సేవలందిస్తోందని మహారాష్ట్ర పర్బని ఎంపి సంజయ్‌జాదవ్ పేర్కొన్నారు. ప్రపంచంలోని హిందువుల దర్శనీయ స్థలంగా తిరుమల వర్ధిల్లుతోందన్నారు. ఆదివారం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి ఛత్రపతి శివాజీ ప్రతిమను బహుకరించారు. ఇటీవలకాలంలో తిరుమలకు మహారాష్ట్ర భక్తులు వస్తుంటే ఛత్రపతి శివాజీప్రతిమ వాహానాన్ని అడ్డుకున్నారనే ఆరోపణలపై మహారాష్ట్ర ఎంపి జాదవ్ తిరుమలకు వచ్చారు. ఇక్కడ మీడియాప్రతినిధులతో మాట్లాడుతూ ఎవరైనా యాత్రికులు, భక్తులు తమతమ వాహానాలపై పార్టీ జెండాలు,రాజకీయనేతల ఫోటోలతో వస్తే వాహానాలకు ఉన్నవాటిని తొలగించడం సబబేఅని, అయితే అలిపిరి వద్ద భద్రత సిబ్బంది ఛత్రపతిశివాజీ ప్రతిమను తొలగించలేదన్నారు. యాత్రికులు సంతోషంగా తిరమలను సందర్శించాలని, శ్రీవారి సేవలో తరించాలని ఎంపి జాదవ్ కోరారు. మహారాష్ట్రకు చెందిన రమాకాంత్‌జీవ్యాస్‌మహరాజ్ మాట్లాడుతూ తిరుమలలో మూడురోజులు బసచేశామని, ఇక్కడ ఎలాంటి అసమానతలు లేవని, దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికులను సమానంగా చూస్తున్నట్లు వివరించారు. హిందూ సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మనమందరం చేతులు కలపాలని కోరారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మహారాష్ట్ర భక్తుడు చేసిన తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న టిటిడి పాలకమండలి సభ్యులు మిలింద్ నర్వేకర్ ఇఒ ఏవి ధర్మారెడ్డికి ఛత్రపతి శివాజీ ప్రతిమను బహుకరించారు.

# ఆగస్టు15న ప్రతి ఇంటిపైనా

# జాతీయ జెండాను ఎగరేయాలి



- ఆగస్టు2న ఢిల్లీలో పింగళి వెంకయ్య శతజయంతి ఉత్సవాలు, పోస్టల్‌స్టాంప్ విడుదల
- ఢిల్లీలో తిరంగా యాత్ర, 9 నుంచి 13వరకు ప్రభాతబేరీలు
- అమరగాయకుడు ఘంటసాల శతాబ్ది ఉత్సవాలు కేంద్రం నిర్వహిస్తోంది: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**విజయవాడ,జులై 31,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయుల సంఘటిత,జాతీయ స్ఫూర్తికి చిహ్నాంగా ఆగస్టు15న ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాను ఎగరవేయాలని కేంద్ర సాంస్కృతిక ,పర్యాట అభివృద్ధిశాఖా మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపును ఇచ్చారు. 75వ భారత స్వాతంత్య్ర దినోత్సవాల సందర్భంగా ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.భారతీయుల్లో బలీయంగా ఉన్న జాతీయ స్ఫూర్తిని ఈ కార్యక్రమం సందర్భంగా విశ్వవ్యాప్తం చేయాలన్నారు.

విజయవాడతో పాటుగా, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య స్వగ్రామం కృష్ణాజిల్లా భట్లపెనమర్రు తదితర ప్రాంతాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య శతజయంతి సందర్భంగా ఆగస్టు2న ఢిల్లీ వేదికగా పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆయన స్మారకార్థం పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరిస్తామన్నారు. పింగళి రూపొందించిన జాతీయ జెండా ప్రదర్శన, ఆయన కుటుంబ సభ్యులతో ప్రధాని మోడీ బేటీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్యఅతిథిగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఆగస్టు2న ఢిల్లీలో తిరంగా యాత్ర, 9 నుంచి 13వరకు ప్రభాతబేరీల పేరిట ప్రతి పల్లె,పట్టణం, నగరాల్లో ప్రదర్శనలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని రాజకీయ పార్టీలను కోరామన్నారు.

దేశ విభజన సందర్భంగా ఆగస్టు14వ తేదిన పెద్ద ఎత్తున మారణ హోమం జరిగిందన్నారు. ఆ రోజు ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. జెండా రూపశిల్పి వెంకయ్యకు భారత రత్న ఇవ్వాలనే డిమాండ్ ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ప్రతిపాదన వచ్చి నట్లు తనకు అవగాహనలేదన్నారు.ఈ అంశాన్ని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

తెలుగువారు గర్వించతగిన అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు అన్నారు. స్వాతంత్య్రసంగ్రామంలో జాతీయ స్ఫూర్తిని కలిగించేందుకు ఆయన పాడిన పాటలు మరువలేనివన్నారు. స్వయంగా స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొని జైలుశిక్షను అనుభవించిన ఘనత ఆయనదన్నారు. త్వరలో ఆ నేపథ్య గాయకుడు ఘంటసాల శతాబ్ది ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వమే నిర్వహించనుందన్నారు. దేశ సమగ్రత,సమైక్యత కోసం ప్రజలంతా సమిష్టిగా శ్రమించాలన్నారు.

# మంచికథ దొరికితే బింబిసారుడు-2లో ఎన్టీఆర్!

**తిరుమల,జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** మంచికథ దొరికితే సోదురుడు జూనియర్ ఎన్టీఆర్‌తో కలసి నటించే అవకాశం వుందని, అంతేగాక బింబిసార-2లో ఎన్టీఆర్ నటిస్తారని సినీనటుడు కల్యాణ్‌రామ్ తెలిపారు. తాను నటుడుగా నటించిన సోషియో ఫాంటసీ చిత్రం "బింబిసార"ఈనెల 5న విడుదల అవుతోందని అన్నారు. ఈ చిత్రం థియేటర్లలో చూడవలసిందనేనని, చిన్నప్పుడు చందమామ కథలు వింటూ, చదువుతూ పెరిగానని అన్నారు. ఇలాంటి నేపథ్యంలో వచ్చిన సినిమాలు చూసి ఆనందించేవాడినని, సోషియా ఫాంటసీ చిత్రాల్లో నటించే అవకాశం నాకూ వస్తే బాగుంటుందనుకునేవాడిననిఅన్నారు. అలా నాకలను నిజం చేసుకునేలా దర్శకుడు వశిష్టకు కృతజ్ఞతలు తెలిపాడు కల్యాణ్‌రామ్. కేథరిన్, సంయుక్త మేనన్ కథానాయికలుగా చిత్రం ఆగస్టు 5న విడుదలవుతోందన్నారు. సోషియాఫాంటసీ చిత్రం కావడంతో ప్రేక్షకులు కూడా ఆదరిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివా రం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కల్యాణరామ్ అనుచరులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఆలయంలో టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అంద జేశారు. చిత్రం విడుదలకు ముందు శ్రీవారిని దర్శించుకోవడం సంతోషంగా వుందన్నారు.



# పవిత్రోత్సవాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో నేడు విడుదల చేయనున్న టిటిడి

**తిరుమల, జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** కరోనా తగ్గముఖం పట్టిన తరువాత ఏడుకొండల స్వామి ఆలయంలో ఎంతో పవిత్రంగా, భక్తితో గృహస్థ భక్తుల మధ్య నిర్వహించనున్న పవిత్రోత్సవాలకు సంబంధించి టిక్కెట్లను ఆన్‌లైన్‌లో నేటి ఉదయం (సోమవారం) 10గంటలకు టిటిడి విడుదల చేస్తోంది. ఆగస్టు 8నుంచి 10వతేదీ వరకు మూడు రోజులు పవిత్రోత్సవాలు ఆగమోక్తంగా ఆలయంలో జరిపించనున్నారు.

ఆలయంలోపల సంపంగి ప్రాకారంలోని కల్యాణ మండపంలో మూడురోజులు పవిత్రోత్సవాలు జరుగుతాయి. మూడురోజులకు సంబంధించి 600 టిక్కెట్లు విడుదల చేస్తోంది, 2,500 రూపాయలు చెల్లించి భక్తులు టిక్కెట్ బుక్ చేసుకోవాలి. టిక్కెట్లు పొందిన భక్తులు పవిత్రోత్సవాలు జరిగే మూడు రోజులు స్నపనతిరు మంజనంలో, చివరిరోజు పూర్ణాహుతిలో పాల్గొనవచ్చు. పవిత్రోత్సవాల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో, ఉదయం 7గంటలకు వైకుంఠం-1 క్యూకాంప్లెక్స్ వద్దకు చేరుకోవాలి.



టిక్కెట్‌తోబాటు ఒరిజనల్ ఫోటోగుర్తింపు కార్డు తీసుకురావాలి. భక్తులు పవిత్రోత్సవాల టిక్కెట్లకు ఆన్‌లైన్‌లో "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుపతిబాలాజి. ఎపి. జివోవి.ఇన్" వెబ్‌సైట్‌ను సందర్శించాలి. కాగా ఆగస్టు 8వతేదీ నుంచి 10వరకు మూడురోజులు జరిగే పవిత్రోత్సవాల్లో ఆర్జితసేవలైన ఆగస్టు 9న అష్టదళపాదపద్మారాధన, ఇక 8నుంచి 10వతేదీ వరకు మూడురోజులు వరుసగా స్వామివారికి జరిగే కల్యాణోత్సవం,ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు చేశారు.

# మాచర్ల నియోజకవర్గం ట్రైలర్ లాంచ్

నితిన్ మాస్, కమర్షియల్ ఎంటర్‌టైనర్ మాచర్ల నియోజకవర్గం. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన చార్ట్‌బస్టరన పాటలు , మాచర్ల యాక్షన్ దమ్కీ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచాయి.. గుంటూరులోని బ్రాడీపేటలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. బ్లాక్ బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..ఈ వేడుకలో నితిన్‌తోపాటు కృతిశెట్టి, కేథరిన్ థ్రెస్సా, సుధాకర్‌రెడ్డి, నికితా రెడ్డి, సముద్రఖని, కాసర్ల శ్యామ్, జానీ మాస్టర్ పాల్గొన్నారు.. ట్రైలర్ పవర్ ప్యాక్డ్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా మైండ్ బ్లోయింగ్ అన్పించింది. నితిన్, కృతిశెట్టి లవ్లీ ఎంట్రీతో కూల్‌గా మొదలైన ట్రైలర్ వెన్నెల కిశోర్, రాజేంద్రప్రసాద్, మురళీ శర్మ పంచిన హాస్యంతో పర్ఫెక్ట్ వినోదం అందిం



చింది.. కలెక్టర్ సిద్ధార్ధరెడ్డిగా నితిన్ ఈచిత్రంలో కన్పించారు. రాజప్పగా సముద్రఖని విలన్ ఎంట్రీ అదిరిపోయేలా ఉంది. నితిన్ క్యాజువల్స్‌లో స్టన్నింగ్ కన్పిస్తూనే ఇన్‌బిల్ట్ ఊర మాస్ క్యారెక్టరైజేషన్ బ్రిలియంట్‌గా అన్పించారు. డైలాగులు అదిరిపోయాయి.. శ్రేష్ఠ్ మూవీస్ ప్రొడక్షన్ వాల్యూసన మైండ్ బ్లోయింగ్‌గా ఉన్నాయి.. ప్రసాద్ మూరెళ్లసినిమాటోగ్రఫీ రిచ్‌గా ఉంది.. మహతిస్వరసాగర్ నేపథ్యసంగీతం అలరించింది.. ఆగస్టు 12న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. హీరో నితిన్ మాట్లాడుతూ, ప్రేక్షకుల ఎనర్జీ చూస్తుంటే ఈచిత్రం కచ్చితంగా హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. ఇండ్రస్టీకి వచ్చి ఇరవై ఏళ్లు అవుతోందని, మీ ఆదరణ, ప్రేమ లేకపోతే ఈ ప్రయాణం జరిగేది కాదన్నారు. మీ ప్రేమ ఎపుడూ ఇలాగే ఉండాలన్నారు..ఆగస్టు 12న సినిమా రాబోతోందన్నారు.. సినిమాలోని పాటలను హిట్ చేశారని, అలాగే చిత్రాన్ని కూడ హిట్ చేయాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనిల్‌రావిపూడిగారికి థాంక్స్ అని తెలిపారు. కృతిశెట్టి, కేథరిన్‌థ్రెస్సాలతో పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. సంగీత దర్శకుడు సాగర్ మంచి పాటలు, నేపథ్య సంగీతం ఇచ్చారని తెలిపారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ, ట్రైలర్ చూస్తుంటే ఈచిత్రం కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందని అన్పిస్తోందన్నారు. ఈ మధ్యకాలంలో ఇంత మాస్ యాక్షన్ చూడలేదన్నారు.. కార్యక్రమంలో కృతిశెట్టి, సముద్ర ఖని, కేథరిన్ థ్రెస్సా, జానీ మాస్టర్ తదితరులు మాట్లాడారు.



## సౌత్‌వైపు ఫోకస్!

అందాల భామ జాన్వీకపూర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వటానికి సమయం ఆసన్న మైందని తెలుస్తోంది. ఒకవైపుబాలీవుడ్‌లో నటిస్తూనే సౌత్‌వైపు ఆమె ఫోకస్ పెట్టబోతోందని సమాచారం.. ఈమేరకు ఆమె తండ్రి బోనీకపూర్ కూడ లైన్‌క్లియర్ చేశారని సమాచారం.. ఇదిలా ఉంటే సౌత్‌లో పెద్ద ప్రాజెక్టుల కోసం చూడాలని ముంబైలోని తన మేనేజర్లకు జాన్వీ ఆదేశించిందని తెలిసింది.. అయితే తెలుగు తెర విషయానికొస్తే జాన్వీ ఏ హీరో సరసన ఎంట్రీ ఇవ్వబోతుందో తెలియాల్సి ఉంది..కాగా మొదట్లో జాన్వీ దక్షిణాదివైపు అంతగా ఆసక్తి చూపించలేదు.. కానీ ఇపుడు పరిస్థితులు మారాయని తెలుస్తోంది..పైగా ఇపుడు తెలుగు సినిమారేంజ్ దేశవ్యాప్తంగా పెరిగి పోవటం తో దక్షిణాది సామర్థ్యాన్ని ఆమె అర్థం చేసుకుందనే టాక్ విన్పిస్తోంది.. అందుకే ఆమె తెలుగు ప్రాజెక్టులకు సైన్ చేయాలను కుంటున్నట్టు సమాచారం.. పైగా ఇపుడామె తెలుగు స్క్రిప్టులను కూడ వింటోందని తెలిసింది.

# ప్రొఫెసర్ విశ్వామిత్ర..



శ్రీలక్ష్మి ప్రసన్న పిక్చర్స్ , మంచు ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై కలెక్షన్ కింగ్ మోహన్, మంచులక్ష్మి నిర్మిస్తున్న చిత్రం అగ్నినక్షత్రం.. ఇటీవలే ఈసినిమా టైటిల్ ను రివీల్ చేసిన సంగతి తెలిసిందే.. తాజాగా ఆదివారం డాక్టర్ మంచు మోహన్‌బాబు ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు. ఈచిత్రంలో ప్రొఫెసర్ విశ్వామిత్రగా ఆయన నటిస్తున్నారు.. తన ఆలోచనలతో, ఆదర్శాలతో కొండలను సైతం కదిలించగల, డాషింగ్ డైనమిక్ సైక్రియాట్రిస్ట్ , ప్రొఫెసర్ ..గంభీరమైన లుక్‌తో మోహన్ బాబు ఓ డిఫరెంట్ క్యారెక్టర్‌తో ఈసినిమాలో అలరించబోతున్నారని చూస్తే తెలుస్తోంది.. తొలిసారిగా డాక్టర్ మోహన్ బాబు ,ఎవర్‌చార్మింగ్ మంచు లక్ష్మిప్రసన్న కలిసి తెర పంచుకుంటున్న ఈచిత్రంలో విలక్షణ నటుడు సముద్రఖని కీలక పాత్రలోనటిస్తున్నారు. మలయాళంలో విభినన పాత్రలు పోషించిన మలయాళ నటుడు సిద్ధిక్ విలన్‌గా నటిస్తున్నారు. చైత్ర శుక్ల ద్వితీయ ముఖ్యపాత్రలో , విశ్వంత్ కథా నాయకుడిగా, జబర్దస్త్ మహేష్ వంటి భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈచిత్రానికి ప్రతీక్ ప్రజోష్ దర్శకత్వం వహిస్తున్నారు.. లిజో కెజోస్ సంగీతం అందిస్తున్నారు.

# 'దోచేవారెవరురా' టీజర్ రిలీజ్

ఐక్యూ క్రియేషన్స్ బ్యానర్‌పై బొడ్డు కోటేశ్వరరావు నిర్మాతగా సీనియర్ దర్శకుడు శివనాగేశ్వరరావు తెరకెక్కిస్తున్న చిత్రం 'దోచేవారెవరురా'. ఇప్పటికే దర్శకుడు రాంగోపాల్‌వర్మ చేతులమీదుగా విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. దీంతోపాటు లిరికల్‌సాంగ్‌కు కూడ



ప్రేక్షకులనుంచి స్పందనవచ్చింది. తాజాగా ఈచిత్రం నుంచి మరోఅప్‌డేట్ ఇచ్చారు.. దర్శకధీరుడు రాజమౌళి చేతులమీదుగా టీజర్‌ను విడుదల చేశారు.అనంతరం రాజమౌళి మాట్లాడారు.. తాను శివనాగేశ్వరరావు గారిసినిమాల్లోని కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్‌ను బాగా ఎంజాయ్ చేస్తానని అన్నారు. ఆయన తెరకెక్కిస్తున్న ఈచిత్రం కూడ అంటే ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందని నమ్ముతున్నానని అన్నారు. ఈసినిమా టీజర్ విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు..అన్ని కార్యక్రమాలుపూర్తిచేసి ఆగస్టులోనే సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. త్వరలోనే వివరాలు తెలియజేస్తామన్నారు.

స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న చిత్రం సీతారామం.. వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై స్టార్ ప్రొడ్యూసర్ అశ్వినీదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రంపై ప్రేక్షకుల్లోభారీ అంచనాలు ఉన్నాయి. ఆగస్టు 5న ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా హీరోయిన్ మృణాల్‌ఠాకూర్ మీడియాతో ఈచిత్రం విశేషాలను పంచుకున్నారు..

## ఇలాంటి కథలు రేర్‌గా వస్తుంటాయి

**మీ కెరీర్ సీరియల్‌తో మొదలైంది.. ఇపుడు పాన్‌ఇండియా మూవీ చేయటం ఎలా అన్పిస్తోంది?**
నా మొదటి సీరియల్ బాలీవుడ్‌లో కుంకుమభాగ్య ..అ ది అన్ని భాషల్లో డబ్ అయ్యింది.నాకు మంచి పేరు తెచ్చిపెట్టింది.. ఇలా తెలుగులో వైజయంతీ మూవీస్ బ్యానర్‌లో హీరోయిన్‌గా చేస్తానని అనుకోలేదు. అందులోనూ దుల్కర్ సల్మాన్ హీరోగా, అశ్వనీదత్ నిర్మాతగా చేస్తున్న సినిమా నాకు ఇదో గొప్ప అచీవ్‌మెంట్.

**సీత పాత్రకు దర్శకుడు మిమ్మల్ని ఎలా ఎంపిక చేశారు?**
హిందీ జర్సీ రీమేక్ షూటింగ్ జరుగుతుండగా నేను చండీగర్‌లో ఉన్నాను.. హనుగారు ఫోన్‌చేసి ఒకసారి కలవాలన్నారు. అలా ముంబైలో కాఫీషాప్‌లో కలిశాం.. ఆ తర్వాత పూర్తి కథను ఆఫీసులో విన్నా... ఆయన నేరేషన్ చేసే విధానం నా ఎగ్జయిట్‌మెంట్ చూసి వెంటనే ఫిక్స్ చేశారు..

**మహానటి సినిమాచూశారట కదా?**
నా మొదటిసినిమా లవ్ సోనియా.. ఫిలింఫెస్టివల్‌లో మెల్‌బోర్న్‌లో జరుగుతుండగా, అక్కడ నాగ్‌అశ్విన్‌గారు కలిశారు.అక్కడ మహానటి సినిమా గురించి నాగ్ వచ్చారు. అందులో కీర్తిసురేష్ అద్భుతంగా నటించింది.. అలా నాగ్ గారు పరిచయం వైజయంతీ ఫిలింస్‌లో నేను భాగమయ్యాను..

**ఆ తర్వాత సినిమాలు చేయకపోవటానికి కారణం?**
లవ్ సోనియా హిట్ తర్వాత కొంతకాలం గ్యాప్ వచ్చింది. మా అమ్మగారు ఏదైనా సీరియల్ చేయవచ్చు కదా అన్నారు.. నాకు మంచి అవకాశం వస్తుందనే నమ్మకంతో ఉన్నాను.. అలా నమ్మకం నిజమైంది.. నా లవ్‌సోనియా సినిమా అన్ని భాషల్లోనూ వచ్చింది.

**సీత పాత్ర ఎలా అన్పించింది?**
సీతారామంలో సీత పాత్ర చేయటం అదృష్టంగా భావిస్తున్నాను. ప్రతి నటికి సీత పాత్ర చేయాలనే డ్రీమ్ ఉంటుంది.. నేను ధైర్యంగా చెబుతున్నా.. ఇది నా పుట్టినరోజు గిఫ్ట్‌గా భావిస్తున్నాను.

**రొమాంటిక్ సినిమాలో చేయటం ఎలా ఉంది?**
సీతారామం ఇండియన్ సినిమాలో బేక్‌త్రూ అవుతుంది..నాకు కథక్ అంటే ఇష్టం.. ఇందులో కొరియోగ్రాఫర్ బృందగారు చాలా ఎక్స్‌ప్రెషన్స్ చూపించారు. ఇది రొమాంటిక్ ప్రాజెక్టు.. సీతారామంలో నా పాత్రలో ఐదు షేడ్స్ ఉంటాయి.. కెరీర్‌లో అరుదుగా వచ్చే పాత్ర ఇది.. దుల్కర్‌తో నటించటం చాలా ఆనందంగా



ఉంది.

**సీత పాత్ర ఎంత రొమాంటిక్‌గా ఉంటుంది?**
ట్రైలర్‌లోనే మీకు కన్పిస్తుంది. సినిమాలో చూస్తే మీకు బాగా అవగాహన అవుతుంది.

**రష్మికతో నటించటం ఎలా అన్పించింది. మీ ఇద్దరి కాంబినేషన్‌లో సీన్స్ ఉన్నాయా?**
రష్మికలో ఎనర్జీ లెవల్ ఎక్కువ. తను ఒక రోజు ముంబై, మరోరోజు చెన్నై, ఫారిన్ ఇలా చలాకీగా తిరుగుతుది. సెట్‌లో చాలా హుషారుగా ఉంటుంది. అందరినీ చాలా కేర్ తీసుకుం టుంది.. తను కేర్‌ఫుల్‌గా ఉంటుంది. మా కాంబినేషన్‌లో సీన్స్ సినిమాలో చూడాల్సిందే.

**మీరు పర్సనల్‌గా సీతాగా ఉంటారా? సత్యభామగానా? రుక్మిణిగా ఉంటారా?**
ఆ ముగ్గురిని మిక్స్ చేస్తే మృణాల్ ఠాకూరన అవుతుంది. ఏది ఏమైనా ప్రతి ఒక్కరిని నుంచి ఒక్కో విషయం నేర్చుకుంటాం.. అలా ఈ సినిమాలో ప్రతి వారి నుంచి నేర్చుకుని బెటర్ అయ్యాను..

**సీతగా ట్రెడిషన్ దుస్తుల్లో ఎలా అన్పిస్తుంది?**
ఇంతకు ముందు నేను మోడ్రన్ దుస్తులు వేసి చేశాను.. తొలి సారిగా ఇండియన్ ట్రెడిషన్‌లో నన్ను నేను చూసుకోవటం ఆనందంగా ఉంది. సీతగా అందరూ ఓన్ చేసుకుంటున్నారు. ఈసినిమా ట్రైలర్ చూశాక, తెలుగు, తమిళ, మలయాళంలోనూ వస్తున్నాయి. ఇందుకు అశ్వినీదత్, స్వప్నగారికి నేను రుణపడి ఉంటాను..

**కొత్త సినిమాలు?**
పీసా అనే సినిమా బాలీవుడ్‌లో చేస్తున్నా.. ఇండియా బంగ్లాదేశ్ వార్ చిరతం.. ఆదిత్యరాయ్ కపూర్‌తో ఓ సినిమా పూజా మేరీ జాన్ అనే సినిమాచేశాను.

# కామెడీ డ్రామా 'కళాపురం'

రా మూవీగా 'పలాస 1978'ను రూపొందించి ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు కరుణకుమార్.. ఆ తర్వాత శ్రీదేవి సోడా సెంటర్ వంటి రా అండ్ రస్టిక్ కాన్సెప్ట్ చిత్రంతో మరోసారి ప్రేక్షకులను అలరించారు.. ఇపుడు కామెడీ డ్రామాగా కళాపురంతో అలరించటానికి సిద్ధంగా ఉన్నారు.. జీ స్టూడియోస్ సమర్పణలో ఆర్4 ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రజనీ తాళ్లూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సత్యం రాజేష్, చిత్రం శ్రీను, రక్షిత్ అల్లూరి



తదితరులు నటించారు. కరుణకుమార్ గత రెండు చిత్రాలకు భిన్నంగా కళాపురం సినిమాను రూపొందిస్తున్నారు. ఈ ఊరిలో అందరూ కళాకారులే అనేది సినిమా క్యాప్షన్‌గా పెట్టారు. ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను తాజాగా యూనిట్ విడుదల చేసింది.. ఫస్ట్‌లుక్‌లో సినిమాలో ప్రధానపాత్ర ధారులందరూ కన్పించారు. అన్ని పాత్రలు చాలా ఆసక్తికరంగా అన్పిస్తున్నాయి. సిట్యువేషనల్ కామెడీతో ప్రేక్షకులను అలరించటానికి దర్శకుడు రెడీ అవుతున్నారు. ఈసినిమాను ఆగస్టు 26న విడుదల చేస్తున్నారు. మణిశర్మ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



ఈవెంట్ పిక్: తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న 'బంబిసార' యూనిట్ . చిత్రంలో నందమూరి కళ్యాణ్‌రామ్ తదితరులు

# 'మాటరాని మౌనమిది' ...







రుద్ర పిక్చర్స్, పిసిర్ గ్రూప్ సమర్పణలో శుక్ర దర్శకుడు సుకు పూర్వాజ్ రూపొందిస్తున్న సినిమా మాటరాని మౌనమిది.. మహేష్‌దత్త, సోని శ్రీవాస్తవ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. లవ్‌స్టోరీ, థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో మల్టీజోనర్‌గా రూపొందుతోంది.. తుది హంగులు అద్దుకుంటున్న ఈచిత్రం ఆగస్టు 19న విడుదల కాబోతోంది.. తాజాగా ట్రైలర్‌ను పాన్‌ఇండియా స్టార్స్ చిరంజీవి, పవన కల్యాణ్, ప్రభాస్,అల్లు అర్జున్ ఆశీస్సులతో రిలీజ్ చేశారు.. మాటరాని మౌనమిది.. మూవీ ట్రైలర్ చూస్తుంటే లవ్, మిస్టరీ థ్రిల్లర్‌గా ఈసినిమా తెరకెక్కినట్టు తెలుస్తోంది.. స్నేహితుడిలా ఉండే బావ ఇంటికి వెళ్తాడు హీరో. అక్కడ అతనికి మాటలు రాని క్లాసికల్ డాన్సర్ పరిచయం అవుతుంది. ఈ అమ్మాయితో రిలేషన్ ఏర్పడుతుంది.. ఒకరోజుహీరో బావ ఇంట్లో అనూహ్యామైన ఘటనలు జరుగుతాయి.. అవి ఇప్పటి దాకా తను చూడని , వినని ఆ ఇన్సిడెంట్స్ అందరికీ షాక్‌కు గురిచేస్తాయి. ఆ ఘటనలు, ఏంటి? అంతుచిక్కని అదృశ్యశక్తి ఏం చేసింది? అనేది ట్రైలర్‌లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది.. ఈసినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్, లిరికల్ పాటలకు మంచి స్పందన వస్తోంది.. సినిమా కొత్తగా ఉంటుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఇపుడు ట్రైలర్ ఆ అంచనాలు మరింత పెరిగేలా చేసింది..ఆగస్టు 19న ఈచిత్రం గ్రాండ్‌గా విడుదల కాబోతోందని మేకర్స్ తెలిపారు.

# పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో 'రుద్రాక్షపురం'



మ్యాక్‌వుడ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మణిసాయితేజ, వైదూర్య, పవన్ వర్మ, వర్షిత, పూజా ప్రధాన తారాగణగా ఆర్‌కె గాంధీ దర్శకత్వంలో కొండ్రాసి ఉపేందర్, కనకదుర్గరాజు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం రుద్రాక్షపురం.. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈచిత్రం ఇపుడు పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. పక్కా యాక్షన్ థ్రిల్లర్ ఓరియెంటెడ్ మూవీగా రూపుదిద్దుకుంటోంది.. ఈచిత్రాన్ని త్వరలోనే విడుదల చేయనున్నామని మేకర్స్ తెలిపారు. దర్శకుడు ఆర్కే గాంధీ మాట్లాడుతూ, ఈసినిమాకు సంబంధించి డబ్బింగ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు హైదరాబాద్, నెల్లూరు, బెంగళూరు, వైజాగ్‌లోని పలు ప్రాంతాల్లో షూటింగ్ జరిపినట్టు తెలిపారు. నూతన నటీనటులతో పాటు సీనియర్ నటులు ఈచిత్రంలో నటించటం వల్ల చాలా బాగా వచ్చిందన్నారు.నిర్మాతలు ఎంతగానో సపోర్ట్ చేశారన్నారు. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని అన్నారు..

# నాగుల చవితి విశిష్టత



**సర్వ సర్ప భద్రాంతే దూరం గచ్ఛ మహావిషమ్**
**జనమేజయ యాగాంతే ఆస్తిక వచనమ్**
**అనంతాయ నమస్తుభ్యం సహస్రశిరస్తే నమంః**
**నమోస్తు పద్మనాభాయ నాగానాం పతయేనమః**
**అనంతో వాసుకిం శేషం తక్షకః గుళికస్తథా**

ప్రకృతి మానవుని మనుగడకు జీవనాధరమైనది కనుక దానిని దైవ స్వరూపనంగా భావించి మన పూర్వీకులు చెట్టును, పుట్టను, రాయిని రప్పను, కొండను, కోనను, నదిని, పర్వతాన్ని ఇలా సమస్త ప్రాణికోటిని దైవ స్వరూపంగా చూసుకొంటూ పూజిస్తూవస్తున్నారు. ఇదే మన భారతీయ సంస్కృతిలోని హిందువుల పండగల విశిష్టత నిశితంగా పరిశీలిస్తే.. అందులో భాగంగానే 'నాగుపాము' ను కూడా నాగరాజుగా, నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు. ఈ పండగ రోజు గుళ్ళలో ఉన్న పుట్టలలో కానీ లేదా ఊరి బయట ఉన్న పాము పుట్టలో పాలు పోస్తారు. పుట్టలో పాలు పోయటమనేది భారతదేశంలో అనాదిగా వస్తున్న ఆచారం. అన్ని ప్రాంతాలలో ఎంతో సందడి సందడిగా కనిపిస్తుంది. ఈ పండగకు పిల్లలతో కుటుంబ సభ్యలతో కలిసి చిన్నపాటి గ్లాస్‌లో పాలను తీసుకొని వెళ్లి పుట్టలో పోస్తుంటారు. దేవాలయాల్లో రాతి విగ్రహా జంట పాముల ప్రతిమలు, రెండు పాములు మెలికలు వేసుకొని రావి, వేప చెట్ల కింద దర్శనం ఇవ్వటం మనము ఎక్కువ గమనిస్తుం టాము. చవితినాడు సర్పాలను పూజిస్తే సర్వరోగాలు, వైవాహిక దాంపత్యదోషాలు, గర్భదోషాలు పోయి ఆరోగ్యవంతువుతారని భక్తులు విశ్వాసంతో పుజిస్తారు. ఎందుకంటే కుజ దోషం, కాలసర్ప దోషానికెఇ అధిదేవత సుబ్రహ్మణ్యమ స్వామి కాబట్టి నాగుపాము పుట్టకు పూజి చేస్తే కళత్ర దోషాలు తొలగుతాయని శాస్త్రాలు సూచిస్తు న్నాయి. అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ జరుపుకుంటారు. కొందరు శ్రావణ శుద్ధ చతుర్థినాడు జరుపుకుంటారు. ఇవి రైతులకు కూడా ఎంతో మేలును చేకూరుస్తాయి ఈ పాములు భూమి అంతర్భాగమందు నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి నీటిని ప్రసాదించే దేవతలుగా తలచేవారు. ఇవి పంటలను నాశనంచేసే క్రిమికీటకాదులను తింటూ, పరోక్షంగా 'రైతు' కు పంటనష్టం కలగకుండా చేస్తాయట! అలా ప్రకృతి పరంగా అవి మనకు ఎంతో సహాయపడుతూ ఉంటాయి. ❑

ఆధ్యాత్మికం

# అరుస్తూ కోట్లు సంపాదిస్తోంది..

ఏదైనా హారర్ సినిమా చూసేటప్పుడు వచ్చే సన్నివేశాల కంటే.. దానికి నేపథ్యంగా వచ్చే అరుపులు, కేకలు మనల్ని మరింత భయభ్రాంతులకు గురిచేస్తుంటాయి. ఆ సన్నివేశాన్ని మరింత రియాల్టీగా ప్రేక్షకులకు చేరవ చేస్తాయి. హాలీవుడ్ సినిమాల బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే ఇలాంటి అరు పులు, కేకలు తనవే అంటోంది ఆప్లే. పెల్డన్. వృత్తిరీత్యా స్క్రీమ్ ఆర్టిస్ట్ అయిన ఆమె.. హాలీ వుడ్‌లో పలు హారర్ సినిమాలకు, టీవీ సిరీస్‌లకు తన గళాన్ని అరువిస్తోంది. ఇలా తన వృత్తిని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నానని చెబుతోంది.

సినిమా అంటే మనం తెరపై కనిపించే నటీనటుల్నే చూస్తుంటాం. కానీ అది హిట్ కావాలంటే తెరవెనుక ఎంతోమంది నేపథ్య కళాకారుల కృషి దాటుంటుంది. న్యూయార్క్‌కు చెందిన ఆప్లే పెల్డన్ కూడా అలాంటి ఆర్టిస్టే. సాధారణంగా ఇంట్లో ఎవరైనా చిన్న పిల్లలు అరవడం, కేకలేయడం వింటే చిరాకు పడతాం. కానీ సహజంగా వచ్చిన ఈ ట్యాలెంట్‌తో అటు పేరు, ఇటు డబ్బూ సంపాదించచ్చని నిరూపిస్తోంది స్క్రీమ్ ఆర్టిస్ట్.

**ఏడేళ్లకే మొదలుపెట్టి..** ఆప్లే చిన్నతనం నుంచి చాలా అల్లరి పిల్ల.. చురుగ్గా ఉండేది. ఎవరైనా తనకు నచ్చని పనిచేస్తే వాళ్లపై అరిచేది, కేకలేసేది. అయితే ఇదే ట్యాలెంట్ పెద్దయ్యాక ఆమెను సెలబ్రిటీగా మార్చుతుందని అప్పుడు ఆమెకు తెలియదు. తాను ఏడేళ్ల వయసున్నప్పుడు అనుకోకుండా 'చైల్డ్ ఆఫ్ యాంగర్ అనే సినిమా అవకాశం వచ్చింది. హింసకు గురైన ఓ ఆరేళ్ల అమ్మాయి కథ అది. అందులో పాత్ర అనుభవించే వేదన, భావోద్వేగాలకు తగినట్లుగా అరుపులు, కేకల్ని తన గళంలో వినిపించి పాత్రకు ప్రాణం పోసింది ఆప్లే. అంతేకాదు. మొదటి సినిమాతోనే అందరినీ ఆకట్టుకుంది. అలా ఆమె ట్యాలెంట్ బయటపడడంతో అవకాశాలూ వరుసకట్టడం ప్రారంభమైంది. 20 ఏళ్ల వయసొచ్చే వరకు 'ఫ్రీ గయ్'. 'పారానార్మల్ యాక్టివిటీ',. 'స్క్రీమ్'.. వంటి సుమారు 40కి పైగా సినిమాలకు, మరెన్నో టీవీ షోలకు స్క్రీమింగ్ ఆర్టిస్ట్‌గా పనిచేసిందామె. తన గొంతుతో కెరీర్‌లో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన ఆప్లే.. ఇప్పుడు సినిమాల్లో స్క్రీమింగ్ ఆర్టిస్ట్‌గానే కాదు. డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా, వీడియో గేమ్స్, రేడియో స్పాట్స్, ఆడియో బుక్స్, వంటి వాటికీ తన గళాన్ని అరువిస్తోంది.

**'స్టంట్'కి ఏ మాత్రం తీసిపోదు ....** అయినా అరవడం, కేకలేయడం కూడా ఓ కళనేనా.. అందులో అంత కష్టమేముంది? అని అడిగితే.. స్టంట్ మాస్టర్ నేర్పించే విన్యాసాలు, పోరాట సన్ని వేశాలకు ఇదేమీ తీసిపోదని చెబుతోంది ఆప్లే. 'నా వాయిస్ నాకు ఆ దేవుడిచ్చిన గొప్ప వరం. ఇదే నా ప్రత్యేకత కూడా! సాధారణంగా సినిమా లో భాగంగా నా పని పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంటుంది. అప్పుడే సన్నివేశాలకు తగినట్లుగా అరుపులు, కేకలు, వాయిస్‌ను మైక్రోఫోన్ సహా యంతో రికార్డ్ చేసుకొని.. ఆపై ఆయా సీన్స్‌కి జతచేస్తారు. అయితే ఇలా అరవడం, కేకలేయ దంలో అంత కష్టమేముందనుకుంటారు చాలా మంది. కానీ ఇందులోనూ సన్నివేశానికి తగిన ట్లుగా భావోద్వేగాలను పలికించాల్సి ఉంటుంది. భయం, కోపం, ఆనందం, విజయం.. వంటి ఎమోషన్స్‌కి తగినట్లుగా నా గొంతును సమరించుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఆ సన్నివేశానికి సహజత్వం వస్తుంది. అందుకే స్క్రీమింగ్ కూడా ఓ చిన్న సైజు ఫైటింగ్ లాంటిదే?' అంటోంది ఆర్టిస్ట్.

**ఇందులోనే ఆనందముంది ....** సినిమా కోసం ఎంత



కష్టపడితే అంత సంతోషంగా, రిలాక్స్‌డ్‌గా అనిపిస్తుం దంటోంది ట్యాలెంటెడ్ ఆర్టిస్ట్. 'నేను సైకాలజీలో పిహెచ్‌డి



చేశా. అందుకే ఎలాంటి భావోద్వేగానికైనా సులభంగా కనెక్ట్ కాగలుగుతా. సీన్‌కి తగినట్లుగా తక్కువ స్వరంతో ఎమోషన్స్ పండించగలను. అదే దెయ్యం పాత్రకు తగినట్లుగా ప్రేక్షకుల్లో భయం రెట్టింపు చేయడానికి మరింత గట్టిగా అరవగలను. ఏదేమైనా.. నా అరుపులు, కేకలు ప్రేక్షకులకు కలకాలం గుర్తుండిపోతేచాలు! ఓ బ్యాక్‌గ్రౌండ్ ఆర్టిస్ట్‌గఆ ఎంత కష్టపడితే అంత రిలాక్స్‌డ్‌గా అనిపిస్తుంది. ఒక్కోసారి రోజుకు 8-10 గంటలు విశ్రాంతి లేకుండా పనిచేయాల్సి ఉంటుంది. అయినా అందులో శ్రమ తెలియదు. పని ఇష్టంతో చేస్తే కష్టమనిపించదంటారు. అలాగే నేనూ నా వృత్తిని ఆస్వాఇస్తున్నా. ఇక షూటింగ్స్ లేనప్పుబు టీ తాగుతూ రిలాక్స్‌వుతా'! అంటోంది ఆప్లే. తన ప్రతిభకు గుర్తింపుగా పలు అవార్డులు-రివార్డులు అందుకున్న ఈ అందాల ఆర్టిస్ట్.. 2010లో స్టీవ్ హార్డిల్ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. వీరికి ఓ పాప. ❑

# అందాల పైతానీ చీరెలు

శ్రావణమాసం మొదలైంది. ప్రత్యేక సందర్భాలకి పైతానీ పెట్టింది పేరు! అద్భుతమైన పనితనంతో.. బంగారు జర్రీ అంచుతో నిండుగా కనిపించే ఈ చీరల్ని మీ పండగ కలెక్షన్స్‌లో చేర్చుకోవాలనుకుంటున్నారా? అయితే చూసేయండి మరి.











చెలి చిట్కా

పచ్చి అరటికాయ ముక్కలను పసుపు నీళ్లలో అరగంట ఉంచి వేయిస్తే కరకరలాడి రుచిగా ఉంటాయి.

ఆరోగ్య భాగ్యం

# కవాట దోషాలు

రక్త ప్రవాహాన్ని ఒక పద్ధతి ప్రకారం నియంత్రించేది కవాటలు. వాల్వ్యు అంటారు. గుండెలోని పై రెండు గదుల్ని ఎట్రియం, కర్ణికలని క్రింది వాటిని జఠరికలు లేదా ఎంట్రికిల్స్ అని అంటారు. రక్తం వేర్వేరు సిరలద్వారా సుపీరియర్, ఇన్ఫీరియల్ వీనాకేవా ద్వారా గుండెలోని కుడిఎట్రియం నుండి క్రింద నున్న కుడి వెంట్రికల్‌లోకి వెళ్తుంది. అక్కడి మంచి రక్తం పల్మోర్నరీ ఆర్దరీ ద్వారా ఊపిరితిత్తులోకి వెళ్లి శుభ్రపడిన తర్వాత మళ్లీ ఎడమ ఎట్రియం వచ్చి ఎడమ వెంట్రికల్‌లోకి చేరుతుంది. అక్కడి నుండి రక్తం పంప్ కాగానే రక్తం అయోర్టా ద్వారా శరీర భాగాలకు వెలుతుంది. 4 కవాటాల్లో సమస్య ఉండే రక్తం వెనక్కి వస్తుంది. గుండెలో ఒక క్రమ పద్ధతిలో ప్రవహించే రక్తం తిరిగి వెనక్కి రాకుండా నిరోధించే తలుపుల వంటి వాటినే కరాటాలు లేదా వాల్వ్యు అంటారు. ప్రతి నిరోదించే తులుపుల వంటి నిర్మాణాలుంటాయి. వీటినే ప్లాప్స్ అంటారు. మెట్రల్ వాల్వ్యుకి 2 ఫ్లాప్స్ ఉంటాయి.

**కవాటాలు - 4 :** 2. మైట్రల్ వాల్వ్ : ఆది ఎడమ ఎట్రియా - ఎడమ వెంట్రికల్ మధ్య ఉంటుంది.

2. అయోర్జిక్ వాల్వ్- ఎడమ వెంట్రికిల్ అయోర్టా (బృహద్ధమని) మధ్య ఉంటుంది. ఇది ఎడమ వైపు పనిచేసే కవాటాలు. 3. ట్రైకస్పిడ్ కవాటాం : కుడి ఎట్రియం - నుండి పెంట్రికిల్ మధ్య ఉంటుంది.

4. పల్మోనరీ వాల్వ్ - కుడి వెంట్రికల్ - పల్మోనరీ ఆర్బరీ మధ్య ఉంటుంది. ఇవి కుడి వైపు పనిచేసే కవాటాలు.

**కారణాలు :** పుట్టుకతో వచ్చే లోపాలు. వంశపారం పర్యంగా వచ్చే లోపాలు ఇన్ఫెక్షన్ వల్ల ఏ వయస్సులోనైనా వస్తుంది. అరుదుగా 50 యేళ్ల తర్వాత వయస్సును బట్టి వస్తాయి. హార్ట్ డిసీజ్ 5-10 యేళ్ల వయస్సులో పిల్లల్లో కళ్ళ వాపుతో వస్తాయి. దీనికి ఆంటి బయాటిక్స్ వాడాల్సి ఉంటుంది. లేకపోతే కవాటాలు దెబ్బతింటాయి. సబ్క్యు టేనియస్ ఇంటర్‌వెన్షన్ వల్ల వస్తుంది. రక్తం గడ్డ కట్టిడం, గుండె అసహాజంగా కొట్టుకోవడం, ఛాతీనొప్పి, ఛాతీలో బరువు, గుండె దడ, ఇరెగుర్యుర్‌గా గుండె కొట్టుకోవడం పల్స్‌లో తేడా వంటి లక్షణాలుంటాయి. కవాటాల కండర కణ జాలం బలహీనంగా తయారవుతుంది. దీనివల్ల వయస్సు పైబడ్డా కొద్ది గుండె వ్యాధులు ఎక్కువుతాయి. వీటినే డిజనరేటిన్ డిసీజెస్ అంటారు. అయోర్టిక్, మైట్రిల్ వాల్వ్ పైన కాల్షియం నిల్వలు పేరుకుపోయి మందంగా తయారవడాన్ని కాల్సిఫిక్ ఉజనరేషన్ డిసీజ్ అంటారు. ఇన్ఫెక్షన్ వల్ల పుట్టుకతో మైట్రన్ వాల్వ్ సన్నగా ఉండడం, అయోర్టిక్ వాల్వ్ సరిగా ఏర్పడక పోవ డం, ఇన్ఫెక్షన్ ముఖ్యమైనవి. అయోర్టిక్ వాల్వ్‌లోపం పుట్టుకతో వస్తుంది.మెల్లగా దెబ్బతిని దీర్ఘకాలంలో వాల్వ్యము తొలగించి వేరొకటి అమర్చాల్సి ఉంటుంది. ఇన్ఫెక్షన్ వల్ల గుండె కూడా ఎఫెక్ట్ అయితే ఎండో కార్డైటిస్ అంటారు. కార్డై అనేది గుండెలో వాల్వ్యము ఒక తాడులా పట్టి ఉంచే వైర్ లాంటిది. గుండె స్పందించే ప్రక్రియలో ఆ కార్డ్ తేగిపోతే వెంటనే ఆపరేషన్ చేసి సరిదిద్దాలి. హార్ట్ ఎటాక్ వచ్చిన కొందరిలో వాల్వ్ దెబ్బతింటుంది. పల్మోనరీ వాల్వ్‌కి సమస్యరావడం ముందుగానే వస్తుంది,. వాల్వ్ చెడిపోతే దాన్ని స్టెనోసిస్ అంటారు. ❑



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

# తొక్కలతో ఎన్ని లాభాలో..

వంకాయ, దొండకాయ లాంటి పల్చటి పైపొరలు ఉన్న కూరగాయలు తప్పిస్తే సొర, బీర, దోస లాంటి కూరగాయలన్నీ చెక్కు తీసి ముక్కలు కోసం కూరలు వండుకుంటాం. ఆ వ్యర్థాలను మొక్కలకు సహజ ఎరువుగా ఉపయోగించడమే సాధారణంగా మనందరికీ తెలిసిన సూత్రం. కానీ వాటిల్లో పోషక విలువలు జాస్తిగా ఉన్నందున వంటలోనూ, సౌందర్య సాధనాలుగానూ ఉపయోగిస్తు న్నారు కొందరు. వేటినెలా వాడొచ్చంటే..

- సొర, బీర, దోసకాయల చెక్కులను వేయించి ఉప్పు, పచ్చిమిర్చి, చింత పండుగుజ్జు, పల్లీలు లేదా నువ్వుల పొడి వేసి పచ్చడి చేస్తే రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం. కూరగాయల తొక్కులకు తగినంత ఉప్పు, పసుపు, కొద్దిగా అల్లం, కొన్ని మిరియాలు జోడించి గ్రైండ్ చేసి చిన్న ఉండల్లా చేసి ఎండబెట్టి నిలవచేసుకుంటే. ఆనక వాటితో కూర చేసుకోవచ్చు లేదా సాంబారులో వేసుకోవచ్చు.
- కూరగాయల చెక్కును కుక్కర్‌లో ఉడికించి సూప్ చేసుకోవచ్చు. రుబ్బి, బియ్యపిండిలో కలిపి వడియాలు పెట్టొచ్చు.
- పుచ్చకాయలో ఎర్రటి భాగాన్ని మాత్రమే తిని తక్కిందంతా పడేస్తుంటాం. దానితో రోటి పచ్చడి లేదా జామ్, స్మూతీస్ చేసుకోవచ్చు.
- మామిడిపండు మనమంతా చెక్కు తీసి ముక్కలు కోసుకుని తింటాం. కానీ పై చెక్కుతో సహా జ్యూస్ చేయడం వల్ల మరిన్ని పోషకాలూ, పీచుపదార్థం శరీరానికి అందుతాయని చెబుతున్నారు వైద్యులు.
- తినడం సంగతి అలా ఉంచితే బంగాళాదుపం చెక్కును మెత్తగా నూరి ప్యాక్‌లా వేసి పావుగంట తర్వాత కడిగేస్తే ముఖం తేటగా ఉంటుంది. కళ్లకు అలసట తగ్గుతుంది. మాడిపోయిన గిన్నెలను తోమడానికి కూడా ఆలూచెక్కును వినియోగించవచ్చు.
- చీమలను నిరోధించడానికి దోస పొట్టు బాగా ఉపయోగపడుతుంది.
- కమలా తొక్కలను ఎండబెట్టి తడి లేని డబ్బాలో నిలువ చేయండి. వేడి నీళ్లలో రెండు తొక్కలను మరిగించి చల్లార్చి ఒక చెంచా తేనె వేసుకుని తాగితే రొటీన్‌కు భిన్నమైన రుచితో చాయ్ తాగినట్లూ ఉంటుంది. ఆకలి మందగించడం, అరుచిలాంటి లక్షణాలూ తగ్గుతాయి.
- అరటిపండు తొక్కను మాస్క్‌గా వేయడం వల్ల ముఖానికి మెరుపు వస్తుంది. షూస్ మకిలి వదిలించడానికి కూడా అరటిపండు తొక్కలు ఉపయోగ పడతాయి.
- కానీ ఒక్క జాగ్రత్త.. పండ్లు కూరగాయలను మగ్గడానికి, త్వరగా పాడైపోకుండా తాజాగా కనిపించడానికి రసాయనాలు ఉపయోగిస్తారు కనుక వాటి ఉప్పునీళ్లతో శుభ్రంగా కడిగి మాత్రమే ఉపయోగించాలి



# చిన్నారుల్లో జ్ఞాపకశక్తి

నిద్ర అలసిన శరీరానికి ఉపశమనం ఇస్తుంది. రోజుకు ఎన్ని గంటలు నిద్రపోతే ఆరోగ్యకరంగా, ఆనందంగా ఉంటారన్న విషయాలపై అనేక పరిశోధనలు జరుగుతు న్నాయి. తాజాగా యూరప్‌లోని వార్విక్ యూనివర్సిటీ పరిశోధకులు



చిన్నారుల నిద్ర వారిలో మేధాశక్తికి ఎంత మేరకు దోహదం చేస్తుందన్న విషయంపై పరిశోధనలు నిర్వహించారు. చిన్నారులు కంటినిండా నిద్రపోకుంటే వారిలో మేధాశక్తి ఆశించిన మేరకు పెరగదనీ, నిద్రవల్ల మెదడులో నిర్మాణాత్మక మార్పులు జరుగుతాయని వారు గుర్తించారు. తక్కువ సమయం నిద్రపోయే వారిలో మేధాశక్తి తగ్గడంతోపాటు మానసిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు. వీరు 9 నుంచి 11 సంవత్సరాల వయసు కలిగిన పదకొండువేల మంది చిన్నారులపై పరి శోధనలు నిర్వహించారు. వాళ్లు రోజూ ఎంతసేపు నిద్రపోతున్నారు? వారి తెలివి తేటలు ఏ విధంగా పెరుగుతున్నాయి? మేధా శక్తిలో ఎలాంటి మార్పులు జరుగుతున్నాయి? అనే అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేశారు. ❑

# దిండ్లనూ ఉతకొచ్చు !

**దుప్పట్లు, గలేబుల్ని ఉతుకుతాం. కానీ.. తలగడలకి వచ్చేసిరికి.. ఉతికితే పాడవుతాయనే భయంతో సర్దకుపోతాం. అయితే వీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచడం తప్పనిసరి అంటున్నారు వైద్యులు. అదెలా చేయాలంటే..**

- దూదితో చేసినవి కాకుండా మిగిలిన రకాలను చక్కగా ఉతుక్కో వచ్చు. లేదంటే జిడ్డు, మురికి చేరి అనా రోగ్యాలకు కారణం అవుతాయి. వీలైతే వాటిని ప్రతి పదిహేను రోజులకోసారి నాలుగైదు గంటలు పాటు ఎండతగిలేలా ఉంచాలి.
- వాషింగ్‌మెషీన్‌లో వీటిని వేస్తే లార్జ్‌లోడ్, హీట్ అనే ఆప్షన్‌ఎంచుకోవాలి. ఇందులో ముందుగా అరకప్పు బట్టల సోడా, లిక్విడ్ వేసుకోవాలి. ఇప్పుడు రెండు దిండ్లను మెషిన్‌లో అటికటి ఇటొకటి పెడితే వాటి ఆకృతి చెడిపోకుండా ఉంటాయి. ఫ్యాబ్రిక్ కండిషనర్‌తో పాటు రెండు చుక్కల లావెండర్‌నూనె వేస్తే అవి ఆరక సువాసన వెదజల్లుతాయి.
- చేత్తో ఉతకాలనుకున్నప్పుడు గోరువెచ్చని నీళ్లల్లో కాస్త హైడ్రోజన్ పెరాక్సైడ్, వెనిగర్, సర్ఫ్ వేసి దిండ్లను ఓ పదినిమిషాలైనా నాననివ్వాలి. ఆపై మృదువుగా చేత్తో రుద్దితే.. మురికీ, మరకలూ వదిలి పోతాయి. ❑





# కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్‌లో మరో స్వర్ణం

మిజోరమ్ జెరెమి లాల్‌రినుంగా

ఆట

**బర్మింగ్‌హామ్:** కామన్‌వెల్త్ గేమ్స్‌లో భారత్ క్రీడాకారులు స్వర్ణాలతో పంటపండిస్తున్నారు. మొట్టమొదటి గోల్డ్‌మెడల్ మీరాబాయి చాను వెయిట్‌లిఫ్టింగ్‌లో సాధించింది. మొత్తం ఆమె 201 కిలోలు ఎత్తి పసిడిపతకం సాధించింది. కామన్వెల్త్‌గేమ్స్‌లో వెయిట్‌లిఫ్టర్లు తమ హవా కొనసాగిస్తున్నారు. మిజోరమ్‌కు చెందిన యువ వెయిట్ లిఫ్టర్ జెరేమీ లాల్‌రినుంగా 67 కిలోల విభాగంలో స్వర్ణం సాధించాడు.స్నాచ్ ఈవెంట్‌లో 140 కిలోల బరువెత్తిన జెరెమీ కామన్వెల్త్‌క్రీడల్లో రికార్డు సృష్టించాడు. క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో ఆతడు 160 కిలోల బరువులెత్తాడు. మొత్తంగా ఆతడు 300 కిలోల బరువు ఎత్తి రికార్డుసాధించాడు. ఇదికూడా కామన్వెల్త్ రికార్డే. జెరేమీకి ఇవే తొలి కామన్వెల్త్ క్రీడలు కావడం గమనార్హం. పిన్నవయసులోనే దేశానికిపేరుప్రతిష్టలు తీసుకువచ్చాడని ప్రధానిమోడీ జెరేమీని అభినందించారు. ముందురోజే మీరాబాయి చాను స్వర్ణపతకం సాధించింది. సాంకేత్ సర్గార్(రజతం) బిద్యారాణిదేవి (రజతం) గురురాజ్‌పూజారి(కాంస్యం) పతకాలు ఒక్క వెయిట్ లిఫ్టింగ్‌లోనే సాధించారు. మిజోరమ్‌లోని ఐజ్వాల్‌కు చెందిన 19 ఏళ్ల జెరేమీ 2018లో జరిగిన యూత్ ఒలింపిక్స్‌లో 62 కిలోల విభాగంలో బంగారుపతకం సాధించాడు. గత ఏడాదిజరిగిన కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్స్‌లో 67 కిలోల విభాగంలోను పసిడి పతకాన్ని గెలుపొందాడు. జాతీయ స్థాయిబాక్సర్ లాల్‌నిత్లువాంగా కుమారుడైన లాల్‌రినుంగా మొదట బాక్సర్‌గానే ప్రస్థానం మొదలుపెట్టాడు. కానీ ఆ తర్వాత వెయిట్‌లిఫ్టింగ్ వైపు మళ్లాడు. కామన్వెల్త్ క్రీడల్లో 165 కిలోల బరువు ఎత్తేప్రయత్నంలో జెరేమీ గాయపడినట్లు కనిపించారు. దీనితో ఆప్రయత్నాన్ని విరమించుకున్నాడు. కానీ స్వర్ణపతకం అందుకోడానికి పోడియం వద్దకు వచ్చిన సమయంలో ఆతడు ఇబ్బందిపడుతున్నట్లు కనిపించలేదు. సమోవాకు చెందిన వెటరన్ వెయిట్ లిఫ్టర్ వైపోవా రజతం సాధించగా నైజీరియాకు చెందిన ఎడిడియాంగ్ ఉమోవాఫియా రజతం సాధించాడు.

# పద్ధతి ప్రకారమే కోహ్లీకి అన్యాయం



## పాక్ మాజీ స్పిన్నర్ డానిష్ కనేరియా

**కరాచి:** జింబాబ్వేతో వన్డేసిరీస్‌కోసం ఎంపికచేసిన భారత జట్టులో స్థానిక బ్యాటర్ విరాట్‌కోహ్లీ ఎంపిక కాకపోవడంపై పాకిస్థాన్ మాజీ స్పిన్నర్ డానిష్ కనేరియా తీవ్ర విమర్శలుచేసారు. జింబాబ్వేలో 50 ఓవర్ల ఫార్మాట్ మ్యాచ్‌లో అయినా కోహ్లీ మళ్లీ ఫామ్‌లోకి వచ్చే ఛాన్స్‌లున్నాయని కనేరియా అన్నాడు. కోహ్లీని జింబాబ్వే టూర్‌కు ఎందుకు ఎంపికచేయలేదంటూ టీమిండియా ఎంపిక కమిటీకి ప్రశ్నలుసంధించాడు. అలాగే కోహ్లీని ఆసియా కప్ టోర్నీకి కూడా తీసేయొచ్చు అని జోస్యం చెప్పాడు. కోహ్లీ జింబాబ్వేతో జరిగే వన్డేసిరీస్‌లో ఆడాల్సింది. పెద్ద పెద్ద టోర్నమెంట్లలో మాత్రమే ఆడాలని బిసిసిఐ భావిస్తున్నట్లుంది. కానీ ఒకవేళ ఆతడు అక్కడ విఫలమైతే ఆతని ఫామ్‌లేమిగురించి మరోసారి చర్చలు పతాకస్థాయిలో వస్తాయని దీనివల్ల జట్టులో ఆతడికి స్థానం మరింతకష్టం అవుతుందని, విరాట్‌కు ఒక వ్యూహం ప్రకారం అన్యాయంచేయడమేనని తాను భావిస్తున్నట్లు కనేరియా అన్నాడు. విండీస్‌పర్యటన మొత్తం విశ్రాంతిలో ఉన్నాడని, అందుకుప్రతిగా జింబాబ్వేతో ఆడాల్సి ఉంది. టి20ల్లోకన్నా వన్డేల్లో ఫామ్‌లోకి రావడం సులువని ఆతడు ఎంపికై ఉంటే జింబాబ్వేతో వన్డేసిరీస్‌లో తన ఫామ్ చూపించేవాడని అన్నాడు. ఇపుడు ఆతడు నేరుగా ఆసియాకప్ టోర్నీలో ఆడాల్సినపరిస్థితి ఉందన్నాడు. ఆతడు ఆసియాకప్‌కు కూడా ఎంపిక అవుతాడోలేదోనని నాకు డౌట్‌గానే ఉందని కనేరియా తన యూట్యూబ్ ఛానల్‌లో బిసిసిఐకి చురకలు అంటించాడు.



# కామన్‌వెల్త్‌లో చెలరేగిన భారత్ మహిళా క్రికెటర్లు

## 99 పరుగులకే కుప్పకూలిన పాక్ మహిళా జట్టు

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో భాగంగా పాక్‌తో జరిగిన కీలక సమరంలో టీమిండియా ఘనవిజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించడంతో 18 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన పాక్ నిర్ణీత ఓవర్లలో 99 పరుగులకే కుప్పకూలింది. ఛేదనలో భారత్‌మెరుపువేగంతో లక్ష్యాన్ని చేరుకుంది. ఓపెనర్ స్మృతి మంధాన 42 బంతుల్లో 63 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. ఎనిమిది ఫోర్లు, మూడు సిక్సులుసాధించింది. ఆమె విధ్వంసం ధాటికి భారత్ మరో 38 బంతులుండగానే 11.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఎనిమిది వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. భారత ఓపెనర్ స్మృతి మంధాన సుడిగాలి అర్థసెంచరీ బాదింది. స్వల్ప లక్ష్యఛేదనలో మంధాన ఆకాశమే హద్దుగా చెలరేగుతుంది. 31 బంతుల్లో ఏడుఫోర్లు, మూడు సిక్సర్లసాయంతో ఫిఫ్టీ పూర్తిచేసింది. మంధాన వీరబాదుడు ధాటికి టీమిండియా 8 వోర్లలో వికెట్ నష్టానికి 76 పరుగులురచేసి విజయం దిశగా సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన పాక్ భారత బౌలర్ల ధాటికి 99 పరుగులకే కుప్పకూలింది. బారత బౌలర్లు మూకుమ్మడిగా రాణించి పాక్ నడ్డి విరిచారు. ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్‌లో 18వ ఓవర్‌లో పాక్ ఏకంగా మూడు వికెట్లు కోల్పోయింది. రాధాయాధవ్ స్నేహ్ రాణా చెరో రెండు వికెట్లు తీస్తే రేణుకా సింగ్ మేఘనసింగ్ షెఫాలివర్మ తలోవికెట్ తీసారు. ముగ్గురు బ్యాటర్లురనౌట్ అయ్యాడు. పాక్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌మునీబా ఆలీ 32 టాప్ స్కోరరుగా నిలిచింది. ఇన్నింగ్స్ ఆరంభంనుంచి నత్తనడకన సాగిన పాక్‌స్కోరు 12 ఓవర్లు ముగిసాకా కూడా అదేతీరులో సాగింది. 8వ ఓవర్‌లో 14పరుగులుసాధించిన జట్టు స్నేహ్‌రాణా వేసిన 9వ ఓవర్‌లో మహరూఫ్ 17, మునీబా ఆలీ 32 వికెట్లు నష్టోపోయారు. తర్వాత రేణుకాసింగ్ వేసిన 12వఓవర్‌లో పాక్ మరో వికెట్ నష్టపోయింది. రేణుకాసింగ్ బౌలింగ్‌లో రోడ్రిగ్స్‌కు క్యాచ్‌ఇచ్చి ఆయేషా నసీమ్ 10 పెవిలియన్ బాటపట్టింది. 12 ఓవర్ల తర్వాత పాక్‌స్కోరు 66/4గా ఉంది. ఆలియా రియాజ్ ఒకటి, ఒమైమా సోహైల్ ఐదు క్రీజ్‌లో ఉన్నారు. అయితే ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన భారత్ పాక్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. భారత కాలమానం ప్రకారం మ్యాచ్‌మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభం కావాలిస ఉంది. అయితే మ్యాచ్ వేదిక అయిన ఎడ్జ్‌బాస్టన్‌లో జల్లులు కురుస్తుండటంతోకనీసం టాస్ కూడా సాధ్యపడలేదు. ఆ తర్వాత వర్షం నిలిచిన తర్వాతమాత్రమే మ్యాచ్‌ను ప్రారంభించారు.

# అందుకే జింబాబ్వేకు వెళ్లడంలేదు: కెఎల్ రాహుల్

**న్యూఢిల్లీ:** విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మతోసహా జింబాబ్వే పర్యటనకోసం భారత్ వన్డేజట్టుకు మరో స్టార్ ప్లేయర్ రాహుల్‌సైతం ఎంపికకాలేదు. ఫిబ్రవరినుంచి టీమిండియా తరపున రాహుల్ ఒక్కటే ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఆగస్టు 18నుంచి ప్రారంభం అయ్యే మూడువన్డేల సిరీస్‌కోసం జింబాబ్వేలో పర్యటించేందుకు బిసిసిఐ 15 మంది ప్లేయర్లతోకూడిన జట్టునుఎంపికచేసింది. అందులో కెఎల్‌రాహుల్‌పేరు లేకపోవడం ఆశ్చర్యపరిచింది. అయితే రకరకాలుగా వెలువడుతున్న వార్తలపై రాహుల్ క్లారిటీ ఇచ్చాడు. హే గాయ్స్ నా ఆరోగ్యం ఫిట్‌నెస్ గురించి కొన్ని విషయాలపై స్పష్టత ఇస్తున్నా. జూన్‌లో నాకు జరిగిన ఆపరేషన్ విజయవంతం అయింది. వెస్టిండీస్‌పర్యటనకోసం జాతీయ జట్టులోకి తిరిగి రావాలనే ఆశతో నేను ఎన్‌సిఎలో శిక్షణ కూడా ప్రారంభించా. దురదృష్టవశాత్తూ నేను పూర్తి ఫిట్‌నెస్ దశకు చేరుకునే టైమ్‌లో నాకు కోవిండ్19 పాజిటివ్ నిర్ధారణ అయిందని తెలిపాడు. దీనితో మళ్లీ మొదటికి చేరానని నాఫిట్‌నెస్ శిక్షణ ఆగిపోయిందని, ఏదేమైనా వీలైనంత త్వరగా కోలుకోవాలని లక్ష్యంగా ఉందని, జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించడమే అన్నింటికంటే గొప్ప గౌరవమని, మళ్లీ బ్లూజెర్సీ ధరించేందుకు ఎంతో ఆశతో ఉన్నానని, త్వరలో కలుద్దామని రాహుల్ వివరణ ఇచ్చాడు.



# మిడిలార్డర్‌పై మరింత ఫోకస్

## నేడు విండీస్‌తో భారత్ రెండో టి20

**పోర్టాఫ్ ప్రిన్స్:** రెండురోజుల విరామం తర్వాత టీమిండియా మరో టి20 మ్యాచ్‌కు సిద్ధం అవుతోంది. వార్నర్‌పార్క్ వేదికగా సోమవారం వెస్టిండీస్‌తో భారత్ రెండో టి20కి సిద్ధం అయింది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో ఇప్పటికే తొలి టి20లో భారత్ 678 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఫలితంగా భారత్ 1:0తో ధిక్యంలోనిలిచింది. సోమవారం జరిగే రెండో టి20లోనూ గెలిచి సిరీస్‌కు మరింత చేరువకావాలనే లక్ష్యంతో రోహిత్‌శర్మ టీమ్ ఉంది. మరోవైపు తమకు అచ్చివచ్చిన టి20 ఫార్మాట్‌లో కూడా తేలిపోవడం విండీస్‌కు మింగుడుపడటంలేదు. పవర్ హిట్టర్లు ఉన్నా తొలి టి20లో భారత బౌలర్లను ఎలా ఎదుర్కొనాలో అర్థంకాలేదు. అయితే రెండో టి20లో గెలిచి సిరీస్‌నుసమం చేయాలని నికోలస్ పూరన్ నాయకత్వంలోని విండీస్‌టీమ్ పట్టుదలతో ఉంది. ఇరుజట్లలోనూ పవర్‌హిట్టర్లు ఉండటంతో భారీ స్కోర్లు తప్పవు. మొదటి టి20 గెలిచినాభారత్ లోపాలు సరిచేసుకోవాలి. భారత మిడిలార్డర్‌ను సరిచేయాలి. గతమ్యాచ్‌లో రోహిత్‌శర్మ అర్థసెంచరీతో మెరిసాడు. చివరిలో దినేశ్‌కార్తీక్ సూపర్‌ఫినిష్ చేసాడు. ఇద్దరు ఆటవల్లనే ప్రత్యర్థిముందు భారత్ 191 పరుగులు టార్గెట్ ఉంచింది. అయితే శ్రేయస్ అయ్యర్, హార్థిక్ పాండ్యా, రవీంద్రజడేజా, రిషబ్‌పంత్‌లు విఫలం అయ్యారు. సూర్యకుమార్ యాదవ్ ఫర్వాలేదనిపించాడు. విండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో శ్రేయస్ అయ్యర్ రాణించాడు. అయితే టి20లో మాత్రం డకౌట్ అయ్యాడు. ఒక మ్యాచ్‌లో ఆడటం మరో మ్యాచ్‌లో విఫలం అవడం అన్నట్లు శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ఉంది. తొలి టి20 జట్టు బౌలర్లే యధాతథంగా ఉంటారు. కెప్టెన్ రోహిత్‌శర్మ, రిషబ్‌పంత్; శ్రేయస్ అయ్యరన/(దీపక్‌హుడా, సూర్యకుమార్‌యాదవ్/సంజుశాంసన్/ఇషాన్‌కిషన్, హార్ధిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, దినేశ్‌కార్తీక్, అశ్విన్,భువనేశ్వర్, రవిబిష్ణోయ్, అర్షదీప్‌సింగ్‌లు ఉంటారని క్రికెట్‌ఫాన్స్ అంచనాగా ఉంది.

# చిరు వ్యాపారులకు 'వ్యాపార్ క్రెడిట్ కార్డ్'



**న్యూఢిల్లీ, జులై 31:** కిసాన్ క్రెడిట్ కార్డు తరహాలోనే చిరు వ్యాపారులకు బిజినెస్ క్రెడిట్ కార్డులు ఇచ్చే దిశగా మోడీ ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. దేశంలో 6.30 కోట్ల చిన్న పరిశ్రమలు, 3.31 లక్షల సూక్ష్మ పరిశ్రమలు ఉన్నాయి. 1.5కోట్ల కంటే తక్కువ ఎంఎస్‌ఎంఇలు బ్యాంకుల నుంచి రుణాలు పొందాయి. ఈ కార్డుల జారీ చిన్న వ్యాపారులకు నిజంగా చాలా పెద్ద ఊరట అని చెప్పాలి. దీంతో వ్యాపారులు, ఎంఎస్‌ఎంఇలు ఎలాంటి తనకా లేకుండానే చౌకగా రుణాలు పొందే అవకాశం ఉంటుంది. దీనికి సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ, వివిధ బ్యాంకులతో ఇప్పటికే చర్చలు కూడా జరిపింది. ఈ కార్డ్ క్రెడిట్ లిమిట్ రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు ఉంటుంది. అంటే చిన్న వ్యాపారులు గరిష్టంగా లక్ష వరకు రుణం తీసుకునే అవకాశం ఉంటుంది. ఎంఎస్‌ఎంఇ మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వ్యాపార వేత్తలకు మాత్రమే వ్యాపార క్రెడిట్ కార్డులను ఇవ్వాలని కమిటీ సిఫార్సు చేసింది. ఎంటర్‌ప్రైజ్ పోర్టల్‌లో నమోదు చేసుకోని కోట్లాది పరిశ్రమలు ఉన్నాయి. వ్యాపార్ క్రెడిట్ కార్డుల ప్రారంభంతో అనేక మంది వ్యాపారులు కూడా ఎంటర్‌ప్రైజ్ పోర్టల్‌కి కనెక్ట్ అవుతారు. వ్యాపార క్రెడిట్‌కార్డ్ జారీ కిరాణా దుకాణ దారులకు, సెలూన్ యజమానులను కూడా జారీ చేయబడుతుంది. కరోనా కాలం తర్వాత దేశంలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమలు రంగం అతిపెద్ద ఎదురుదెబ్బను చవిచూసింది. దీనికి తోడు కరోనాకు ముందు కేంద్రం తీసుకొచ్చిన నోట్ల రద్దు, జిఎస్‌టి ప్రభావం కూడా వీరిని చావుదెబ్బ కొట్టాయి. ఈ రంగానికి ఉపశమనం కలిగించడానికి, పార్లమెంటరీ స్థాయి సంఘం ఫైనాన్స్ కిసాన్ క్రెడిట్ కార్డ్ తరహాలో చిన్న వ్యాపారులకు 'వ్యాపార్ క్రెడిట్ కార్డ్'ని అందించాలని సిఫార్సు చేసింది. దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకరించిందని, త్వరలోనే ఈస్కీమ్ అందుబాటులోకి రానున్నట్లు సమాచారం.

# జిఎస్‌టి పెంపుతో 15% పెరిగిన ధరలు

**న్యూఢిల్లీ, జులై 31:** కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి రేట్లను పెంచిన తర్వాత గత 10 రోజుల్లో చాలా ఆహార పదార్థాల ధరలు 15శాతానికిపైగా పెరిగాయి. ప్రీప్యాకేజ్ చేసిన ఉత్పత్తులపై 5శాతం జిఎస్‌టి విధించిన తర్వాత పిండి, బియ్యం, గంజి, మైదా, సెమోలినా, పప్పులు, రాజ్మాతో సహ ఇతర ఆహారపదార్థాల ధరలు పెరిగాయి. నాన్‌బ్రాండెడ్ పిండి ధర కూడా 25శాతం పెరిగింది. పెరుగు మజ్జిగ ధరలు 7శాతం పెరిగింది. ఇప్పుడు పెరిగిన ధరలకు దుకాణదారులు వినియోగదారులకు సరుకులు విక్రయిస్తున్నారు. గతంలో రూ.280కి లభించే 10 కేజీల పిండి ప్యాకెట్, జిఎస్‌టి విధించిన తర్వాత ఇప్పుడు రూ.295కి చేరింది. అదేవిధంగా గతంలో కిలో రూ.60కి లభించే బియ్యం ఇప్పుడు రూ.65 రూపాయలకు చేరింది. అదేవిధంగా పప్పుల ధరలు రూ.5-7 పెరిగాయి. ఆహారపదార్థాలపై జిఎస్‌టి విధించడం వల్ల దేశీయ బడ్జెట్లు దిగజారిపోయాయి. ఇప్పటికే డీజిల్, పెట్రోల్, ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లు ద్రవ్యోల్బణం ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పుడు జిఎస్‌టిని 5శాతం పెంచడం వల్ల మరింత ఇబ్బంది కలుగుతుంది. దాదాపు అన్ని చోట్లా బియ్యం, పిండి, పప్పులు మొదలైన వాటి ధరలు పెరిగాయి. హోల్‌సేల్ షాపుల్లో కొన్ని చోట్ల ఇప్పటికే దుకాణదారులు ఉంచిన ఆహారప్యాకెట్లపై 5శాతం జిఎస్‌టిని జోడించి వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు. జులై 18 నుంచి అనేక కొత్త వస్తువులను జిఎస్‌టి పరిధిలోకి తీసుకొచ్చారు. 24 ఆహార పదార్థాలపై జిఎస్‌టి విధించిన వెంటనే ద్రవ్యోల్బణం ప్రజలపై ప్రభావం చూపుతోంది.



# సిఎస్‌బి నుంచి క్రెడిట్ కార్డులు షురూ

**న్యూఢిల్లీ, జులై 31:** ఈ ఆర్థిక సంవత్సరంలో క్రెడిట్ కార్డుల వ్యాపార విభాగంలోకి ప్రవేశించనున్నట్లు సిఎస్‌బి బ్యాంకు ఎండీ ప్రళయ్ మండల్ వెల్లడించారు. ఇందుకోసం అవసరమైన టెక్నాలజీని పటిష్టపర్చుకుంటున్నట్లు చెప్పారు. క్రెడిట్ కార్డులతో పాటు ఇతరత్రా ఉత్పత్తులను కూడా ప్రవేశపెట్టడంపై కసరత్తు చేస్తున్నట్లు వివరించారు. 2018-19 నాటికి రిటైల్ విభాగం మొత్తం వ్యాపారంలో అతి పెద్దదిగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు మండల్ తెలిపారు. బంగారం రుణాల వృద్ధి నిలకడగా కొనసాగుతోందని, చిన్న, మధ్య స్థాయి సంస్థలకు లోన్‌లు పుంజుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. మొండిబాకీలు తగ్గడంతో తొలి త్రైమాసికంలో సిఎస్‌బి బ్యాంకు నికర లాభం 88 శాతం పెరిగి రూ.115 కోట్లకు చేరింది.



## వెన్‌కాబ్ ధరలు


Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 83 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 105 |
| విత్ స్కిన్ | (with skin) | 152 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 163 |

# వాణిజ్యం


# అదానీ గ్రూప్ నుంచి మరో ఐపిఒ !

**న్యూఢిల్లీ, జులై 31:** దేశీయ అత్యంత సంపన్నుడు గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ నుంచి మరో కంపెనీ ఐపిఒకు రానున్నట్లు తెలుస్తోంది. మరో రెండేళ్లలో గ్రూపునకు చెందిన ఎన్‌బిఎఫ్‌సి కంపెనీ అదానీ కేపిటల్‌ను పబ్లిక్ ఇష్యూకు తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు కంపెనీ సిఇఒ, ఎండి గౌరవ్ గుప్తా తెలిపారు. సంస్థలోని 10 శాతం వాటాను విక్రయించి, రూ.1500 కోట్ల వరకు నిధులను సమీకరించాలనే లక్ష్యంతో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అదానీ కేపిటల్ కంపెనీ ప్రస్తుతానికి చిన్న, మధ్య తరహా పరిశ్రమలతో పాటు రైతులకు రుణాలను అందిస్తోంది. భవిష్యత్తులో కంపెనీని విస్తరించేందుకు వీలవుతుందని, స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ ద్వారా మూలధన సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. ముఖ్యంగా రూ.30 వేల నుంచి రూ. 3 లక్షల రూపాయల రుణాల విభాగంలో మార్కెట్ వాటాను దక్కించుకోవాలనే లక్ష్యాన్ని కంపెనీ కలిగి ఉంది. దీనికోసం ఇప్పటికే అవసరమైన టెక్నాలజీని సమకూర్చుకుంటుంది. 2017లో ప్రారంభమైన కంపెనీ ఈ యేడాది మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.16 కోట్లకు పైగా ఆదాయాన్ని సాధిస్తోంది. కంపెనీ దేశంలోని ఎనిమిది రాష్ట్రా ల్లో 150కిపైగా బ్రాంచులను నిర్వహిస్తుండగా, లోన్ ఏజెంట్లు, మధ్యవర్తులతో సంబంధం లేకుండా నేరుగా రుణాన్ని ఆశించే వారికి కంపెనీ లోన్స్ ఇస్తుంది. ప్రతియేటా లోన్‌బుక్‌ను రెట్టింపు చేయాలని భావిస్తున్నట్లు గౌరవ్ గుప్తా వెల్లడించారు.



# సోనీలో జీ ఎంటర్‌టైన్‌మెంట్ విలీనం

**న్యూఢిల్లీ, జులై 31:** సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియాలో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ (జీల్) విలీన ప్రతిపాదనకు బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇ నుంచి ఆమోదం లభించింది. ఈ విషయాన్ని జీల్ ప్రకటించింది. స్టాక్ ఎక్చేంజ్‌ల నుంచి ఆమోదం లభించడం బలమైన, సానుకూల ముందడుగుగా జీల్ పేర్కొంది. దీని వల్ల విలీనానికి సంబంధించి తదుపరి చర్యలు చేపట్టేందుకు వీలుంటుందని వివరించింది. అయితే ఈ ప్రతిపాదిత విలీనం అన్నది ఇంకా నియంత్రణ సంస్థల అనుమతులకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. సెబి, ఎన్‌సిఎల్‌టిల, సిసిఐ నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది. గతేడాది డిసెంబర్‌లో ఈ రెండు మీడియా సంస్థలు తప్పనిసరి విలీనానికి ఒప్పందం చేసుకోవడం విశేషం. నాడు ప్రకటించిన మేరకు విలీనానంతర సంస్థలో కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 52.03శాతం వాటా ఉంటే, జీ వాటా దారులకు 47.07 శాతం వాటా లభించనుంది. జీల్ ఎండి, సిఇఒగా ఉన్న పునీత్ గోయెంకా, విలీనం తర్వాత సంస్థకు ఎండి, సిఇఒగా కొనసాగనున్నారు.



# డీమ్యాట్ ఖాతాలపై సైబర్ నేరగాళ్ల నజర్

**ముంబై, జులై 31:** డీమ్యాట్ అకౌంట్లలో మోసాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు డీమ్యాట్ ఖాతాలపై కన్నేశారు. ఎవరైనా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టినట్లయితే ఈ అకౌంట్లపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బంతా క్షణాల్లోనే సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లిపోతుంది. ప్రస్తుతం బ్యాంకు అకౌంట్లపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు రూటు మార్చారు. ఇప్పుడు డీమ్యాట్ అకౌంట్‌లను లక్ష్యంగా చేసుకుని ఖాతాదారులను మోసగిస్తున్నారు. ప్రస్తుతం సాధారణ ప్రజలు నుంచి పెద్దపెద్ద ఐటి నిపుణుల వరకు డీమ్యాట్ అకౌంట్ తీసి స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడుతున్నారు. అయితే ఇలాంటి వారు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడిపోతున్నారు. సైబర్ నేరస్తుల మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి. అయితే స్టాక్ మార్కెట్లో షేర్లు కొనుగోలు చేసేందుకు డీమ్యాట్ అకౌంట్ అవసరం. ఖాతాదారుడి ద్వారా కొనుగోలు, విక్రయిం చబడిన షేర్ల రికార్డులు ఉన్న ఖాతాను డీమ్యాట్ అకౌంట్ అంటారు. నిబంధనల ప్రకారం, డీమ్యాట్ అకౌంట్ నుంచి షేర్లను విక్రయించినప్పుడు తర్వాత దానికి సంబంధించిన డబ్బులు అకౌంట్‌కు బదలీ అవుతాయి. అదే విధంగా షేర్లను కొనుగోలు చేసినప్పుడు వాటి డబ్బులను కూడా డీమ్యాట్ అకౌంట్ నుంచే చెల్లించాల్సి ఉంటుంది. డీమ్యాట్ అకౌంట్ల ద్వారా పెద్దఎత్తున షేర్లు విక్రయాలు, కొనుగోళ్లు జరుగుతుండడంతో సైబర్ నేరగాళ్లు నిఘా వేసి రెప్పపాటులోనే మోసగిస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.